ANDHRA JYOTI, Vijayawada Regd. No. 375 ★★★ Telephone : 1343

చందారేట్లు

	ఏజెంట్ద్వారా రు. న.పై.	పోస్టద్వారా రు. న.పై.
సంవత్సరానికి	28.00	31.00
ఆరు మాసాలకు	14.00	15.50
మూడు మాసాలకు	7.00	7.90
ఒక మాసానికి	2.40	2.65

సర్క్యులేషన్ మేనేజర్ ·
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 331. విజయవాడ-2

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

120167

ప్రాసెస్ బ్లాకులు
ఆఫ్‌టోన్, లైన్ బ్లాకులు సకాలంలో చేసియివ్వగలము
వివరాలకు వ్రాయండి విజయవాడ వ్రాయండి :
ఆంధ్రజ్యోతి
పో. బా. నెం. 334. విజయవాడ-2

సంపుటి 3 :: సంచిక 72 | విజయవాడ, సెప్టెంబర్ 12, 1962 బుధవారం | 6 పేజీలు :: 7 నయాపైసలు

"కవ్వింపు చర్యలు సాగించడం ప్రపంచ యుద్ధాన్ని కోరడమే"

క్యూబాపై దాడి సహించబోమని అమెరికాకు రష్యా హెచ్చరిక

మాస్కో, సెప్టెంబర్ 11—

అణ్వస్త్రాలతో విశ్వవ్యాప్తమైన యుద్ధం సంభవించి ప్రపంచం అంతం కాగల ప్రమాదానికి దారితీసే కవ్వింపు చర్యలను అమెరికా జరుపుతున్నదని రష్యా నేడు ఆరోపించినట్టు "టాస్" వార్తా సంస్థ తెలియజేసింది.

సోవియెట్ ప్రభుత్వం ఆమోదంతో టాస్ చేసిన ప్రకటనలో ఈ ఆరోపణవుంది.

ప్రపంచ వినాశనానికి దారితీసే కవ్వింపు చర్యలకు అమెరికా దిగుతున్నదని ఆ ప్రకటనలో విమర్శించారు.

ప్రస్తుత ఎరిస్థితులలో క్యూబాపై దాడి జరపడం అసంభవమైన విషయమని సోవియెట్ యూనియన్ హెచ్చరించింది.

ఒకవేళ అటువంటి దాడిగాని జరిగిన పక్షంలో దురాక్రమణదారుని శిక్షించకుండా వుండడం జరగదనీ. అది ప్రపంచ వినాశనానికి దారితీసే యుద్ధానికి ప్రారంభం కాగలదని కూడా రష్యా హెచ్చరించింది.

అమెరికాచే తిరిగి అణ్వస్త్ర పరీక్షలు

అణుశక్తి సంఘం ప్రకటన

వాషింగ్టన్, సెప్టెంబరు 11— గత ఏప్రిల్‌లో మొదలుపెట్టిన అణ్వస్త్ర పరీక్షలను అమెరికా తిరిగి ప్రారంభిస్తుందని అమెరికా అణుశక్తి సంఘం నిన్న ప్రకటించింది.

జాన్‌స్టన్‌దీవి చుట్టూ వున్న ప్రాంతం సెప్టెంబర్ 22వతేదీనుంచి నిషేధింపబడిన ప్రాంతంగా అణుశక్తి సంఘం, రక్షణశాఖ సంయుక్తంగా ప్రకటించాయి.

విమానంనుంచి జరిపే పరీక్షలు, ఆకాశంలో ఎత్తున మరికొన్ని పరీక్షలు జరుపుతుందట.

ఈ పరీక్షలను కొనసాగించే పక్షంలో అమెరికా ఆకాశంలో ఎత్తున మరొకమూడు పరీక్షలు జరుపుతుందని ప్రెసిడెంట్ కెనెడీ ఆగస్టు ఒకటవతేదీన పత్రికా గోష్ఠిలో ప్రకటించారు.

క్యూబా ఉత్తర తీరంలో నౌకలపై కాల్పులు

విద్రోహ నౌక జరిపినట్టు రేడియో ప్రకటన

కీవెస్టు (ఫ్లారిడా), సెప్టెంబర్ 11—

క్యూబా ఉత్తర తీరం నుంచి బయలుదేరిన తర్వాత రెండు నౌకలపై ఒక 'విద్రోహ నౌక' దాడిచేసిందని హవానా రేడియో నేడు ప్రకటించింది.

దాడికి గురి అయిన రెండు నౌకలలో ఒకటి బ్రిటిష్ నౌక అని ఆ రేడియో తెలియజేసింది

ఆ నౌక పేరు 'న్యూలాండ్' అని. అది సోషలిస్టు దేశాలకు పంచదార తీసుకొని వెడుతున్నదని ఆ రేడియో వివరించింది.

రెండవ నౌక చెరకు పిప్పిని తీసుకొని వెడుతున్న క్యూబానౌక అని కూడాఆ రేడియో తెలియజేసింది.

'న్యూలాండ్' అనే బ్రిటిష్ నౌక టునీసియా వెళ్ళడానికి ఆగస్టు 23 వ తేదీన హవానానుంచి బయలుదేరినదని. వారి బారియన్ రేవుకు సెప్టెంబర్ అయిదవ తేదీన వచ్చినదని ఆ రెడియో పేర్కొన్నది.

తమ దేశానికి సంబంధించిన సముద్ర ప్రాంతాన్ని అమెరికా నౌకలు ఉల్లంఘించినవని క్యూబా ఇటీవల ఫిర్యాదు చేసింది.

అమెరికా నుంచి వస్తున్న విమానాలు క్యూబా రాకెట్ ప్యాక్టరీలపై బాంబులు వేస్తున్నవని, గ్వాంటనామో నావికా శిబిరం వద్ద అమెరికా సైనికులు ప్రతి నిత్యమూ క్యూబా భూభాగంపై కాల్పులు జరుపుతున్నారని ఆ రేడియో ఆరోపించింది.

డాక్టర్ కాస్ట్రో ప్రకటన

తమ దేశ భద్రతకు అసాధారణమైన రక్షణ చర్యలు తీసుకొనక తప్పదని క్యూబా ప్రధాని డాక్టర్ ఫిడల్ కాస్ట్రో ఉద్ఘాటించారు.

అన్ని దేశాల వల్ల శాంతియుత స్నేహ సహకారాలు నెరపడంతమలక్ష్యమని ఆయన అన్నారు.

హవానాలోని చాప్లిన్ భవనంలో విద్యావేత్తల సంఘం సమావేశంలో ప్రసంగిస్తూ ఆయన పై విధంగా అన్నారు. ఆ యిరే ఎటువంటి రక్షణచర్యలు తీసుకొనేది ఆయన వివరించలేదు.

అమెరికన్‌లు తాము ఈ ప్రపంచానికి యజమానులైనట్టు ఈ ఖండం తమ సొంతమైనట్టు మాట్లాడుతారని, వారి ధోరణి ఎవరికి అర్థంకావడంలేదని ఆయన విమర్శించారు.

క్యూబానుంచి తమకేదో ప్రమాదం వాటిల్లబోతున్నట్టు అమెరికన్ కాంగ్రెసు సభ్యులు ప్రకటనలు చేస్తున్నారని, అదే విధంగా అమెరికా దురాక్రమణ దేశమని అనడానికి తమకు హక్కులేదా అని డాక్టర్ కాస్ట్రో ప్రశ్నించారు.

'అల్జీరియాసంక్షోభం పూర్తిగా ముగిసింది'

మహమ్మద్ ఖైదర్ ఉద్ఘాటన

పారిస్, సెప్టెంబర్ 11 — అల్జీరియా సంక్షోభం ముగిసిందని. అంతరంగిక విభేదాలు త్వరలో పూర్తిగా తొలగిపోతాయని పొలిట్‌బ్యూరో ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఖైదర్ నిన్న ఇక్కడకు రాగానే ప్రకటించారు.

తన పారిస్ పర్యటన తన మామూలు విధులకు లోబడినదేనని, ఫ్రాన్సులోని నేషనల్ లిబరేషన్ ఫ్రంట్ ఫెడరేషన్‌ను త్వరలో తిరిగి మార్చివేసే విషయంపై ఆ ఫెడరేషన్ ప్రతినిధులతో చర్చించడానికి ఉద్దేశించబడిందని ఆయన విమానాశ్రయంలో విలేకరులతో అన్నారు.

పారిస్‌లో వున్న రెండురోజులలోను తాను ఫ్రెంచి రాజకీయవేత్తలను కలుసుకొనే కార్యక్రమం లేదని, అయితే అటువంటి అవకాశం ఏర్పడితే సంతోషంతో తాను వారిని కలుసుకొంటానని ఖైదర్ పేర్కొన్నారు.

విమాన ప్రమాదంలో 44 మంది దుర్మరణం

వాషింగ్టన్, సెప్టెంబర్ 11— నిన్న ఇక్కడికి ఈ శాన్యంగా సుమారు 20 మైళ్ళ దూరంలో వున్న సోకానే పర్వతంపై అమెరికా వైమానిక దళానికి చెందిన జెట్ టాంకర్ విమానం కూలిపోయిందని, నలుగురు వైమానికులు, 40 మంది ప్రయాణీకులు మరణించారని తెలియవచ్చింది.

అమెరికా ప్రెసిడెంట్‌కు రిజర్వు దళాలను పిలిపించే అధికారం

—సెనేట్ సంఘంచే బిల్లు ఆమోదం

వాషింగ్టన్, సెప్టెంబర్ 11—

అమెరికన్ కాంగ్రెస్ విరామ సమయంలో వున్నప్పుడు ఏదైనా అంతర్జాతీయ విషమపరిస్థితిని ఎదుర్కొనే అవసరం ఏర్పడితే 150 వేల రిజర్వు సైన్యాలను పిలిపించడానికి ప్రెసిడెంట్ కెనెడీకి అధికార మిచ్చే బిల్లును సెనేట్ సాయుధబలాల సంఘం నిన్న ఏకగ్రీవంగా ఆమోదించింది.

ఈ బిల్లును చట్టంగా రూపొందించే కార్యక్రమంలో ఇది మొదటి చర్య. కాంగ్రెస్‌లో ఈ బిల్లుకు ప్రతిఘటన ఎక్కువగా వుండదని భావిస్తున్నారు.



ఆంధ్రప్రదేశ్ గవర్నరుగా మొన్న ఏడవ తేదీన పదవి స్వీకరించిన జనరల్ శ్రీ నగేశ్‌తో మంత్రివర్గ సభ్యులు

కామన్వెల్తు దేశాల మధ్య సన్నిహిత సంబంధాలు

బ్రిటన్ సమష్టి మార్కెట్‌లో చేరిన కారణంగా బలహీనం కానీయమని మాక్మిలన్ ఉద్ఘాటన

లండన్, సెప్టెంబర్ 11—

తాను యూరోపియన్ సమష్టి మార్కెట్‌లో చేరడం కారణంగా కామన్వెల్తు సంబంధాలు బలహీనం కాదడానికి బ్రిటన్ అంగీకరించదని ప్రధాని మాక్మిలన్ నిన్న కామన్వెల్తు ప్రధానుల సమావేశంలో ఉద్ఘాటించారు.

సమష్టి మార్కెట్‌లో చేరడానికి బ్రిటన్ జరుపుతున్న ప్రయత్నాలను అవగాహన చేసుకోవలసిందిగా ఆయన కామన్వెల్తు నాయకులకు విజ్ఞప్తి చేశారు.

నిన్న సాయంత్రం కామన్వెల్తు శిఖరాగ్ర సభ సమావేశంలో బ్రిటిష్ ప్రధాని చేసిన గంట ప్రసంగం ప్రతిభావంతంగాను, నేర్పుగాను, ప్రస్తుత పరిస్థితికి తగినవిధంగాను, వుందని ప్రతినిధులు వ్యాఖ్యానించారు.

సమష్టి మార్కెట్‌లో చేరడానికి బ్రిటన్ చేస్తున్న ప్రయత్నాలను ప్రపంచ పరిస్థితి దృష్ట్యా వరిశీలించాలని శ్రీ మాక్మిలన్ ఉద్ఘాటించినట్టు సమావేశవర్గాలవారు వెల్లడించారు.

సోవియెట్ యూనియన్, అమెరికా నాయకత్వం వహిస్తున్న రెండు కూటాలను గురించి ఆయన ప్రస్తావించారు.

కామన్వెల్తు కావాలో లేక సమష్టి మార్కెట్ కావాలో తేల్చుకోవలసిన పరిస్థితి బ్రిటన్‌కు ఎదురైందన్న అభిప్రాయాన్ని శ్రీ మాక్మిలన్ తిరస్కరిస్తూ, ఎక్కువ పటిష్టంగాలేని కామన్వెల్తు కటుంబాన్ని, అభివృద్ధి చెందిన నేటి ఆధునిక యూరప్‌తో ఏ విధంగా సమన్వయపరచాలన్నది నేటి ప్రశ్న అని ఉద్ఘాటించారు.

సమష్టి మార్కెట్‌లో తాను చేరడం ద్వారా కామన్వెల్తు సంబంధాలను బలహీనపరచడానికి బ్రిటన్ సంసిద్ధంగా లేదని శ్రీ మాక్మిలన్ ప్రకటించారు.

ఆ తరువాత ఆయన కామన్వెల్తు నిజశక్తిని వివరిస్తూ, ఈ సమాఖ్య రెండు కూటాలకు చెందిన దేశాలు వున్నాయని, మిగిలినవి ఆలీనరాజ్యాలని, స్టెర్లింగ్ ప్రాంతం వంటి ఆర్థిక విషయాలు కామన్వెల్తు దేశాల మధ్య దృఢమైన సంబంధాలను కల్పిస్తున్నాయని అన్నారు.

1931 ఆట్టావా ఒప్పందాలను గురించి ప్రస్తావించి కామన్వెల్తు పునరుద్ధరణకు ఇవి తోడ్పడ్డాయని, కాని ఇప్పుడు వాణిజ్య స్వభావం మారిపోతున్నదని ఉద్ఘాటించారు.

కామన్వెల్తు తనపై ఒక స్వంత సమష్టి మార్కెట్‌నుకాని, కస్టమ్స్ యూనియన్‌నుకాని ఏర్పాటు చేయగలదా అని ఆయన ప్రశ్నించి. దేశన పరిస్థితులలోను, కార్మిక ఖర్చులోను చాలా తేడాలు వున్నందున ఇటువంటి సాధ్యంకాదని తాను భావిస్తున్నానని చెప్పారు.

ప్రస్తుత బ్రిటిష్ ఆర్థిక వ్యవస్థ, అభివృద్ధి చెందుతున్న కామన్వెల్తు ఎగుమతులకు తగినంత మార్కెట్‌ను కలిగ జేయలేదని. బ్రిటన్ నుంచి వెళ్ళే పెట్టుబడికి కూడా ఇదే పరిస్థితుందని శ్రీ మాక్మిలన్ ఉద్ఘాటించారు.

అందుచేత వాణిజ్యపరంగాని, పెట్టుబడి ఎగుమతులకు గాని కామన్వెల్తు ప్రత్యేక స్వతంత్ర విభాగంగా వుండజాలదని ఆయన అన్నారు.

భౌగోళిక, తదితర ప్రత్యేక విలువలు కామన్వెల్తుకు వున్నాయని, కాని నేటి ప్రపంచంలో ప్రాంతీయ బృందాలు-అవి ఎంతశక్తిమంతమైనవి అయినప్పటికి అసంపూర్ణమైనవని ఆయన ఉద్ఘాటించారు.

ఆధునిక కామన్వెల్తు

ఆ తరువాత బ్రిటిష్‌ప్రధాని ఆధునిక కామన్వెల్తు భావాన్నిగురించి. అది యూరప్ సృష్టించిన కొత్తవ్యవస్థలో నిర్వర్తించగల పాత్ర గురించి మాట్లాడారు

బ్రిటన్ సభ్యురాలు కావడంవల్ల యూరప్‌పై ప్రభావం కలిగివుంటుందని. తద్వారా కామన్వెల్తుకుకూడా ప్రాముఖ్యం వుంటుందని ఆయన పేర్కొన్నారు.

యూరప్ నిర్మాణాత్మకమైన చర్యలు తీసుకొంటున్నదని, సమష్టి మార్కెట్‌ను అభివృద్ధి పరుస్తున్నదని దానికి 20 మైళ్ళ దూరంలో వున్న బ్రిటన్ విడిగా వుండరాదని ఆయన అన్నారు.

నేడు అవతరిస్తున్న ఆధునిక యూరప్ నుంచి తాను విడిపోవడమన్న సమస్యలేదని బ్రిటిష్ ప్రధాని పేర్కొన్నట్టు సమావేశ వర్గాలు తెలియజేశాయి.

ఆ తరువాత ఆయన యూరప్ రాజకీయ సమైక్యానికి సంబంధించిన సమస్యను గురించి మాట్లాడారట.

ఎడ్వర్డ్ హీత్ వివరణ

సమష్టి మార్కెట్‌లో జరుగుతున్న సంప్రదింపులలో బ్రిటిష్ ప్రతినిధి శ్రీ ఎడ్వర్డ్ హీత్ సంప్రతింపులపై కామన్వెల్తు ప్రధానుల సమావేశంలో వివరించారు

బ్రిటన్ చేరిక సమస్యపై సంప్రతింపుల ముగింపుకు నర్మితమైన గడువు లేదని, అయితే వాణిజ్యానికి పెట్టుబడి మున్నగు విషయాలకు హానికరమైన ప్రస్తుత అనిశ్చిత పరిస్థితిని సాధ్యమైనంత త్వరగా అంత మొందించాలని ఉభయవర్గాలు కోరుతున్నట్టు ఆయన చెప్పారని సమావేశ వర్గాలవారు పేర్కొన్నారు.

ఇంతవరకు సమష్టి మార్కెట్ నుంచి లభించిన హామీలు కామన్వెల్తు ప్రధాన ప్రయోజనాల పరిరక్షణకు న్యాయ సమ్మతంగా వున్నాయని శ్రీ హీత్ అభిప్రాయపడుతున్నారు

బ్రిటన్, కామన్వెల్తు దేశాల ప్రాథమిక ప్రయోజనాల పరిరక్షణే బ్రస్సెల్సు సంప్రతింపులు ముఖ్యోద్దేశమని ఆయన ఉద్ఘాటించారు.

సమష్టి మార్కెట్ అవతరణకు దారితీసిన రోము ఒప్పందం, సమష్టి విదేశ సుంకాలు, సమష్టి వ్యవసాయ విధానం - ఈ మూడు విషయాలైననే అరు సమష్టి మార్కెట్ దేశాల వైఖరి ఆధారపడి వుందని ఆయన అన్నారు.

కామన్వెల్తు ప్రధానుల మొదటి విస్తృత సమావేశం నిన్న భారత కాలమానం ప్రకారం రాత్రి 11-10 గంటలకు ముగిసింది.

బ్రిటన్ సమష్టి మార్కెట్‌లో చేరడానికి గల రాజకీయ, ఆర్థిక కారణాలను గురించి ప్రధాని మాక్మిలన్ వివరించినట్టు సమావేశానంతరం వెలువడిన ప్రకటనలో తెలియజేశారు.

ప్రధాని మాక్మిలన్‌తో శ్రీ నెహ్రూ విందు

నిన్న ఉదయం ప్రధానుల సమావేశానంతరం బ్రిటిష్ ప్రధాని మాక్మిలన్‌తో కలసి ప్రధాని నెహ్రూ విందారగించారు.

సమష్టి మార్కెట్‌లో బ్రిటన్ చేరికవల్ల ఉత్పన్నమయే రాజకీయ,ఆర్థిక పరిణామాలు, బ్రిటన్ వైఖరిని గురించి వీరు చర్చించినట్టు తెలుస్తున్నది.

ప్రధాని నెహ్రూ నేటి ఉదయం ఎలిజబెత్ రాణిని కలుసుకొంటారు. కామన్వెల్తు ప్రధానుల సభ మధ్యాహ్న సమావేశంలో ఆయన ప్రసంగిస్తారు.

నేటి మధ్యాహ్న సమావేశంలో ప్రధాని నెహ్రూ తరువాత టాంగనీకా, సింహళం, ఆస్ట్రేలియా ప్రధానులు మాట్లాడుతారు.

ఉదయం సమావేశంలో కెనెడా. పాకిస్తాన్, ఘనా, జమైకా నాయకులు మాట్లాడుతారు.

బుధవారం దాకా ప్రారంభోపన్యాసాలు వుంటాయి. వీటిని పరిశీలించి, విషయాలను క్రోడీకరించడానికి గురువారం నాడు మరొక విస్తృత సమావేశం జరుగుతుంది.

ఆ తరువాత దేశాలవారిగా కాక విషయాల వారిగా నిపుణుల బృందాలు ఏర్పడగలవని భావిస్తున్నారు.

శ్రీ నెహ్రూకు చాగ్లా విందు

ఇండియా హౌస్‌లో నిన్న సాయంత్రం హైకమిషనర్ శ్రీ ఎమ్. సి. చాగ్లా ఇచ్చిన విందులో ప్రధాని నెహ్రూ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

శ్రీ నెహ్రూతో పాటు శ్రీమతి ఇందిరాగాంధి, ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్, ఇండియా ప్రతినిధివర్గం అధికారులున్నారు.

కామన్వెల్త్ మంత్రులు, రాష్ట్ర ప్రతినిధులు ఇండియా బ్రిటిష్ ప్రముఖ వ్యక్తులతో సహా 600 మంది అతిథులు ఈ విందుకు హాజరయ్యారు.

జాంజిబార్ వ్యవహారాలు

సమితి జోక్యం చేసుకోరాదని బ్రిటన్ హెచ్చరిక

ఐక్యరాజ్యసమితి, సెప్టెంబర్ 11— జాంజిబార్ వ్యవహారాలలో జోక్యం చేసుకోడానికి సమితి పలన విర్యులన సలహా సంఘం ప్రయత్నిస్తే, దానికి తాను అంగీకరించనని బ్రిటన్ నిన్న సంఘం సమావేశంలో హెచ్చరించింది.

ఆ ఆఫ్రికన్ పరిరక్షిత ప్రాంతంలో గత జూన్ అల్లరులలో పరాకాష్ఠనందుకొన్న రాజకీయ, మత విద్వేషాలు బాగా తగ్గాయని బ్రిటిష్ ప్రతినిధి సర్ హ్యూగ్ ఫుట్ ఉద్ఘాటించారు.

జాంజిబార్‌కు ముందు స్వయం పరిపాలనాధికారం, ఆ తరువాత సంపూర్ణ స్వాతంత్ర్యం మివ్వాలన్నది బ్రిటన్ లక్ష్యమని ఆయన చెప్పారు.

తీర్మానాలను ఆమోదించకుండా సంఘంపై ఒత్తిడి తీసుకొని రావడానికి సర్ హ్యూగ్ ప్రయత్నిస్తున్నారని సోవియెట్ ప్రతినిధి ఆరోపించారు.

మైసూరు అసెంబ్లీలో సెప్టెంబర్ 10 వ తేదీన రెవిన్యూ మంత్రి శ్రీ కృష్ణప్ప మాట్లాడుతూ ఇటీవల వచ్చిన వరదలవల్ల ఇరవై అయిదు, ముప్పయి లక్షల దుర్భర నష్టం కలిగినట్టు తెలియజేశారని బెంగుళూరు వార్త.

ఉత్తరప్రదేశ్ భూమి శిస్తు బిల్లు

ప్లానింగ్ కమిషన్‌తో రాష్ట్ర మంత్రుల చర్చలు

న్యూఢిల్లీ. సెప్టెంబర్ 11— ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ సి. బి. గుప్తా, మరి అయిదుగురు రాష్ట్ర మంత్రులు నిన్న ఇక్కడ ప్లానింగ్ కమిషన్‌తో వివాదాస్పదమైన ఉత్తరప్రదేశ్ భూమి శిస్తు బిల్లు గురించి చర్చలు జరిపారు.

శ్రీ గుప్తా, ఇతర మంత్రులు ఇక్కడ హోం మంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రిని కూడా కలుసుకొని సంభాషణలు జరిపారు.

ఉత్తరప్రదేశ్ మంత్రివర్గంలో సభ్యులైన శ్రీ త్రిపాఠి. శ్రీ చరణ్ సింగ్‌లు ఈ బిల్లును వ్యతిరేకిస్తున్నారు. ఈ ఇద్దరు మంత్రులు ఈ బిల్లుపై కొంత కాలంగా ముఖ్య మంత్రితో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుకున్నారు.

లక్నోలో ప్రతిపక్షాల ప్రదర్శనలు

లక్నో, సెప్టెంబర్ 10—ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం పన్నుల విధానంపట్ల నిరసనగా నేడిక్కడ కౌన్సిల్ భవనం ముందు ప్రజాసోషలిస్టు, కమ్యూనిస్టు పార్టీల తరఫున నిడి విడిగా రెండు ప్రదర్శనలు జరిగాయి. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలనుంచి వచ్చిన వేలాది రైతులు, కూలీలు ఈ ప్రదర్శనంలో పాల్గొన్నారు.

బేదసురా ఆనకట్టకు పగుళ్ళు

అధికారుల అప్రమత్తతవల్ల ముంపు ప్రమాదం తప్పినవైనం

బొరంగాబాద్, సెప్టెంబరు 11—ఇక్కడకు సుమారు 85 మైళ్ళ దూరంలో గల బేదసురా ఆనకట్టకు పగుళ్ళు కనబడినవని, అప్పుడు ఆనకట్ట అధికారులు తగు చర్యలు తీసుకొన్నందు వల్లను, ఈ లోపుగా నీరు నిల్వలో నీటిమట్టం తగ్గిపోయినందు వల్లను, భిల్ పట్టణానికి పరిసర గ్రామాలకు వరద ప్రమాదం తప్పిపోయినదని ఇక్కడ డివిజనల్ ప్రధాన కార్యాలయంద్వారా తెలియ వచ్చింది.

ఆనకట్ట ప్రమాదానికి భిల్ పట్టణం అయిదు మైళ్ళ దూరంలో వున్నది.

పరిసర ప్రాంతంలో భారీ వర్షాలు పడినకారణంగా ఆనకట్టపై క్రింటటి ఆదివారం నాడు పగుళ్ళు కనిపించినవని, వెంటనే డివిజనల్ కమిషనర్, జాంసూపరింటెండెంట్ మరికొంతమంది అధికారులు సిమెంట్, తదితర సామగ్రితో వెళ్ళి అవసరమైన కార్యక్రమాలు నిర్వహించారు.

లోకరీతి

"మా వూరు రోడ్డుమీద నడవడం మజా అనుకున్నారా, మహానుభావా !"

మైసూరు అసెంబ్లీలో పి. ఎస్. పి. సభ్యుల వాకౌట్

బెంగుళూరు, సెప్టెంబర్ 10 —మైసూరు అసెంబ్లీలో ప్రజాసోషలిస్టు సభ్యులు నేడు సభనుంచి వాకౌట్ జరిపారు.

మైసూరు పాల్టెక్నిక్ బిల్లును సెలెక్టు కమిటీకి పంపవలెనో, మరికొంత కాలం వరకు దాని పరిశీలన వాయిదా వేయడమో జరగాలన్న తనకోరికను తిరస్కరించినందుకు నిరసనగా వారు ఈ చర్య తీసుకొన్నారు.

1962 సెప్టెంబర్ 12 బుధవారం
శ్రీ శుభకృతునామ సంవత్సర
భాద్రపద శుద్ధ త్రయోదశి
త్రయోదశి : సా॥ 4-48
ధనిష్ఠ : రా॥ 12-31
వర్జ్యం : ఉ॥ 6-27 నుంచి 7-55 వరకు
రా॥ 7-01 నుంచి 8-26 వరకు

* * *

1962 సెప్టెంబర్ 13 గురువారం
శ్రీ శుభకృతునామ సంవత్సర
భాద్రపద శుద్ధ చతుర్దశి
చతుర్దశి : పా॥ 1-24
శతభిషం : రా॥ 9-47
వర్జ్యం: రా॥ 3-28 నుంచి 4-47 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసో మా జ్యోతిర్గమయ"

సవతితల్లి ప్రేమ

నిజమే—మొన్న కె.సి. రెడ్డి గారు చెప్పినట్టు, నేడు మన దేశంలో గల ఏకైక నౌకా నిర్మాణ కేంద్రం విశాఖ పట్నంలో వున్నది; అక్కడనే ఒక పెట్రోల్ శుద్ధికర్మాగారం వున్నది ఈ రెండు భారీ పరిశ్రమలకు తోడు హైదరాబాద్‌లో "సింథటిక్ డ్రగ్స్" ఫ్యాక్టరీని స్థాపించనున్నారు. ఈ ఫ్యాక్టరీ ఆఫీసు భవనాలకు ప్రారంభోత్సవం చేస్తూ, కేంద్ర మంత్రి శ్రీ రెడ్డిగారు పేర్కొన్నట్టు, సోవియెట్ యూనియన్ సహాయ సహకారాలతో రూపొందుతున్న ఈ ఔషధ కర్మాగారం ఆసియా ఖండం పైనే పెద్దది కావచ్చు. త్వరలో భారీ విద్యుత్పరికరాల ఫ్యాక్టరీ సయితం హైదరాబాద్‌లో నెలకొనవచ్చు కాని, ఇంతమాత్రం చేతనే పరిశ్రమల విషయంలో ఆంధ్రప్రదేశ్‌కు న్యాయం జరుగుతున్నదని అనగలమా?

చరిత్రగతిని ఒక్కనాటితో మార్చలేమన్న విషయమై శ్రీ కె సి రెడ్డిగారితో మాకు వివాదం లేదు. ఒక్కనాటిలో జరగని ఈ పనిని ఒక తరంలోనైనా సాధించడానికి ప్రయత్నం చేస్తున్నారా అనే దే మా ప్రశ్న కారణాలు ఏవైనా కావివ్వండి, పారిశ్రామిక రంగంలో ఆంధ్రప్రదేశ్ వెనుకబడింది పారిశ్రామికంగా దేశంలోని అన్ని ప్రాంతాలను సమానంగా కాకపోయినా, కొంచెం కుడియెడంగా అభివృద్ధిలోకి తీసుకు రావడమే తన ప్రధానాశయమని కేంద్ర ప్రభుత్వం ప్రకటిస్తున్నా, ఆచరణలో మాత్రం చాలా లోపాలు కానవస్తున్నాయి.

పబ్లిక్‌రంగంలో భారీ పరిశ్రమలను సంస్థాపించే సందర్భాలలో కేంద్రప్రభుత్వానికి ఉత్తరాది అనగానే తోచేది (శ్రీ సంజీవరెడ్డిగారు మొన్న పేర్కొన్నట్టు) బొంబాయికి ఉత్తరప్రాంతం; దక్షిణాది అనగానే తోచేది ఆంధ్రప్రదేశ్‌కు దక్షిణప్రాంతం. ఇంతే తప్ప, మధ్యలోనున్న ప్రాంతం పైకి—దక్కన్‌గా భారతదేశ చరిత్రలో అనాదిగా చెల్లుతున్న ప్రాంతంపైకి — దాని దృష్టి వెళ్ళడమే లేదు.

ఈ విషయంలో ఆంధ్రులు దురభిప్రాయ పడుతున్నారని చెప్పడానికే విశాఖపట్నం, హైదరాబాద్‌లలోని భారీ పరిశ్రమల ప్రసక్తి తెచ్చి స శ్రీ కె సి. రెడ్డిగారికి ప్రథమ, ద్వితీయ పంచవర్ష ప్రణాళికల కాలంలో పబ్లిక్‌రంగానికి సంబంధించినంతవరకు ఒరిస్సాలో 230 కోట్ల రూపాయలను, మధ్యప్రదేశ్‌లో 109.85 కోట్లను, మద్రాసులో 76.86 కోట్లను పెట్టుబడి పెట్టగా, ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించినంతవరకు ఈ మొత్తం కేవలం 13.72 కోట్లు మాత్రమే అని తెలియదా? పోనీ, ఇప్పుడు మూడవ పంచవర్ష ప్రణాళికా కాలంలోనైనా న్యాయం జరుగుతున్నదా? లేదనే చెప్పాలి మూడవ ప్రణాళిక కింద 20 భారీ పారిశ్రామిక సంస్థలతో పాటు మరెన్నింటినో కూడా పబ్లిక్‌రంగంలో స్థాపించనున్నారు. వీటిలో కనీసం నాలుగైదింటిని ఆంధ్రప్రదేశ్‌లో ప్రారంభించడం న్యాయం కాదా?

ఈ విషయంలో న్యాయాన్యాయాల పరిశీలనకు పోకుండా, భారీ పరిశ్రమల కంటె మధ్యతరహా, చిన్న తరహా పరిశ్రమలే అతి ముఖ్యమైనవని శ్రీ కె. సి. రెడ్డిగారు మొన్న సెలవిచ్చారు. భారీ పరిశ్రమలు అధికంగా వున్న బీహార్‌లో కంటె, చిన్న చిన్న పరిశ్రమలున్న పంజాబ్‌లో ఈ నాడు తలసరి సాలీనా సగటు ఆదాయం హెచ్చుగా వున్నదని వివరించారు. కాని, చిన్నచిన్న పరిశ్రమల విషయంలోనైనా కేంద్రం ఆంధ్రప్రదేశ్‌కు న్యాయం చేస్తున్నదా? నూలు పరిశ్రమనే చూడండి. దేశం మొత్తంమీద పండుతున్న ప్రత్తిలో నూటికి 33 వంతులు ఆంధ్రప్రదేశ్‌లో పండుతున్నది. దేశం మొత్తం మీద 28 లక్షల చేతిమగ్గాలుండగా, మన రాష్ట్రంలో నాలుగు లక్షలకు పైగా వున్నాయి. అయినా, దేశం మొత్తంపై 1960 జనవరి 1 వ తేదీనాటి కున్న 1,35,97,644 మరకదుళ్ళలో మన రాష్ట్రంలో వున్నవి 2,82,148 మాత్రమే! దేశం మొత్తంపై గల చేతిమగ్గాలలో మన రాష్ట్రంలో నూటికి 14.3 వంతు లుండగా, మరకదుళ్ళలో మన వంతు నూటికి 1.9 వంతులైనా పూర్తిగా కాదు. మూడవ ప్రణాళిక చివరినాటికి దేశంలో గల మొత్తం మరకదుళ్ళలో మన రాష్ట్రం వంతు మరింత తగ్గి, నూటికి 1.4 వంతులు కాబోతున్నది!

ఈ విధమైన సవతితల్లి ప్రేమనే ఆంధ్రప్రదేశ్ పట్ల పరిశ్రమల విషయంలో చూపుతున్నారు. మన దేశం యోగక్షేమాల దృష్ట్యా కూడా అనర్థదాయకమైన విధాన మిది. దీన్ని ఇకనైనా తగురీతిని సవరించి, ఆంధ్రప్రదేశ్‌కు న్యాయం చేయాలి.

శ్రీ మార్కండేయ యువజన కళా సమితి

("ఆంధ్రజ్యోతి" విలేఖరి)

రాజానగరం, సెప్టెంబర్ 11—మార్పు గోదావరి జిల్లా రంగంపేట పంచాయతీ సమితికి చెందిన పదిశలేరులో సెప్టెంబర్ 8 వ తేదీన శ్రీ నీలం వెంకటరత్నంగారి అధ్యక్షతన, శ్రీ మార్కండేయ యువజన కళా సమితి సర్వసభ్య సమావేశం జరిగింది.

ఈ సమావేశంలో పదిశలేరు విలేజి లెవెల్ వర్కర్ శ్రీ కె. చంద్రశేఖరరెడ్డి ప్రసంగించారు.

తర్వాత ఈ క్రింది వారితో నూతన కార్యవర్గం ఎన్నుకొనబడింది. అధ్యక్షులు : శ్రీ ఎలుబోలు అప్పారావు, ఉపాధ్యక్షులు : శ్రీ రమణం రెడ్డియ్య, కార్యదర్శి : శ్రీ ఎలుబోలు లక్ష్మణరావు, సభ్యులు : శ్రీయుతులు గొరుగుల మునిరాజు, నీలం ఏడుకొండలు, గొల్లపల్లి అప్పారావు, కొల్లు సోమరాజు.

మద్రాసులో దక్షిణ భారత స్థానాపుల నేకరణ పొస్టాపీకుల సంఘం ఇటీవల ఏర్పాటు చేసిన స్టాంపుల ప్రదర్శనంలో 30 దేశాలకు చెందిన లక్ష రూపాయలు విలువ గల స్టాంపుల ప్రదర్శింపబడినట్టు మద్రాసు వార్త.

భావసమైక్య సాధన సంఘం

ప్రభుత్వానికి తుది నివేదిక సమర్పణ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 11 — డాక్టర్ సంపూర్ణానంద్ అధ్యక్షుడుగా వున్న భావ సమైక్య సాధన సంఘం కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖకు తన తుది నివేదికను నిన్న ఇక్కడ అందజేసింది.

1960 నవంబరు 4, 5 తేదీలలో ఇక్కడ జరిగిన రాష్ట్ర విద్యా మంత్రుల సమావేశం చేసిన సూచనలను పురస్కరించుకొని 1961 మే నెలలో భారత ప్రభుత్వం ఈ కమిటీని ఏర్పాటు చేసింది.

జాతీయ జీవితంలో భావ సమైక్యాన్ని సాధించడంలోను, పటిష్ఠం చేయడంలోను విద్యకుగల పాత్ర, దానిని అమలుజరుపుతున్నప్పుడు మార్గంలో అడ్డు వచ్చే ధోరణులను పరిశీలించి, నేటి యువతరానికి అనుగుణమైన నిర్మాణాత్మక విద్యా పథకాలకు సంబంధించిన సూచనలు, ప్రత్యేకించి పాఠశాలలు, కళాశాలల విద్యార్థులకు ఉపయుక్తమైన విద్యా విధానాలను గురించి కూడ తగు సూచనలు చేసే నిమిత్తం ఈ కమిటీ ఏర్పాటు చేయబడింది.

కమిటీ తన తాత్కాలిక నివేదికను 1961 నవంబరులో ప్రభుత్వానికి సమర్పించింది. ఇందులో ఈ క్రిందివారు సభ్యులుగా వున్నారు. వీరు శ్రీయుతులు టి. ఎమ్. అధ్వాని, హెచ్. నీ. శ్యామ్యూల్ (ఎమ్. పి.), జోధ్‌సింగ్, ఆశోక మెహతా, ఎ. ఇ. టి. బారో (ఎమ్. పి.) ప్రొఫెసర్ హీరేన్ ముఖర్జీ, ఎ. ఎ. ఎ. ఫైజీ, ప్రొఫెసర్ ఎమ్. ఎస్. శ్రీనివాస్, కుదువల్లి జాకబ్, డాక్టర్ బి. ఎస్. హర్కేర్ వాల్, శ్రీమతి ఇందిరా గాంధి.

మహిళా సమాఖ్య మహాసభ

అక్టోబరు 12 వ తేదీన ఢిల్లీలో ప్రారంభం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 10 — భారత ఉత్తరి మహిళా సమాఖ్య నాల్గవ మహాసభ అక్టోబరు 12 వ తేదీన ఇక్కడ ప్రారంభం కానున్నది.

మహాసభలో శ్రీలు నే దెదుర్కొంటున్న సమస్యలను గురించి చర్చించి ఆ సమస్యల పరిష్కారానికి చేబట్టవలసిన విధానాలను రూపొందిస్తారు.

ఈ మహాసభ సందర్భంలో శ్రీ విద్య, ఉద్యోగావకాశాలు, సాంఘిక శాసనాలు, గృహిణుల సమస్యలు, శాంతి, నిరాయుధీకరణ మొదలైన సమస్యలను గురించి చర్చించే నిమిత్తం ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేస్తారు.

గ్రామీణ ప్రజలకు వైద్యసహాయం

వైద్యసంఘాలు తోడ్పడాలని డాక్టర్ సయ్యర్ విజ్ఞప్తి

అహమ్మదాబాద్, సెప్టెంబర్ 11—మన దేశంలోగల గ్రామీణ ప్రజలకు సమర్థంగా వైద్యసహాయం చేయడానికి తీసుకోవలసిన చర్యలలో ప్రభుత్వానికి వైద్యసంఘాలు తమ సహకారాన్ని అందజేయాలని కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రిణీ డాక్టర్ సుశీలా నయ్యర్ నిన్న ఇక్కడ మాట్లాడుతూ చెప్పారు.

ఇక్కడ కొత్తగా నిర్మించిన అహమ్మదాబాద్ మెడికల్ సొసైటీ భవనానికి శ్రీమతి నయ్యర్ ప్రారంభోత్సవం చేసిన సందర్భంలో ప్రసంగిస్తూ గ్రామీణ ప్రాంతాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను నిర్వహించడానికి, గ్రామీణ ప్రజలకు వైద్య సహాయం చేయడానికి కొంతగా. పరోక్షమైన నిర్బంధ విధానం అవసరమని భావించవలసి వున్నదని అన్నారు.

తన సూచనలను వైద్య సంఘాలు గుర్తించి, ఈ లక్ష్య సాధనకై పటిష్ఠమైన చర్యలు తీసుకొనడంలో తోడ్పడవలసిందిగా కోరారు.

వైద్యుడు తన పదవిలో నిర్ధారితం కావడానికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో రెండేళ్ళపాటు తప్పక పనిచేయాలనే పద్ధతిని వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశ పెట్టనున్నవని, అంతేగాక డాక్టరు వేతనం పెరుగుదలను పొందడానికి ఒక సంవత్సరం గ్రామీణ ప్రాంతాలలో పనిచేయవలసి వున్నదనికూడ ఆమె తెలియజేశారు.

వైద్యవిద్యను పూర్తిచేసి బయటకువచ్చిన వైద్య పట్టభద్రులు గ్రామాలలో నివాసమేర్పరచుకొనిగానీ లేక తమ వృత్తిలో కొంత కాలాన్ని అక్కడ (గ్రామాలలో) వినియోగించే విషయమై కేంద్రప్రభుత్వం శ్రద్ధతో పరిశీలిస్తున్నదని, ఈ విషయంలో భారత వైద్యమండలి అనేక సూచనలు చేసినదని చెప్పారు.

కల్తీ ఔషధాల నిరోధం

కల్తీ ఔషధాలను నిరోధించే సమస్యను గురించి ఆమె చెబుతూ, ప్రజారోగ్యానికి ఆటంకంగావున్న కల్తీఔషధాలఉత్పత్తిని పూర్తిగా నిరోధించడానికి అవసరమైన శాసన, పరిపాలనా సంబంధమైనచర్యలు గైకొనబడుతున్నవన్నారు.

సామాన్య ప్రజలకు అందుబాటులోవుండే విధంగా మందులధరలను తగ్గించడం ముఖ్యమని ఆమె చెప్పారు.

సెప్టెంబర్ 10 వ తేదీన పంజిపారా ప్రాంతంలో కిషన్‌గంజ్ వద్ద ఒక ప్యాసింజర్ బస్సుతో ఒక ప్రయివేట్ కారు ఢీకొనగా కారులో వెడుతున్న ఒకరు మరణించారని, మరి ముగ్గురు గాయపడినారని కరిహార్ వార్త.

ఒకే కాన్పులో ముగ్గురు శిశువులు

వీరవాసరం, సెప్టెంబర్ 11—ఈ నెల 9 వ తేదీన పశ్చిమ గోదావరి జిల్లా వీరవాసరం గోగులమ్మ గుడి వద్ద మాలపల్లిలో పీతల నరసింహం భార్య వెంకమ్మకు ఒకే కాన్పులో ముగ్గురు శిశువులు జన్మించారు. వీరిలో యిద్దరు మగ బిడ్డలు, ఒక ఆడ పిల్ల. ఇంత వరకు మాతా శిశువులు కులాసాగానే వున్నారు.

ఇండోర్‌లో అణ్వస్త్ర వ్యతిరేక ప్రదర్శనలు

ఇండోర్, సెప్టెంబర్ 10—అణ్వస్త్ర పరీక్షలపట్ల తమ విముఖతను తెలియజేస్తూ సుమారు వెయ్యి మంది స్త్రీ, పురుషులు నిన్న పట్టణ వీధులగుండా ఊరేగింపు జరిపారు.

"అణుబాంబుల ఉత్పత్తిని ఆరికట్టాలి" "అణ్వస్త్ర పరీక్షలను విరమించాలని" నినాదాలు కల అట్టలను వెంటతీసుకొని వెడుతూ వారు ఈ ప్రదర్శన జరిపారు.

స్థానిక సర్వోదయ మండలి ఆధ్వర్యాన ఏర్పాటయిన ఈ ఊరేగింపు అనంతరం టౌనుహాలులో ఇండోర్ మహారాణి ఉషాదేవి అధ్యక్షతన బహిరంగసభ జరిగింది. అణ్వస్త్ర ప్రయోగంవల్ల నష్టాలను గురించే కేంద్ర సమాచార శాఖ మాజీ మంత్రి డాక్టర్ బి. వి. కేస్కర్, ప్రభృతులు ఈ సభలో వివరించారు.

హైదరాబాద్ లేఖ

గవర్నరు పదవి విరమించుకుని, స్వరాష్ట్రానికి వెళ్ళిపోతున్న శ్రీ భీమసేన్ సచార్‌కు రాజధాని పౌరులు, పట్టణం హుందాకు తగ్గట్టుగా, రాజ లాంఛనాలతో ఘనంగా వీడ్కోలిచ్చారు.

జాతీయ సమైక్యాన్ని ఆకరణసాధ్యం చేసుకునేందుకు అనువైన ప్రదేశం ఆంధ్రప్రదేశ్ అని శ్రీ సచార్ తమ వీడ్కోలు సందేశంలో తెలియజేశారు.

నూతన గవర్నరుగా శుక్రవారంనాడు పదవీ స్వీకారం చేసిన, జనరల్ శ్రీ నగేష్ జాతీయ సమైక్యానికి చిహ్నమా అనిపిస్తారు. ఆయన మాతృభాష కన్నడం, వంశాబీయుడు తని వివాహం చేసుకున్నారు. అఖండ భారతావని రక్షణార్థం జీవిత సర్వస్వాలన్నింటినీ వివిధ ప్రాంతాల సైనికబిరాలలో గడిపి, సమ్యక్ దృష్టిని అలవర్చుకున్న, కాకలు తీరిన యోధులు.

జనరల్ సత్యవంత్ మల్లన్న శ్రీనగేష్ రాష్ట్రానికి కొత్త వారుకారు. హైదరాబాదులో పెరిగి, పెద్దవారై భారత సర్వసైన్యాధిపత్యం విరమించిన తరువాత కూడా, ఇక్కడి "అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్" కాలేజీ ప్రిన్సిపాల్‌గా పనిచేసి వెళ్ళినవారే. అస్సాం గవర్నరుగావుంది మళ్ళీ స్వరాష్ట్రానికి గవర్నరుగా తిరిగి వస్తున్నారు.

పదవీ విరమణచేసి, తమ రాష్ట్రానికి వెళ్ళిన శ్రీ సచార్ ప్రజలలో ఒకరుగానలిసి మెలిసి, సరసులనిపించుకున్నారు. వెళ్ళిపోయేటప్పుడు కూడా, వీలైనంత మంది నగరవాసులను కలుసుకుని, వారివద్ద వీడ్కోలు తీసుకునిగాని, మరీ వెళ్ళలేదు.

ఆయన సర్వోదయ సిద్ధాంతాలను జీర్ణించుకున్న వ్యక్తి. రోజుకు ఆరు గంటలు ఆ కార్యక్రమాలకోసం వినియోగిస్తారట.

రెండేళ్ళక్రితం అనుకుంటాను, "ఖర్చు తగ్గింపు" ఉద్యమాన్ని ఆయన ప్రారంభించారు. గుడ్డలను తక్కువ వాడాలి. నౌకర్లను వీలైనంతమందిని తగ్గించుకోవాలి. వీరు విద్యుచ్ఛక్తి వాడకంకూడా సాధ్యమైనంత వరకు తగ్గించుకోవాలి...ఇట్లాగే మరికొన్ని పొదుపు పుపాయాలను ప్రవర్తింపచేవారు.

కాని, ఇలాంటివన్నీ, గవర్నరుగా 'రాజప్రాసాదం'లో వుండే ఆయనకు సాధ్యం అయినట్టుగా కనిపించేది కాదు. రాజభవన్ మర్యాదలు, లాంఛనాలు వారికి అడ్డు తగిలే వేమో! అయినా, ఆయన మాత్రం, తాను నమ్మిన దానిని చాలా ఆవేశంతో ప్రవచించేవారు. "ఖర్చు తగ్గింపు" ఉద్యమం కోసం చాలా సార్లు పత్రికా విలేకరులను ఆయన కలుసుకున్నారు. వారి ప్రచారకార్యక్రమంలో ప్రభుత్వ సమాచార శాఖ కూడా చాలా శ్రద్ధ తీసుకునేది.

* * *

ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక భవిష్యత్తుతో ముడిపడివున్న భారీ విద్యుచ్ఛక్తం ఎగువపీలేరు. రెండేళ్లుగా కొరకరాని కొయ్యగానే వుండిపోయింది ... అనకట్ట నిర్మాణం గుంటవాడ వద్ద జరగాలా, బలిమెలలో జరగాలా ... ఇది వివాదం ... ఈ వివాదం చివరికి "పిట్టపోరు సామెత"కు దారి తీసి, ఒక మధ్యవర్తికి అవకాశం చూపిస్తోందా అన్న భయంకూడా కలగింది ... ఎగువ పీలేరు 1964 కు పూర్తి అయితేనే గాని రాష్ట్రానికి విద్యుచ్ఛక్తి గడ్డు సమస్య నుంచి తరుణోపాయం లభ్యంకాదు. ఇలాంటి సమయంలో మొన్న సోమవారం నాడు ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ విజయానంద పట్నాయక్ ఇక్కడికి వచ్చి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డితో ఈ వివాదాన్ని గురించి చర్చలు జరిపారు. శ్రీ సంజీవరెడ్డి, ప్రతిపక్ష నాయకులతో కూడా సంప్రదించి, పీలేరు నీటిని ఒరిస్సా, ఆంధ్రప్రదేశ్ సమానంగా పంచుకునేటట్టుగా శ్రీ విజయానంద పట్నాయక్‌తో మంగళవారం నాడు ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ ఒప్పందం వల్ల అన్ని విషయాలలోఉభయ రాష్ట్రాలకు మేలు జరుగుతుంది.

కొత్త మేయరు

క్రొత్తగా మేయరు పదవీ స్వీకారంచేసిన శ్రీమతి కుముదినీదేవి హుందాగల వ్యక్తి. ఏవైపప్లు దాటిన మహిళవలె కనిపించరు. ఆమె హైదరాబాదులో జాగీర్దార్ల కుటుంబాలలో పుడుతుంది.

సుమారు పాతిక సంవత్సరాలుగా సంఘసేవచేస్తూ పురపాలక వ్యవహారాలలో ఆమె ఆరితేరారు. హైదరాబాద్ నగర పాలక యంత్రాంగాన్ని ఏటిష్ఠం చెయ్యగల సమర్థురాలనిపిస్తుంది.

"నిజంగా ఆలోచిస్తే, మేయరు ఒక్కరే తలచుకుంటే, చెయ్యగల పనులు అంతగా లేవు.....అయినా, అందరు సభ్యులు సహకరిస్తే, ఆ పదవిలో వుండేవారు చెయ్యలేనపని అంటూ వుండదు." అని శ్రీమతి కుముదినీదేవి స్వీకారం చేసే సందర్భంలో అన్నారు. యథార్థంగా ఆమెనుచూస్తుంటే.... అంతసమర్థత, చాకచక్యం, అవిదలో మనకు దొరకవు మరుతాయి.

భారతదేశంలో ఒక ప్రధాన నగరం, హైదరాబాద్‌కు బయటినుంచి వచ్చే "పెద్దవారికి", పౌర సన్మానసభలలో సరసన కూర్చుని, "నగర ప్రథమ పౌరురాలు"గా లాంఛనాలు జరిపించేందుకు శ్రీమతి కుముదినీదేవికి అన్ని హంగులూ వున్నాయి... అంత స్తోమతూవుంది.

మార్పులేని రాజధాని

ఆంధ్రప్రదేశ్ వచ్చి దాదాపు ఆరు సంవత్సరాలు అయింది. అయినా, ఇంకా, కొత్తగా హైదరాబాదువస్తే...నిజంగానే ఇది ఆంధ్రులకు రాజధానేనా అనిపిస్తుంది. తెలుగు వాతావరణం బొత్తిగా తక్కువగా కనబడుతుంది పాతరోజులనాటి నైజాం ఛాయలేమనకి యెక్కడ పడితే అక్కడ కనిపిస్తూ వుంటాయి....

హైదరాబాదు కార్పొరేషనుకు వెళితే ఇది మరీ ఏభిత్వంగా కనిపిస్తుంది. అదెంత దగ్గరనుంచి, అన్ని కాగితాలు, ఉర్దూలోనే అర్థవుతాయి. సమావేశాలలో సభ్యులు ఉర్దూభాషనే వాడతారు.

మొన్న మేయరు పదవీస్వీకార సందర్భంలో కార్పొరేషన్‌కు వెళ్ళిన మంత్రి శ్రీ ఆలపాటివారు కూడా, మా విలేకరుల మాదిరిగానే ఆ ఉర్దూ తతంగంచూసి, తిరుమక పడ్డారను కుంటాను.

ఈ సందర్భంలోనే ఒక చిన్న తమాషా సంఘటన జరిగింది... శ్రీమతి కుముదినీదేవి మేయరు పదవి స్వీకరించిన తరువాత అవిడతోపాటు, స్థానిక స్వపరిపాలన శాఖా మంత్రి శ్రీ ఆలపాటి వెంకటరామయ్య, కార్మికమంత్రి శ్రీ గుడమూర్తిగారలు కూడా వేదికపైన కూర్చున్నారు. కొత్తమేయరుకు అభినందనలు తెలుపుతూ సభ్యులప్రసంగించే ముందు... హఠాత్తుగా ఒక స్వతంత్ర సభ్యుడులేచి, "పాయింట్ ఆఫ్ ఆర్డర్" అంటూ, చాలా "ఉద్వేగం" ఉర్దూలో గబగబా మాట్లాడారు. వెంటనే మరొక ఇద్దరు ముగ్గురు లేచి (అంతకంటె గట్టిగానే) వారి భాషలో వాదించుకున్నారు... నగర పురపాలక సంస్థకు పండుగ దినంలాంటి, మేయరు పదవీస్వీకార సభనమయంలో, మీ మీటింగ్ రణగొణధ్వనిగా అనిపించింది. వివారిస్తే... "వేదిక పైన మాపీఠలకువీధిలైట్లుకాని, రోడ్లు, కుళాయిలు కాని ఇంతవరకు వేయంతలేదు. అందరికి పలేనే మావద్ద కూడా పన్నులు వసూలు చేసేటప్పుడు మాకు తగిన సదుపాయాలు కలిగించవలసిన బాధ్యత కౌన్సిల్‌కు వున్నదని మనవి చేస్తున్నాను.

జొన్నలగడ్డ గున్నావధానులు,
ద్వారకానగరం.

* * *

రావికమతంలో కరువు పరిస్థితులు

రావికమతం పంచాయతీ సమితికి చెందిన పలుగ్రామాలలో ఈ సంవత్సరం వర్షాభావంవల్ల ఆగస్టు నెలాఖరువరకు ఉభాలు జరుగలేదు.

ఆగస్టు నెలాఖరున కొద్దిపాటి వర్షాలు చెదురుమదురుగా పడి, కొన్ని గ్రామాలలో మాత్రం ఉభాలు జరిగినవి. పుష్కాలంగా వచ్చినవనూ వర్షాలులేక ప్రజలు అనేక రీతుల యిబ్బందులకు లోనగుతున్నారు.

ఇంకను, మరుపాక, గుడివాడ, గర్నికం, రావికమతం, కొమార్పుపూడి గ్రామాలలో వర్షాభావంవల్ల కనీసంగానైనా ఉభాలు లేవు. నారుమళ్ళు పూర్తిగా నశనమవుతున్నవి.

పైన ఉదహరించిన గ్రామాలలోని మరుపాకగ్రామంలో గత రెండు సంవత్సరాలుగా ఉభాలు లేక ప్రజలు కాటకంతో అల్లాడిపోతున్నారు.

ఈ సందర్భంలో ప్రభుత్వంవారు తక్షణ సహాయం కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

కొత్తిరెడ్డి సన్యాసినాయుడు,
మండలి కాంగ్రెస్ ప్రెసిడెంటు, రావికమతం.

* * *

ఆంధ్ర ఇంటర్‌మీడియట్ పరీక్షలు

చాలా కాలం నుంచి ఆంధ్ర విశ్వవిద్యాలయం వారు ఇంటర్‌మీడియట్ పరీక్షలు జరుపుతున్నారు. కాని 1962 సెప్టెంబరు పరీక్ష తరువాత పాత స్కీమ్ ప్రకారం ఇంటర్‌మీడియట్ పరీక్షలు జరుగవని, యూనివర్సిటీవారు ప్రయివేటు అభ్యర్థులకు మంజూరు చేస్తున్న ఎగ్జెంప్షన్ వల్ల తెలుస్తున్నది ప్రయివేటుగా కూర్చొను అభ్యర్థులు కూడ ఇకనుంచి ప్రీయూనివర్సిటీకి కూర్చొనవలసినదిగా యూనివర్సిటీవారు తెలుపుతున్నారు.

కాని, ఇంతవరకు పాత స్కీమ్ ప్రకారం ఇంటర్‌లో కొన్ని గ్రూపులను పూర్తి చేసి, మిగిలినవాటిని పదవి క్రొత్త స్కీమ్ ప్రకారం సి. యు. సి. పరీక్షకు హాజరుకావడం కష్టం కాగలదు. సి. యు. సి. నందు కొన్ని సైన్సు గ్రూపులు కూడ కలిసివున్నవి. ప్రయివేటు అభ్యర్థులు సైన్సు గ్రూపులు చదవడం కష్టం కాబట్టి, ఆంధ్ర యూనివర్సిటీ సిండికేటువారు ప్రయివేటు అభ్యర్థుల కష్టాలను పరిశీలించి, పాత స్కీమ్ ప్రకారం కనీసం 1964 సెప్టెంబర్ వరకైనా గడువును పొడిగించి, మేలు చేయవలసినదిగా కోరుతున్నాను.

పాత స్కీమ్ ప్రకారం 1962 సెప్టెంబర్ పరీక్షకు కూర్చొను అభ్యర్థులకైనా మిగిలిన పాఠ్యాంశాలను పూర్తి చేసుకొనేందుకు సిండికేటు వారు గడువును పొడిగించ వలసిందిగా కోరుతున్నాను. సిండికేటువారు వెంటనే రానున్న 1963 మార్చి పరీక్షకు హాజరగుటకు వీలుకలిగచేయ వలసినదిగా ప్రార్థిస్తున్నాను.

జి. సుబ్బారావు,
మంగళగిరి.

హైకమాండ్‌తో బొంబాయి పి. సి. సి. వివాదం

తుది చర్చలకై ఢిల్లీకి శ్రీ యాజ్నిక్ పయనం

బొంబాయి, సెప్టెంబర్ 11—బొంబాయి ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడు శ్రీ వి. ఎం. యాజ్నిక్ నేడు ఇక్కడినుంచి బయలుదేరి న్యూఢిల్లీ వెళ్ళారు.

బొంబాయి సబర్బన్ జిల్లా కాంగ్రెసు కమిటీ విభజన సమస్యపై తుది చర్చలు జరపడానికి ఆయన ఢిల్లీ వెళ్ళినట్టు భావిస్తున్నారు.

శ్రీ యాజ్నిక్ ఢిల్లీలో రెండు రోజులు వున్నప్పుడు కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీదామోదరం సంజీవయ్య, కేంద్ర హోంమంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రిగార్లతో చర్చలు జరుపుతారు.

బొంబాయి సబర్బన్ జిల్లా కాంగ్రెసు కమిటీ విభజనను నిలుపుచేయవలసిందిగా కాంగ్రెసు అధిష్ఠానవర్గం ఆదేశించినప్పటికీ, ఆగస్టు 26 వ తేదీన మూడు కొత్త జిల్లా కాంగ్రెసుకమిటీలకు బొంబాయిప్రదేశ్ కాంగ్రెసు కమిటీ ఎన్నికలు జరిపింది.

ఈ వివాదాన్ని గురించి విచారణ జరపడానికి కాంగ్రెసు అధ్యక్షుడు ముగ్గురు సభ్యులతో ఒక కమిటీని ఏర్పాటు చేశాడు. కాని ఈ కమిటీ సభ్యులలో ఒకరైన కేంద్ర ఆహార, వ్యవసాయ మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ ఈ కమిటీలో పని చేయడానికి నిరాకరించారు.

ఈ కమిటీలో మిగిలిన ఇద్దరు సభ్యులు రక్షణ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్, మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వై. బి. చవాన్‌లు.

మేయరు సరసన శ్రీ ఆలపాటి స్థానిక స్వపరిపాలన మంత్రి హోదాలో కూర్చొనడం సబబుగానే వుంది. కాని, ఆయనతో పాటు కార్మిక మంత్రి శ్రీ గుడమూర్తికూడా వేదికపైన కూర్చొనడం కార్పొరేషన్ మర్యాద కాదు... ఇది ఆ సభ్యుని పాయింట్ ఆఫ్ ఆర్డరు.

కార్పొరేషన్ స్థాయి సంఘం ఆహ్వానిస్తేనే కార్మిక మంత్రి వచ్చారని ఒక కాంగ్రెసు సభ్యుడు విశదంచేశారు. ఈ ఆహ్వానంపై కొంతసేపు తర్జనభర్జనలు...ఇదంతా, ఆ యిద్దరు మంత్రులు ఎదురుగా వుండగానే జరిగిన కార్యక్రమం...

వెళ్ళిపోతే మంచిదేమో అనుకుని గాబోలు, శ్రీ ఆలపాటి. ఒకటి రెండు సార్లు లేవబోయారు...కాని, శ్రీమతి కుముదినీదేవి మాత్రం, వారిని కూర్చోబెట్టి, చాలా చాకచక్యంగా సమస్యను సర్దుబాటుచేశారు.

ఇంకో విషయం...అభినందనలు తెలపడానికి మాత్రం సభ్యులు చాలా ఉత్సాహాన్ని చూపించారు. "నువ్వుముందా, నేను ముందా" అన్నట్టుగా 'మైకు' దగ్గరకు వచ్చారు... మాట్లాడబోతున్న మ్యజిస్ సభ్యుని కన్న ముందుగా, గబగబా "మైకు" దగ్గరకు వచ్చి అంతకుముందు "పాయింట్ ఆఫ్ ఆర్డరు" లేవదీసిన సభ్యుడు,తనని ముందుగా మాట్లాడనిస్తేగాని పల్లకాదని పట్టుబట్టారు... సభ్యుడు చెప్పడానికి యెన్ని ప్రయత్నాలు జరిగినా, చివరికి ఆయనగారి పట్టుదలే నెగ్గింది...

మేయరుగా శ్రీమతి కుముదినీదేవి పేరు ప్రతిపాదించడానికి కూడా కొందరు సభ్యులు ఇలాంటి ఉత్సాహాన్నే చూపించారు.

ఎప్పటికో రాజధాని అభివృద్ధి?

మూడుకోట్ల ఆంధ్రుల రాజధానిలో "తెలుగు ఛాయలు" ఇలాగే మరి ఇతరచోట్ల కూడా, చాలా తక్కువగానే కనిపిస్తాయి. ఇంగ్లీషు రానివారికి మరీ యాతనగా వుంటుంది. ఉత్తర హిందుస్థానంలో అడుగు పెట్టామనుకుంటారు.

అదేమి పుణ్యమోగాని..... బోర్డులు తెలుగులో వున్నవట్టికీ.....అవి వ్రాసే వాళ్ళు ఉర్దూ చదువుకున్న వాళ్ళనుకుంటాను. వాటిలో ఉర్దూ శబ్దాలే కనిపిస్తాయి..... అక్షరాల కుదురుకూడా ఉర్దులాగే వుంట

శాంతి ప్రయోజనాలకు రోదసీ వినియోగం

కార్యక్రమ నిర్వహణపై సమితి సంఘంలో అమెరికా, రష్యాలమధ్య వాగ్వివాదం

ఐక్యరాజ్యసమితి, సెప్టెంబర్ 11—

శాంతియుత ప్రయోజనాలకు రోదసిని వినియోగించే సమస్యపై సమితి ఏర్పాటుచేసిన సంఘం సమావేశంలో నిన్న సోవియెట్ యూనియన్, అమెరికాలు కార్యక్రమ నిర్వహణ విధానంపై పరస్పరం ఆరోపణలను మోపడం జరిగింది.

దీనితో ఈ విషయంలో తూర్పు-పశ్చిమ రాజ్యాల మధ్య సహకారాన్ని పెంపొందించడానికి సమితి కొత్తగా ప్రారంభించిన ప్రయత్నాలు నిరుత్సాహ వాతావరణంలో ప్రారంభమయ్యాయి

వేసవిలో జెనీవాలో సమావేశమైనప్పుడు ప్రతిష్టంభన ఏర్పరిచిన తన న్యాయ విషయాల ఉపసంఘం నివేదికకు సమితి సంఘం ప్రాధాన్యత ఇవ్వాలని సోవియెట్ ప్రతినిధి శ్రీ మొరోజోవ్ ప్రతిపాదించారు

సమితి సంఘం ఈ సమస్యను మొదటైనా చర్చించాలి, లేదా ప్రపంచ వాతావరణ సంస్థ, అంతర్జాతీయ టెలికమ్యూనికేషన్ యూనియన్ నివేదికలతోబాటైనా చర్చించాలని ఆయన అన్నారు

వివాదంలేని అన్నివిషయాలను ముందుగా పరిశీలించడం అవసరమని తామంతా భావిస్తున్నట్లు అమెరికా ప్రతినిధి శ్రీ స్లీమ్‌డన్ సమాధాన మిచ్చారు

సమితి సంఘం కార్యక్రమం సవ్యంగా జరగడానికొని, వీలైనంత మంచి మార్గంలో మన లక్ష్యాలను సాధించడానికి కాని సోవియెట్ ప్రతిపాదన తోడ్పడదని ఆయన విమర్శించాడు

గూఢచారి కార్యక్రమాలు జరిపే ఉపగ్రహాలను నిషేధించాలన్న రష్యా ప్రతిపాదనపై జెనీవా సమావేశంలో సోవియెట్ యూనియన్, అమెరికాలు పరస్పరం విమర్శించుకొన్నాయి

అమెరికా ఇంటర్‌స్టార్‌లో వలె కాక ఉపగ్రహాలన్నింటిపైన ప్రభుత్వాలకే అధికారం వుండాలన్న సోవియెట్ ప్రతిపాదనపై కూడా ఆ రెండు దేశాల మధ్య విభేదాలు వచ్చాయి.

కార్యక్రమ నిర్వాహణపై గంటసేపు చర్చ జరిగిన తరువాత, సాధారణ చర్చ మొదటి అంశంగా వున్న ఎజెండాను సమితి సంఘం ఆమోదించింది

సాధారణ చర్చ తరువాత శాస్త్ర, సాంకేతిక, న్యాయ సంఘాల నివేదికలను, ఆటు పిమ్మట జనరల్ అసెంబ్లీకి తాను సమర్పించే నివేదికను సంఘం పరిశీలిస్తుంది

సాధారణ చర్చను సోవియెట్ ప్రతినిధి మొరోజోవ్ ప్రారంభిస్తూ, కార్యక్రమ నిర్వహణపై జరిగిన వాగ్వివాదాన్ని ప్రస్తావించి, సమితి సంఘం ఇక తన కార్యక్రమాన్ని స్నేహపూర్వకంగా నిర్వర్తించగలదన్న ఆశాభావాన్ని వ్యక్తపరిచారు.

తూర్పు ఆఫ్రికాలో గోవన్ అసోసియేషన్ కార్యకలాపాలు

గర్జిస్తూ ఆఫ్రికన్ గోవన్‌లీగ్ ప్రకటన

నైరోబి, సెప్టెంబర్ 10 — గోవా పై ఇండియా తీసుకొన్నచర్యను విమర్శిస్తూ పోర్చుగీసు అనుకూలురైన "గోవన్ అసోసియేషన్" వారు చేసిన తీర్మానాన్ని గర్జిస్తూ తూర్పు ఆఫ్రికన్ గోవన్‌లీగ్ నిన్న రాత్రి ఒక తీర్మానం చేసింది.

"గోవన్ అసోసియేషన్" సమావేశాన్ని గోవన్‌లీగ్ సభ్యులు నైరోబీలోని మెట్రోపోలిటన్ గోవన్‌లు బహిష్కరించారని గోవన్ లీగ్, ప్రధాన కార్యదర్శి నిన్న ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

సమితి ఆధ్వర్యాన గోవాలో ప్లెబిసైట్ జరగాలని గోవన్ అసోసియేషన్ చేసిన తీర్మానం తూర్పు ఆఫ్రికాలోని మెట్రోపోలిటన్ గోవన్‌ల అభిప్రాయాన్ని వ్యక్తపరచడమని గోవన్‌లీగ్ స్పష్టపరిచింది.

కంట్రాక్టర్‌కు మూడవసారి శస్త్రచికిత్స

వెల్లూరు, సెప్టెంబర్ 11—

భారత క్రికెట్ జట్టు కెప్టెన్ నారిమన్ జె. కంట్రాక్టర్‌కు నేడిక్కడ క్రైస్తవ వైద్యకళాశాల ఆసుపత్రిలో జయప్రదంగా శస్త్రచికిత్స జరిగింది.

డాక్టర్ జాకోబ్ చండీ ఈ శస్త్రచికిత్స చేశారు.

1962 మార్చి 17 వ తేదీన బిడ్జిటౌన్‌లో కుడివైపు దవడ గాయం తగిలిన తర్వాత జరిగిన శస్త్రచికిత్సలలో ఇది మూడవది.

ఆయన ఈ ఆసుపత్రిలో నిన్న చేరాడు.

కంట్రాక్టర్ పుర్రెలో కొంత కల్మషం కనుగొనబడిందని, దానిలో కొంతభాగాన్ని ఇవ్వడం తొలగించారని, పూర్తిగా తొలగించడానికి కొంతకాలం పడుతుందని డాక్టర్ చండీ పత్రికలవారితో చెప్పారు.

శస్త్ర చికిత్స జయప్రదంగా ముగిసిందని, ఆయన తెలియజేశారు.



కొత్త గవర్నర్ శ్రీ శ్రీ నగేష్‌కు పి. సి. సి అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్యను మొన్న ఏడవ తేదీన పరిచయం చేస్తున్న దృశ్యం

"అమెరికా దురాక్రమణ దారులకు హెచ్చరిక"

యు-2 విమానం కూల్చివేతపై "పీపుల్స్ డెయిలీ" వ్యాఖ్య

పెకింగ్, సెప్టెంబర్ 11 — కొమిన్‌టాంగ్ చైనాకు చెందిన యు-2 విమానాన్ని కూల్చివేయడం "అమెరికా దురాక్రమణ దారులకు ఒక హెచ్చరిక" అని పెకింగ్ పీపుల్స్ డెయిలీ వర్ణించింది.

తమ మాతృదేశ రక్షణకు చైనా వైమానిక దళం ప్రదర్శించిన వైర్య స్థైర్యాలను అభినందిస్తున్నామని ఆ పత్రికలో తన సంపాదకీయంలో పేర్కొన్నది.

సోషలిస్టు రాజ్యాలపై అమెరికా యు-2 విమానాలు ప్రారంభించిన గూఢచారి కార్యలలో ఇదొక భాగమని ఆ పత్రిక పేర్కొన్నది.

చైనా నడిగడ్డపై గూఢచారి చర్యలను కొమిన్‌టాంగ్ చైనా తాత్కాలికంగా రద్దు చేస్తుందని తైపేలో విశ్వసనీయ వర్గాలవారు తెలియజేశారు.

యు - 2 విమాన సంఘటనను గురించి వివరించడానికి కొమిన్‌టాంగ్ అధికారులు నిరాకరించారు.

జపాన్ వార్తా పత్రిక వ్యాఖ్య

యు - 2 విమానాన్ని చైనా కూల్చివేయగలిగినదంటే దాని రక్షణ వ్యవస్థ ఎవ్వరూ ఊహించనంతగా అభివృద్ధి చెందినదని జపాన్ వార్తా పత్రిక నిన్న వ్యాఖ్యానించింది.

"నేపాలీలను రెచ్చగొట్టకండి"

భారతీయులకు శ్రీ షా విజ్ఞాపన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 10— నేపాల్ ప్రజల హృదయానికి బాధ కలిగించేలా భారతీయులు ప్రవర్తించవద్దని నేపాల్ విదేశాంగ మంత్రి హృషీకేశ్ షా నేడిక్కడ విజ్ఞప్తి చేశారు.

ప్రపంచ వ్యవహారాలకు సంబంధించిన భారతీయ సంఘం సమావేశంలో శ్రీ షా ప్రసంగిస్తూ, నేపాల్ ప్రజలు ఒక్కొక్కసారి అసమంజసంగా, అసందర్భంగా సార్వభౌమాధికారం సమస్యపై ఉద్రిక్తులవుతారని, ఆ ఉద్రిక్తతలో ఉభయ దేశాల మధ్య వున్న సంబంధ బాంధవ్యాలను గురించి వారు మరచిపోతారని అంగీకరించారు.

నేపాలీలకు బాధ కలిగించే మాటలను ఇండియాలో పలుకకుండా వున్నట్టయితే ఉభయదేశాల మైత్రిని దృఢతరంచేయడానికి ఎక్కువ అవకాశంవుందని ఆయన అన్నారు.

అయితే నేపాల్ ఆర్థికాభివృద్ధికి ఇండియా చేస్తున్న సహాయం మరువలేనిది ఆయన చెప్పారు.

ఇండియాలో వ్యవసాయాభివృద్ధి

కౌలాలంపూర్‌లో డాక్టర్ రామ్‌సుభగ్ సింగ్ వివరణ

కౌలాలంపూర్, సెప్టెంబర్ 10—ప్రపంచ ఆహార, వ్యవసాయ సంస్థకు చెందిన అంతర్జాతీయ రైస్ కమిషన్ సమావేశంలో పాల్గొనడానికి ఇండియా వ్యవసాయ మంత్రి డాక్టర్ రామ్ సుభగ్ సింగ్ నిన్న ఇక్కడకు వచ్చారు.

ఈ సమావేశం నేడిక్కడ ప్రారంభమౌతుంది. ఆయనతోపాటు కేంద్ర ఆహార, వ్యవసాయశాఖ సహాయ కార్యదర్శి శ్రీ సి. మల్లిక్ కూడా ఇక్కడకు వచ్చారు.

మలేసియా ప్రాంతంలో వ్యవసాయాభివృద్ధికి, బియ్యం అదికోత్పత్తికి సహాయం చేయడానికి ఇండియా సిద్ధంగా వున్నదని డాక్టర్ సింగ్ విమానాశ్రయంలో చెప్పారు.

వ్యవసాయ పరిశోధనా రంగంలో ఇండియా గణనీయమైన అభివృద్ధి సాధించినదని ఆయన అన్నారు.

తాను మలయాలోవుండగా ఉభయదేశాలకు ఆసక్తిదాయకమైన విషయాలపై మలయా నాయకులతో చర్చలు జరుపుతానని డాక్టర్ సింగ్ తెలియజేశారు.

ఆయన ఈ నెల 23 వ తేదీ వరకు మలయాలో వుంటారు.

"లోహియా ఆరోపణ అర్థరహితమైనది"

పట్నాయక్‌కు వ్రాసినలేఖలలో ప్రధాని నెహ్రూ స్పష్టీకరణ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 11—తన కోసం ప్రభుత్వం రోజుకు 25 వేల రూపాయలు ఖర్చు చేస్తున్నట్టు వచ్చిన ఆరోపణ "అసంభవమైనది, అర్థరహితమైనది" అని ప్రధాని నెహ్రూ వర్ణించారు.

పార్లమెంట్‌లో సోషలిస్టు సభ్యుడు శ్రీ కిషన్ పట్నాయక్‌కు వ్రాసిన లేఖలో ప్రధాని పై విధంగా తెలియజేశారు.

ప్రధాని నెహ్రూ గృహ నిర్వహణ, రక్షణ వ్యయంపై ఆయనతో శ్రీ పట్నాయక్ ఉత్తర ప్రత్యుత్తరాలు జరిపారు. వాటిని విడుదల చేశారు.

1958 ఆగస్టు 1 వ తేదీన తిలక్ శత జయంత్యుత్సవాలను ప్రారంభించడానికి శ్రీ నెహ్రూ పూనా వెళ్ళినప్పుడు ప్రభుత్వానికి ఒక లక్ష మూడువేల రూపాయలు ఖర్చు అయినదని శ్రీ పట్నాయక్ ఒకలేఖలో పేర్కొన్నారు. దాన్ని గురించి శ్రీ నెహ్రూ ప్రస్తావిస్తూ ఆ సందర్భంలో మీరు చెప్పినంత ఎక్కువగా ఖర్చు అయిందని తాను భావించడం లేదని సమాధాన మిచ్చారు.

తన ఖర్చును గురించి శ్రీ లోహియా చేసిన ప్రకటన అతిశయోక్తులతో కూడినటువంటిదని, అందులో నిజంలేదని ప్రధాని పేర్కొన్నారు.

తన నివాస గృహం ప్రెసిడెంట్ ఎస్టేట్‌లో ఒక భాగమని ప్రధాని తెలియజేశారు. తన వ్యక్తిగతమైన అతిథులకు అయ్యే ఖర్చును తానే చెల్లిస్తున్నానని. ప్రభుత్వ అతిథుల విషయంలో మాత్రం ప్రభుత్వమే చెల్లిస్తుందని శ్రీ నెహ్రూ తెలియజేశారు.

తన కుమార్తె తనపై ఆధారపడి లేదని ఆమె వల్లలకు తదుపుకు అయ్యే ఖర్చును ఆమే భరిస్తున్నదని శ్రీ నెహ్రూ స్పష్టపరిచారు.

ప్రధాని జాతీయ సహాయ నిధి వినియోగాన్ని గురించి ప్రస్తావిస్తూ దానికి సంబంధించిన లెక్కలన్నింటిని టస్టీలకు పంపా

[మిగతా 5 వ కాలంలో]

ఆగ్నేయ ఆసియాకు కమ్యూనిస్టు ప్రమాదం

యూరప్‌కు తోడ్పడిననాటిదీక్షతో కృషిచేస్తే నివారించవచ్చునని హారిమన్ ఉద్ఘాటన

వాషింగ్టన్, సెప్టెంబర్ 11—

యూరప్‌కు సహాయం చేయడానికి మార్షల్ పథకాన్ని అమలు జరిపిన నాడు చూపిన శక్తి, సహనాలను నేడు కూడా ప్రదర్శిస్తే, ఆగ్నేయాసియాను కమ్యూనిస్టు ఆక్రమణ నుంచి రక్షించవచ్చునని శ్రీ అవిరెల్ హారిమన్ నిన్న ఉద్ఘాటించారు.

అమెరికా ప్రాచ్య వ్యవహారాల ఉపవిదేశాంగ మంత్రి అయిన శ్రీ హారిమన్, ఆయుధ సహాయం అవసరం లేదని, ఆయా దేశాల స్వాతంత్ర్యం నిలుపుకొనడానికి విదేశ సహాయం అవసరమని శ్రీ హారిమన్ ఉద్ఘాటించారు.

పారుగు దేశాలపై ఆధిపత్యం ఇండియా అభిమతమట

పాకిస్తాన్ విదేశాంగ మంత్రి వింతఆరోపణ

కరాచీ, సెప్టెంబరు 10—ఇండియా తన పొరుగునగల చిన్న దేశాలపై ఆధిపత్యానికి యత్నిస్తున్నదన్న పాకిస్తాన్ పాతపాటను పాక్ విదేశాంగ మంత్రి మహమ్మదాలీ తిరిగి ప్రారంభించారు.

మొన్న ఆయన లాహోర్‌లో పత్రికా ప్రతినిధులతో ప్రసంగిస్తూ ఇండియా వాయవ్య సరిహద్దునుంచి ఇండోచీనియా వరకు తన ఆధిపత్యాన్ని నిలుపుకొనాలని ప్రయత్నిస్తున్నదన్నారు.

జమ్ము, కాశ్మీర్ రాష్ట్రాన్ని పంజాబు, హిమాచల ప్రదేశ్‌లలో విలీనం చేయాలని ఇటీవల పంజాబు ముఖ్యమంత్రి చేసిన ప్రకటనపై మీ అభిప్రాయ మేమిటన్న ప్రశ్నకు మహమ్మదాలీ సమాధానమిస్తూ అలాచేయడం ఆ రాష్ట్రంలో ముస్లిం జనాభాను అల్పసంఖ్యాకులుగా చేయడానికే ఉద్దేశించబడిన దన్నారు.

ఈ విషయం తప్పక ఐక్యరాజ్య సమితి దృష్టికి తేబడగలదని ఆయన అన్నారు.

ఇటువంటి సూచనలు సింహళం, బర్మా వంటి దేశాలకు హెచ్చరిక కావాలని మహమ్మదాలీ చెబుతూ తన పొరుగు దేశాలపై ఆధిపత్యం చలాయించాలన్నది ఇండియా అభిప్రాయమన్నారు.

చైనాతో సరిహద్దు ఒప్పందం పూర్తి అయిన తర్వాత తాను చైనా వెళ్ళి ప్రధాని చౌ-ఎన్-లైని కలుసుకొనడానికి ఇష్టపడుతున్నట్టు మహమ్మదాలీ చెప్పారు.

డాక్టర్ సోబ్లేన్ మృతి

లండన్, సెప్టెంబర్ 11—అమెరికాలో రష్యా తరపున గూఢచారి చర్యలు జరపగా శిక్షకు పాత్రుడై పరారి అయిన డాక్టర్ రాబర్ట్ సోబ్లేన్ నేడిక్కడ ఆస్పత్రిలో మరణించారు.

గుజరాత్‌లోని ఉత్తర సౌరాష్ట్ర నియోజక వర్గం నుంచి గత ఎన్నికలలో రాష్ట్ర విధాన సభకు గెలిచిన శ్రీ రామన్‌భాయ్ ఆశాభాయ్ పటేల్ (స్వతంత్ర పార్టీ) ఎన్నిక చెల్లనేరదని ఎన్నికల ట్రిబ్యునల్ తీర్పు నిచ్చినట్టు నాడియాడ్ నుంచి వార్త.

[3 వ కాలం తరువాయి]

మని. దాన్ని పార్లమెంట్‌కు కూడా సమర్పించడం జరిగిందని ఆయన వివరించారు.

తాను వ్రాసిన గ్రంథాలకు ఇండియా, ఇంగ్లండ్, అమెరికా, రష్యా మరికొన్ని దేశాలనుంచి "రాయల్టీ" వస్తుందని ప్రధాని నెహ్రూ చెప్పారు.

"ఇండియా-ఇండోనీసియా సంబంధ బాంధవ్యాలకు ఎలాంటి భంగం కలుగరాదు"

—ఢిల్లీలోని రాయబారికి జకర్తా ఆదేశం

జకర్తా, సెప్టెంబర్ 10—

చిరకాలంగా ఇండియా- ఇండోనీసియాల మధ్య ఉన్నతస్థాయిలో వున్న సంబంధబాంధవ్యాలను పరిరక్షించాలని న్యూఢిల్లీలోని తమ రాయబారికి ఆదేశించామని ఇండోనీసియా విదేశాంగ మంత్రి డాక్టర్ సుబాంద్రియో నేడిక్కడ చెప్పారు.

డాక్టర్ సుబాంద్రియో విలేకరులతో మాట్లాడుతూ, నాలుగవ ఆసియన్ క్రీడోత్సవాల సందర్భంలో ఇండియావట ఇక్కడి తీవ్రమైన ఆసంతృప్తి చెలరేగినదని, అయితే, అది ప్రస్తుతం సర్దుకొనిపోయినదని అన్నారు.

క్రీడోత్సవాల ముగింపు సమయంలో స్టేడియంలో గుమికూడిన ప్రజలు భారత జాతీయ పతాకానికి, జాతీయ గీతానికి తగు మర్యాద ఇవ్వకపోవడం శోచనీయమేనని ఆయన అంగీకరించారు.

ఇండియాతో సత్సంబంధాలను కలిగి వుండాలని తాము వాంఛిస్తున్నామని, ఇండియాతోపాటు ఇతర ఆఫ్రో-ఆసియన్ రాజ్యాలన్నింటితో రాజకీయంగా, ఆర్థికంగా, సాంస్కృతికంగా సంబంధ బాంధవ్యాలు వుండాలనికూడా తాము కోరుకొంటున్నామని ఆయన చెప్పారు.

ఆఫ్రో-ఆసియన్ దేశాల మధ్య సహకారం వుండాలని, అలా లేని పక్షంలో ఆర్థికంగా అత్యంత బలవత్తరమైన ఒక కొత్త వ్యవస్థనుంచి ప్రమాదం ఏర్పడవచ్చునని ఆయన అన్నారు.

ఈ వ్యవస్థ ఇండోనీసియా వ్యతిరేక కూటమి అని ఆయన పేర్కొన్నారు.

దూర ప్రాచ్యదేశాలు తమ స్వాతంత్ర్యం నిలుపుకొనడానికి విదేశ సహాయం అవసరమని శ్రీ హారిమన్ ఉద్ఘాటించారు.

అమెరికా ప్రాచ్య వ్యవహారాల ఉపవిదేశాంగ మంత్రి అయిన శ్రీ హారిమన్, ఆయుధ సహాయం అవసరం లేదని, ఆయా దేశాలు తమ స్వాతంత్ర్యం నిలుపుకొనడానికి విదేశ సహాయం అవసరమని శ్రీ హారిమన్ ఉద్ఘాటించారు.

అమెరికా ప్రాచ్య వ్యవహారాల ఉపవిదేశాంగ మంత్రి అయిన శ్రీ హారిమన్, దూరప్రాచ్య దేశాలకు సహాయం చేయడానికి గాను 6,241 లక్షల డాలర్లను మంజూరు చేయవలసిందిగా ప్రెసిడెంట్ కెనెడీ చేసిన విజ్ఞప్తిని సమర్థిస్తూ చేసిన ప్రకటనలో పై విధంగా ఉద్ఘాటించారు. ఈ ప్రకటనను నిన్న విడుదలచేశారు.

మూడు సంవత్సరాలక్రితం తాను ఆగ్నేయాసియాను సందర్శించినప్పుడు, అక్కడ అమెరికా సహాయ కార్యక్రమం విజయవంతం కావడానికి తగిన సమయం లేనట్టు కనిపించిందని ప్రతినిధుల సభ అప్రోప్రియేషన్స్ ఉపసంఘంలో మాట్లాడుతూ శ్రీ హారిమన్ పేర్కొన్నారు,

1959 లో చైనా చాలా త్వరితంగా అభివృద్ధి చెందుతున్నదని కాని ఆ తరువాత పీపుల్సు చైనాలో ఆహారోత్పత్తి విఫలమైందని, కమ్యూన్సు పద్ధతి కూడా విఫలమైందని ఆయన అన్నారు.

ఇదికాక ఫిలిప్పైన్సు, మలయా, ఆస్ట్రేలియా, న్యూజిలెండ్‌లలో ప్రజాసామ్యం అభివృద్ధి చెందుతుండడం మరొక ప్రోత్సాహకరమైన విషయమని ఆయన పేర్కొన్నారు.

ప్రాన్సు-జోర్డాన్‌ల దౌత్యసంబంధాలు

తిరిగి నెలకొన్నట్టు పారిస్‌లో ప్రకటన

పారిస్, సెప్టెంబర్ 13 — ఫ్రాన్సు, జోర్డాన్‌లమధ్య తిరిగి దౌత్యసంబంధాలు నెలకొన్నవని ఫ్రెంచి విదేశాంగశాఖ ప్రతినిధి నిన్న ఇక్కడ ప్రకటించారు.

ఫ్రాన్సు సిరియాల మధ్యకూడా త్వరలో దౌత్యసంబంధాలు నెలకొనగలవని, త్వరలో రాయబారుల నియామకం జరుగుతుందని ఆ ప్రతినిధి నిన్న చెప్పారు.

సూయజ్ వ్యవహారాలలో ఫ్రాన్సు, బ్రిటన్‌లు జోక్యం చేసుకొన్నప్పటి నుంచి అరబ్‌దేశాలలో లెబనాన్‌కు మాత్రమే ఫ్రాన్సుతో దౌత్యసంబంధాలు వున్నవి.

కాసర్‌గోడ్ తాలూకా కర్ణాటక సమితి వారు సెప్టెంబర్ 10 వ తేదీన అసెంబ్లీ ముందు ప్రదర్శన జరిపినట్లు బెంగుళూరు వార్త.

పదిమంది నాగవిద్రోహుల లొంగుబాటు

షిల్లాంగ్, సెప్టెంబర్ 11—నాగభూమి తాత్కాలిక నిర్వహణ సంస్థలో సభ్యుడుగా పని చేసిన శ్రీ పాటింగ్‌పామ్ హత్యకు బాధ్యులని ఆరోపించబడిన పదిమంది పామ్ నాగజాతివాడు ట్యుయన్‌సాంగ్ జిల్లాలోని లాంగ్‌లెంగ్‌వద్ద భద్రతాదళాలకు నిన్న వశమైనారని నిన్న రాత్రి అధికార పూర్వకంగా ఇక్కడకు వార్తలు చేరినవి.

శ్రీ పామ్‌ను గత ఆగస్టు 29 వ తేదీన తుపాకితో కాల్చి, గాయపరచగా, మరునాడు ఆయన మరణించాడు.

ఈ ముఠా (పదిమంది) నాయకుడు నాగ తిరుగుబాటుదారులకు "లెఫ్టినెంట్ కర్నల్" నని ప్రకటించుకొన్నాడు.

భద్రతాదళాలు రెండు రైఫిళ్ళను, రెండు తుపాకులను, మందుగుండు సామగ్రిని స్వాధీనపరచుకొన్నారు.

లండన్‌లో నాగవిద్రోహులకు ఆశ్రయం

లండన్, సెప్టెంబర్ 11 — పాకిస్తాన్ నుంచి విమానంలో నిన్న ఇక్కడకు చేరిన నలుగురు నాగవిద్రోహులు విమాన త్రియంలో దిగడానికి వలస నిరోధ శాఖాధికారులు అనుమతి నిరాకరించి నప్పటికి. వారు బ్రిటన్‌లో వుండడానికి అంగీకరించగలరని తెలుస్తున్నది.

నాగజాతివారు ఈ దేశంలో వుండడానికి అనుమతించే అవకాశం గలదని, ఇక్కడ హోంశాఖ ప్రతినిధి ఒకరు నిన్న రాత్రి చెప్పారు.

సామూహిక హక్కుల అంతర్జాతీయ కమిటీ డైరక్టర్ డాక్టర్ పాటర్సన్, ఇక్కడి ఒక న్యాయవాది ఈ నలుగురు సభ్యులతో మూడుగంటలపాటు సంభాషణలు జరిపినట్టు చెప్పారు.

కాశ్మీర్‌లో కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ సభ్యుల పర్యటన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 10 — వివిధ రాష్ట్రాలకు చెందిన 16 మంది కాంగ్రెసు పార్లమెంటు సభ్యుల బృందం కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ కార్యదర్శి శ్రీ రఘునాథ్ సింగ్ నాయకత్వాన తొమ్మిదిరోజులపాటు పర్యటించడానికి నేటి రాత్రి జమ్మూ-కాశ్మీర్ వెడుతున్నారు.

ఈ ప్రతినిధివర్గం జమ్ము, కాశ్మీర్ రాష్ట్రంలోని కొత్త అభివృద్ధి పథకాలను పరిశీలిస్తుందని. యుద్ధ విరమణ రేఖ సమీపంలోని ప్రాంతాలను కూడా సందర్శిస్తుందని శ్రీ రఘునాథ్‌సింగ్ చెప్పారు.

ఈ ప్రతినిధివర్గం రేపు ఉదయం పఠాన్‌చేరుకొంటుంది. వీరు సెప్టెంబర్ 12 వ తేదీన కోల్డార్ గమలను సందర్శిస్తారు. తర్వాత పూంచ్, నౌషేరా, మిర్, బనిహాల్ ప్రాంతాలు పర్యటించి ఈనెల 15 వ తేదీ నాటికి శ్రీనగర్ వస్తారు.

ఈ ప్రతినిధివర్గం కాశ్మీర్ ప్రధాని బక్షి ముహమ్మద్, తదితర రాష్ట్ర మంత్రులతో చర్చలు జరుపుతారు. వీరు సెప్టెంబర్ 19 వ తేదీన తిరిగి ఢిల్లీ వస్తారు.

ఉత్తర భారతంలో మిడుతల దండ్లు నిర్మూలన

కార్యక్రమాలు జయప్రదంగా ముగింపు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 11— రాజస్థాన్, పంజాబ్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, ఢిల్లీ (కేంద్రపాలిత) రాష్ట్రాలలోని మొత్తం 10,270 గ్రామాలలో నిర్వహించిన మిడుతల దండు నిర్మూలన కార్యక్రమాలు విజయవంతంగా ముగిసినవనితెలియవచ్చింది.

మిడుతల దండ్లు మొదటి, రెండవ దశలో గుడ్లు పెట్టకుండా నిరోధించే చర్యలు రాజస్థాన్, పంజాబ్‌లలో ఇంకా కొనసాగుతున్నాయి.

రాజస్థాన్‌లోని బార్మెర్, జోధపూర్, నాగౌర్ జిల్లాలలో మిడుతల దండ్లను పూర్తిగా నిరోధించారు.

రాజస్థాన్, పంజాబ్, రాష్ట్రాలలో మిడుతల దండ్లు సంతానోత్పత్తి సంభవించవచ్చునని అధికార ప్రకటన ద్వారా తెలుస్తున్నది పశ్చిమ దిశనుంచి మిడుతల దండ్లు రాగలవని కూడా భావిస్తున్నారు.

బ్రహ్మపుత్ర నీటిమట్టం తగ్గుదల

గౌహతి, సెప్టెంబర్ 11—గౌహతివద్ద బ్రహ్మపుత్రనది నీటిమట్టం గడచిన 24 గంటల లోపల మరి మూడు అంగుళాలు తగ్గింది. నేడు ఆ నది నీటిమట్టం 160.85 అడుగులు వున్నది. ఆ నది ప్రమాద మట్టం 160 అడుగులు.

న్యూఢిల్లీ, సెప్టెంబరు 11—దేశంలో ఆర్థికాభివృద్ధి ఎక్కువగా తయారు చేయడానికిగల విధానాలను రూపొందించాలని భారత చార్టర్డ్ అకౌంటెంట్స్ సంస్థకు కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ విశ్వానందకనుంగో నిన్న ఇక్కడ విజ్ఞప్తి చేశారు.

గ్రామీణ ప్రాంతాలలో ఉన్నత విద్యాసంస్థలు

శ్రీ రామకృష్ణ మిషన్ విద్యాలయ స్నాతకోపన్యాసంలో శ్రీ శ్రీమాలి సూచన

కోయంబత్తూర్, సెప్టెంబర్ 11

విద్యా బోధనను సంఘసేవగా భావించాలని, ఉపాధ్యాయులు కృత నిశ్చయంతో సేవాతత్పరతతో పని చేయాలని కేంద్ర విద్యా మంత్రి డాక్టర్ కె. ఎల్. శ్రీమాలి నేడిక్కడ ఉద్ఘాటించారు.

శ్రీరామకృష్ణ మిషన్ విద్యాలయానికి చెందిన గ్రామీణ పాఠశాలలో తృతీయ స్నాతకోపన్యాసమిస్తూ ఉపాధ్యాయులను ఇతర వృత్తుల వారికంటె తక్కువగా పరిగణించరాదని ఆయన అన్నారు.

ఈ స్నాతకోత్సవంలో 126 మంది విద్యార్థులు డిప్లొమాలు తీసుకొన్నారు.

డాక్టర్ శ్రీ మాలి మాట్లాడుతూ యూనివర్శిటీలు, సాంకేతిక సంస్థలువంటి ఉన్నత విద్యాసంస్థలు పెద్ద నగరాలలో వుంటాయని. గ్రామీణ ప్రాంతాలలో యువకులు ఉన్నత విద్య గరపడానికి తమ గ్రామాలను విడవక తప్పదని అన్నారు.

కొన్ని సందర్భాలలో పట్టణ వాతావరణంలో గ్రామీణ యువకుల మేధస్సు పెరగవని ఆయన అన్నారు. కాబట్టి గ్రామీణ యువకులందరకు వినియోగపడే విధంగా గ్రామ ప్రాంతాలలో ఉన్నత విద్యా సంస్థలను నెలకొల్పాలని ఆయన సూచించారు.

ఉన్నత విద్యకోసం ఒకసారి గ్రామాల నుంచి పట్టణాలు వెళ్ళిన యువకులు గ్రామాలకు తిరిగి వెళ్ళే విషయాన్ని గురించి ఆలోచించరని ఆయన అన్నారు.

గ్రామీణ సంస్థలలో విద్య నార్జించే విద్యార్థులు తిరిగి తమ స్వగ్రామాలకు వెళ్ళి తమ తోటి ప్రజల ఆర్థిక ప్రమాణాలను పెంచడానికి తోడ్పడతారన్న ఆశాభావాన్ని మంత్రి వెలిబుచ్చారు.

దేశం మొత్తంమీద 14 గ్రామీణ విద్యాలయాలు వున్నవని ఈ సంస్థలలో విద్య నార్జించిన వారు తమ విజ్ఞానాన్ని తమ గ్రామాల అభివృద్ధికి వినియోగించాలని డాక్టర్ శ్రీమాలి ఉద్ఘాటించారు.

గ్రామీణ ప్రాంతాలలో పారిశుద్ధ్యం, విద్య, వ్యవసాయ రంగాలలో అభివృద్ధికి విద్యార్థులు తోడ్పడవలెనని ఆయన ఉద్బోధించారు.

దేశవ్యాప్తంగా విద్యాభివృద్ధి

తగు చర్యలు తీసికోవాలని డాక్టర్ కబీర్ ఉద్బోధ

మద్రాసు, సెప్టెంబర్ 11—దేశవ్యాప్తంగా విద్యాభివృద్ధికి సమర్థవంతమైన చర్యలు తీసికోవాలని. ముఖ్యంగా ముస్లిం స్త్రీలలో విద్యావ్యాప్తికి కృషిచేయాలని కేంద్ర రాష్ట్రీయ విజ్ఞానం, సాంస్కృతిక వ్యవహారాల మంత్రి శ్రీ హుమయూన్ కబీర్ మొన్న ఇక్కడ ఉద్ఘాటించారు.

ఇక్కడ మలబార్ ముస్లిం అసోసియేషన్ కొత్త హాస్టలు భవనానికి ఆయన లాంఛన ప్రాయంగా ప్రారంభోత్సవంచేస్తూ, అందరూ విద్యను నేర్చుకోవడమన్నది ఇస్లాం మత సిద్ధాంతాలలో ఒకటని, ప్రపంచమంతటా దానికి అంగీకరించారని, కాని కొంతమంది ముస్లింలు మాత్రమే విద్యా ప్రాధాన్యతను గుర్తించారని శ్రీ కబీర్ అన్నారు.

వ్యవసాయకంగానైన, పారిశ్రామికంగానైన అభివృద్ధి సాధించడానికి ప్రజలకు విద్య అత్యావశ్యకమని కేంద్ర మంత్రి చెప్పారు.

భారత ప్రభుత్వం విద్యారంగానికి కోట్ల రూపాయలు ఖర్చుపెడుతున్నదని, అన్ని వర్గాలవారు, ముఖ్యంగా ముస్లిం స్త్రీలు ఈ సౌకర్యాలు వినియోగించుకోవాలని ఆయన కోరారు.

మత విభేదం లేకుండా ఆర్థికంగా వెనుకబడినవారికి విద్య, తదితర సౌకర్యాలు కలిగించడానికి మలబార్ ముస్లిం అసోసియేషన్ చేస్తున్న కృషిని ఆయన అభినందించారు. విద్యార్థులకు ఉపకార వేతనాలను ఏర్పాటు చేయడానికై సంఘానికి శ్రీ కబీర్ 2500 రూపాయలు విరాళంగా ఇచ్చారు.

ఈ సభకు అధ్యక్షత వహించిన రాష్ట్ర విద్యామంత్రి శ్రీ ఎం. భక్తవత్సలం మాట్లాడుతూ, జాతీయ దృక్పథాన్ని అలవరచుకొనడానికి, భాషా, కుల మత తత్వాలను విస్మరించాలని అన్నారు.

ఇండియాకు జపాన్ సౌభాగ్య సందేశం

వ్యవసాయ ప్రదర్శన క్షేత్రాన్ని ప్రారంభిస్తూ మట్సూదైరా వివరణ

సంబల్పూరు, సెప్టెంబర్ 10—ఇండియాలో జపాన్ రాయబారి శ్రీ కోటోమట్సూదైరా అనేచోట ఏర్పాటుచేసిన జపనీస్ వ్యవసాయ ప్రదర్శన క్షేత్రానికి నేడు ప్రారంభోత్సవం చేశారు.

దేశంలో పరి పండించే ప్రాంతాలలో ఏర్పాటు చేయనున్న నాలుగు వ్యవసాయ క్షేత్రాలలో ఇదొకటి.

ఈ కేంద్రాల

'పంచాయతీల పరిపాలన అధ్వాన్నంగా వున్నది'

అయితే, పరిషత్తులు, సమితుల నిర్వహణ సంతృప్తికరమని మంత్రి చెన్నారెడ్డి ప్రకటన

రాష్ట్రంలో పంచాయతీ మంత్రిత్వ ఏర్పాటుకు ప్రభుత్వ నిర్ణయం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, సెప్టెంబర్ 10—

రాష్ట్రంలో గ్రామ పంచాయతీల పరిపాలన చాలా అధ్వాన్నంగా వున్నదని ప్రజారోగ్య శాఖామంత్రి డాక్టర్ చెన్నారెడ్డి నేడు విమర్శించారు.

అయితే జిల్లా పరిషత్తులు, పంచాయతీ సమితులు, సక్రమంగానే నిర్వహింపబడుతున్నవని ఆయన అన్నారు.

హైదరాబాద్ సమీపంలోని శివరాంపల్లి వద్ద పంచాయతీరాజ్ శిక్షణా కేంద్రాన్ని శ్రీ చెన్నారెడ్డి ప్రారంభోత్సవంచేస్తూ, సవర్తంగా పనిచేసే పంచాయితీలను ప్రేక్షకుడ్ లెక్కపెట్టవచ్చు నన్నారు.

ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో 16 వేల గ్రామ పంచాయతీలు వున్నాయని, మిగిలిన వాటికి రెండు మూడేండ్లవరకు ఎన్నికలు జరుగబోవని ఆయన చెప్పారు.

ఈ లోగా వున్న పంచాయతీలు చైతన్యవంతం కావాలని, అలా కానిపక్షంలో పంచాయతీ రాజ్య వ్యవస్థనుగురించి పునరాలోచించవలసివస్తుందని ఆయన హెచ్చరించారు.

పంచాయతీ ఎన్నికలలో లంచాలు, సారాయి, కులతత్వాలు ప్రభావం బాగా అలవి పోతున్నదని, ఇది చాలా అనర్థదాయకమని ఆయన పేర్కొన్నారు. వీటిని నిర్మూలించే విషయంలో కాంగ్రెస్ సంస్థ దెబ్బతిన్నప్పటికి పరవాలేదని ఆయన అన్నారు.

ప్రస్తుతం పంచాయతీ రాజ్య వ్యవస్థలో లక్షన్నర మంది ఎన్నికైన ప్రజా ప్రతినిధులు వున్నారని వారు రాష్ట్రంలో నూతన వికాసాన్ని, చైతన్యాన్ని, ఉద్భవింప జేయాలని మానసిక విప్లవాన్ని తీసుకొని రావాలని ఆయన ఉద్బోధించారు.

పంచాయతీ మండలి ఏర్పాటు

పంచాయతీ రాజ్య వ్యవస్థ పటిష్ఠంగా పని చేయడానికి రాష్ట్ర స్థాయిలో "పంచాయతీల మండలి"ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించినదని ఆయన చెప్పారు. మండలిలో పంచాయతీ ప్రతినిధులకు, ఆ వ్యవస్థలో అనుభవం వున్నవారికి స్థానం వుంటుందని ఆయన వివరించారు.

(ఇది అనధికార సంస్థని, దీని కార్యదర్శిగా శ్రీ చుండి జగన్నాథం గారని తెలుస్తున్నది. ఈ మండలి పంచాయతీ రాజ్ శిక్షణా కేంద్రాలను ఏర్పాటు చేస్తుంది. ఒక మాస పత్రికనుకూడా నడుపుతుంది.)

శివరాంపల్లి కేంద్రాన్ని సర్వోదయ మండలి వారు నిర్వహిస్తున్నారు. అక్కడ మరో రెండు కేంద్రాలు కూడా ఏర్పాటు చేయబడినవి.

మంత్రి చెన్నారెడ్డి తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ, పోను పోను జిల్లాకు ఒక్కొక్కటి చొప్పున ఈ శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఉద్దేశించినదన అన్నారు.

సభకు అధ్యక్షత వహించిన పాటిబోయిన అధ్యక్షుడు శ్రీ పి. తిమ్మారెడ్డి ప్రసంగిస్తూ ఆశయాలు బ్రహ్మాండంగా వున్నా, ఆచరణ అధ్వాన్నంగా వుందన్నారు.

ఇది పంచాయతీ రాజ్యమా లేక ఎన్నికల రాజ్యమా అని ఆశ్చర్యం కలుగుతున్నదని, పంచాయతీ ఎన్నికలలో జరిగే ఖర్చును చూస్తే, ఇది ఎన్నికల రాజ్యమే ననిపిస్తున్నదని ఆయన అన్నారు.

ఓటు విలువ 28 వేలు

ఇందుకు ఆయన ఒక ఉదాహరణ చెబుతూ కర్నూలులోని ఒక సమితి ఎన్నికకు పోటీచేసిన రెండు ముఠాలు రెండు లక్షల రూపాయలను ఖర్చు పెట్టినవని, పైగా ఒక్క ఓటుకోసం 28 వేల రూపాయలను చెల్చించారని తెలియజేశారు.

ప్రభుత్వం చేస్తున్న చట్టాలవల్ల ప్రజలకు కొత్త సమస్యలు ఉత్పన్నమవుతున్నవని, ఉద్యోగులు ప్రజలను సరియైన దారిలో నడిపించలేకుండా వున్నారని ఆయన అన్నారు.

ఈ శిక్షణ కేంద్రంలో 40 మంది (సంఘం యతీ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు మొదలైనవారు) ఒక వారం రోజుల పాటు శిక్షణ పొందుతారు.

లోకసభలో డిప్యూటీ చీఫ్‌విప్

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 10— లోకసభలో కాంగ్రెస్‌పార్టీ డిప్యూటీ చీఫ్‌విప్‌గా శ్రీ ఎస్. ఆర్. రాజేసు, రాజ్యసభలో డిప్యూటీ చీఫ్‌విప్‌గా శ్రీ ఆర్. ఎస్. దూగార్‌ను పార్టీ నాయకుడు శ్రీ నెహ్రూ తిరిగి నామినేటీ చేశారు.

లోకసభలో పార్టీ రెండవ డిప్యూటీ చీఫ్‌విప్‌గా శ్రీ రామేశ్వరిసాహూ నియమితులైనారు.

70 రోజులుగా సమ్మె చేస్తున్న 214 మంది కాటన్ మిల్స్ కార్మికులు సెప్టెంబర్ 9వ తేదీన తమ సమ్మెను ఉపసంహరించుకొన్నారని కోలంబో వార్త.

విజయవాడ చెయిర్మన్ ఎన్నిక

కాంగ్రెస్ అభ్యర్థి నిర్ణయానికై త్వరలో పి. సీ. సీ. అధ్యక్షుని రాక సంభవం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, సెప్టెంబర్ 10—విజయవాడ మునిసిపల్ చెయిర్మన్ ఎన్నిక సెప్టెంబర్ 22 వ తేదీ ఉదయం 11 గంటలకు జరుగుతుంది.

ఈమేరకు సబ్ కలెక్టర్ శ్రీ ఎస్. వి. గిరి కొత్తగా ఎన్నికైన కౌన్సిలర్లకు నోటీసులు జారీచేశారు.

కొత్త కౌన్సిలర్‌లలో 18 మంది కాంగ్రెస్ వారు, పదహారుగురు సమితి అభ్యర్థులు, ఒకరు ఇండిపెండెంట్.

చెయిర్మన్ ఎన్నికకు కాంగ్రెస్ అభ్యర్థిని నిర్ణయించే నిమిత్తం త్వరలో పి.సి.సి. అధ్యక్షుడు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్యగారు ఇక్కడికి రానున్నట్టు తెలుస్తున్నది.

చెయిర్మన్ ఎన్నికకు శ్రీ ఎస్. ఎమ్. ఏ. ఖుద్దూస్ అభ్యర్థిత్వాన్ని కాంగ్రెస్ కౌన్సిలర్‌లలో అత్యధిక సంఖ్యాకులు బలపరుస్తున్నట్టు కాంగ్రెస్ వర్గాలద్వారా తెలియవచ్చింది.



హైదరాబాదులో సింథటిక్ ఔషధాల కర్మాగారం కార్యాలయ భవనానికి ఈ నెల 9 వ తేదీన శంకుస్థాపనోత్సవం జరిపిన కేంద్ర మంత్రి శ్రీ కె. సి. రెడ్డి

"సంపూర్ణమైన నిరాయుధీకరణే సర్వోదయ లక్ష్యం"

డాక్టర్ ప్రసాద్ వివరణ

వారణాసి, సెప్టెంబర్ 10— అణ్వస్త్ర పరీక్షల నిలుపుదలకు సర్వోదయ వాదులు ప్రారంభిస్తున్న ఉద్యమం, అణ్వస్త్రాల ఉత్పత్తిపై నిషేధాన్ని సాధించడంలో మొదటి మెట్టు మాత్రమేనని డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ నేడు చెప్పారు.

మన స్వాతంత్ర్యోద్యమంలోని అహింసా సిద్ధాంతంపట్ల ఆసక్తివున్న వారిపైనైనా ఈ ఉద్యమం ప్రభావం పడగలదని మనం ఆశించుదామని ఆయన అన్నారు.

దేశ వ్యాప్తంగా రేపటి నుంచి ప్రారంభం కానున్న "సర్వోదయం పర్వం" సందర్భంలో డాక్టర్ ప్రసాద్ ఒక సందేశాన్ని పంపిస్తూ సర్వోదయ వాదులు ప్రారంభించిన కార్యక్రమం ఈ దేశంలో కొందరికి హాస్యాస్పదంగా వుండవచ్చునని, మొదట చిన్న చిన్నగా కార్యక్రమం ప్రారంభమైతేనే గాని, పెద్ద పనులెప్పుడు సాధింపబడలేవని అన్నారు.

"భారీవర్షం రాష్ట్రానికి చాలా మేలు చేసింది"

క్షామ ప్రమాదం తొలగిపోయిందని ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి వివరణ

కోయంబత్తూర్, సెప్టెంబర్ 10— ఇటీవల కురిసిన అధికవర్షాలవల్ల ఆంధ్రప్రదేశ్‌కు క్షామ ప్రమాదం తొలగిపోయిందని ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి నేడిక్కడ అన్నారు.

అలస్యమైనప్పటికీ, ఈ వర్షాల వల్ల వ్యవసాయదారులకు చాలా ప్రయోజనం కలిగిందని ఆయన అన్నారు.

వార్షిక నౌకాదిన్యాసాలలో పాల్గొనే నిమిత్తం కొచిన్ చెరుతూ ఆయన నేడిక్కడ కొంచెం సేపు ఆగినప్పుడు పి. టి. ఐ. విలేకరితో ప్రసంగిస్తూ ఈ నెల 23వ తేదీన తిరుపతిలో జరుగనున్న అఖిలభారత యువజన కాంగ్రెస్ మహా సభలలో మద్రాసు, మైసూర్ ముఖ్యమంత్రులుకూడా పాల్గొననున్నారని, ఆ సభలకు శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి ప్రారంభోత్సవం చేస్తారని చెప్పారు.

ఈ సందర్భాన్ని పురస్కరించుకొని పరస్పర ప్రయోజనాలుగల సమస్యలపై ముఖ్యమంత్రులు చర్చలు జరపుకొనవచ్చునని శ్రీ సంజీవరెడ్డి వెల్లడించారు.

శ్రీ కృష్ణమీనన్

శ్రీనగర్, సెప్టెంబరు 11— ఇండియా రక్షణమంత్రి శ్రీ కృష్ణమీనన్ కాశ్మీర్‌లో పర్యటించడానికి రేపు ఇక్కడకు వస్తారు.

ఇతర కార్యక్రమాలతోపాటు ఆయన కాశ్మీర్ ప్రధాని బక్షీ ఘులాం మహమ్మద్‌తో సరిహద్దు పరిస్థితిగురించి చర్చిస్తారని అనుకుంటున్నారు.

కాశ్మీర్ ఉత్సవాలలో ఒకభాగంగా డాల్ సరస్సులో రేపు జరగనున్న ఒక ఉత్సవానికి శ్రీ మీనన్ అధ్యక్షత వహిస్తారు.

మంత్రుల పర్యటనలు

హైదరాబాద్, సెప్టెంబర్ 11— ప్రణాళికా మంత్రి డాక్టర్ ఎమ్. చెన్నారెడ్డి ఈనెల 12 వ తేదీ రాత్రి హైదరాబాద్ నుంచి బయలుదేరి గద్వాల్, ముల్దాకల్, వాడ్, ఉత్తనూర్ గ్రామాలలో పర్యటించి 14 వ తేదీన హైదరాబాద్ చేరుకుంటారు.

డాక్టర్ చెన్నారెడ్డి తిరిగి 17 వ తేదీ మధ్యాహ్నం బయలుదేరి ఇబ్రహీంపట్నం వెడతారు. తిరిగి అదే రోజు సాయంకాలానికి ఆయన హైదరాబాద్ చేరుకుంటారు.

రాష్ట్ర న్యాయ, సమాచార శాఖా మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ఈ నెల 14 వ తేదీ రాత్రి బయలుదేరి సేవాగ్రామ్ వెడతారు. అక్కడ 15,16 తేదీలలో జరిగే ఛాదీ, గ్రామోద్యోగ బోర్డు 30 వ సమావేశంలో పాల్గొని, తిరిగి 17 వ తేదీ సాయంకాలం హైదరాబాద్ చేరుకుంటారు.

ఆబాడి నగర్‌కు సమీపంలోవున్న నేరేడిపల్లి 500 మంది పనివారుగల రోలింగ్ మిల్లులో పనిచేస్తున్న సమ్మెను ప్రభుత్వం హామీని పురస్కరించుకొని విరమించినట్టు తెలుస్తున్నది.

తెనాలిలో మురికి పేటల నిర్మూలన పథకాలు

నిర్వహణకై 59 వేలు ఋణం మంజూరు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి

హైదరాబాద్, సెప్టెంబర్ 10—తెనాలి పట్టణంలో మురికి పేటల నిర్మూలన పథకాల నిర్వహణకై 59, 232 రూపాయల ఋణం మంజూరు చేయవలసిందిగా తెనాలి మున్సిపాలిటీ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది.

ఈ పథకాలను అనుసరించి తెనాలి మునిసిపాలిటీ నారాయణదేవ్ కాలనీలోని మురికి ప్రాంతాలలో నివసిస్తున్నవారికి గృహాలు నిర్మిస్తుంది. ఈ పథకాలకు 3,87,280 రూపాయల మొత్తం ఖర్చు కాగలదని అంచనా వేయబడింది.

ఈ గృహాల నిర్మాణానికి కావలసిన స్థలాన్ని మునిసిపాలిటీ సేకరించింది.

రాష్ట్రంలోని మరి ఏడు మునిసిపాలిటీలు కూడా తమ పట్టణాలలో ఆ యా సౌకర్యాల విస్తరణకై ఋణసహాయం చేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరాయి.

పార్వతీపురం మునిసిపాలిటీ 16.61 లక్షల రూపాయలు ఖర్చుకాగల నీటిసరఫరా పథకానికి 1.87 లక్షల ఋణం మంజూరు చేయవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది.

శ్రీకాకుళం మునిసిపాలిటీ పట్టణ మార్కెట్ అభివృద్ధికై 40 వేలరూపాయిల ఋణం కోరింది.

రామచంద్రపురం మునిసిపాలిటీ జనరల్ మార్కెట్ అభివృద్ధికై 30 వేలరూపాయిల్ ఋణ సహాయం కోరింది.

నర్సాపురం మునిసిపాలిటీ పట్టణ మార్కెట్‌లో 'స్టాల్స్' నిర్మాణానికై 50 వేల రూపాయల ఋణం అభ్యర్థించింది.

మహబూబ్‌నగర్ మునిసిపాలిటీ కసాయి శాలల నిర్మాణానికై 15 వేల రూపాయల ఋణాన్ని కోరింది.

బొబ్బిలి మునిసిపాలిటీ మార్కెట్ నిర్మాణానికి 75 వేల రూపాయల ఋణం మంజూరు చేయవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

హైదరాబాద్, సెప్టెంబర్ 11—ప్రజారోగ్యశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ ఎ. రామమోహనరావు ఈ నెల 10 వ తేదీ నుంచి 14 వ తేదీ వరకు మహబూబ్ నగర్ జిల్లాలోని లింగారెడ్డి గూడా, హైదరాబాద్ జిల్లాలోని గౌరవల్లి, సురవారం గ్రామాలలో పర్యటిస్తారు. ఈ నెల 19 వ తేదీన ఆయన విజయవాడ వచ్చి, అక్కడ నుంచి నూజివీడు వెళ్ళి 22 వ తేదీన హైదరాబాద్ చేరుకుంటారు. తిరిగి ఈ నెల 27 వ తేదీన ఆయన తిరుపతి వెళ్ళి, అక్టోబర్ 10వ తేదీ నాటికి హైదరాబాద్ వస్తారు.

'కొత్త వైద్యకళాశాలలలో విద్యా ప్రమాణం పెరగాలి'

ఇందుకు ప్రభుత్వం తగు సహాయం చేస్తుందని ఆరోగ్య శాఖామంత్రి వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, సెప్టెంబర్ 10—

రాష్ట్రంలో కొత్తగా ప్రారంభించిన వైద్యకళాశాలలలో విద్యా ప్రమాణాలను పెంచడానికి ఇంకా ఎంతో కృషిచేయవలసి వుందని ఆరోగ్యశాఖామంత్రి శ్రీ ఎస్. ఆర్. వై. శివరామ ప్రసాద్ నేడిక్కడ చెప్పారు.

మూడు రోజులపాటు ఇక్కడ జరిగిన వైద్య విద్యావిస్తృతి సంఘం 11 వ సమావేశానికి శ్రీ శివరామప్రసాద్ ప్రారంభోత్సవంచేస్తూ, కొత్త కళాశాలలకు యోగ్యులైన అధ్యాపకులను, ఆధునిక భవనాలను సమకూర్చే సమస్యను గురించి ప్రభుత్వం శ్రద్ధగా పరిశీలిస్తున్నదని అన్నారు. అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తగిన చేతనయిన సహాయాన్ని చేయగలదని ఆయన హామీ నిచ్చారు.

వైద్య కళాశాల ప్రిన్సిపాల్స్, ఆసుపత్రుల సూపరింటెండెంట్‌లు తమ సిద్ధాంతి, విద్యార్థుల నైతిక ప్రమాణాన్ని పెంచే విషయంలో వ్యక్తిలో చెట్టుకొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

వైద్య విద్యార్థులు సామూహికంగా, పరిమిత ప్రజా సంబంధాలను పెంపొందించుకొనాలని ఆయన ఉద్బోధించారు.

వైద్య విద్యావిస్తృతి సంఘం ప్రజలకు, వైద్యులకు మధ్య దీర్ఘకాల ఉద్రిక్తతను రూపుగొంటడానికి అవసరమైన చర్యలను పరిశీలించాలని ఆయన సూచించారు.

రాష్ట్రంలోని మూడు యూనివర్సిటీల మధ్య పోస్ట్ గ్రాడ్యుయేట్ మెడికల్ కోర్సుల నిర్వహణ సమస్యలపై సమగ్ర పరిశీలన జరుగాలని ఆయన సూచించారు.

హైదరాబాద్‌లో వున్న వివిధ సౌకర్యాలతో ఇక్కడ పోస్ట్ గ్రాడ్యుయేట్ వైద్య విద్యా కేంద్రాలను ఏర్పాటు చేయాలని హెల్త్ సర్వే ప్లానింగ్ కమిటీ నిర్ణయించిందని ఆయన అన్నారు.

వీలయినంత మంది పోస్ట్ గ్రాడ్యుయేట్లకు ఉత్తమ శిక్షణ నిర్వహణకై ఒక పథకాన్ని రూపొందించాలని, హైదరాబాద్‌లో పోస్టుగ్రాడ్యుయేట్ వైద్య కేంద్రం అభివృద్ధిని ప్రభుత్వం చేపట్టగలదని ఆయన చెప్పారు.

అంతకు ముందు వైద్యశాఖ డైరెక్టర్ మేజర్ కె. ఎస్. రావు మంత్రికి స్వాగతం చెబుతూ ప్రస్తుతం వున్న వైద్య కళాశాలలో సౌకర్యాలను విస్తృతం చేయడానికి వైద్య విద్యావిస్తృతిసంఘం 1957లో సిఫారసు చేసిందన్నారు.

ఉస్మానియా వైద్యకళాశాల ప్రిన్సిపాల్ శ్రీ వలపతి నాయుడు మరియు సమస్యలపై సభ్యులు మాట్లాడినారు.

సి. పి. డబ్ల్యు. డి. ఉద్యోగుల వేతనాలు

సవరిస్తూ ప్రభుత్వ ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 10—కేంద్ర ప్రభుత్వ పబ్లిక్ వర్క్సుశాఖలో పని చేస్తున్న ప్లానులు తయారు చేసే ఉద్యోగుల (ఆర్కిటెక్ట్స్) వేతనాలు సవరిస్తూ కేంద్ర గృహనిర్మాణ మంత్రిత్వశాఖ ఒక ప్రకటన చేసింది.

ఈ కొత్త స్కేళ్ల ప్రకారం "చీఫ్ ఆర్కిటెక్ట్స్, టౌన్ ప్లానర్"లకు వేతనం రెండు వేల రూపాయలు అవుతుంది.

ఈ కొత్త స్కేళ్లు ఏప్రిల్ ఒకటవ తేదీ నుంచి అమలులోకి వస్తాయి.

ఆడియు ఉత్పత్తి అభివృద్ధి సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీ హెచ్. డి. పురీ సెప్టెంబర్ 10 వ తేదీన మాట్లాడుతూ, ఒక కోటి రూపాయల ఖర్చుతో అహమ్మదాబాద్, కలకత్తాలలో ఉండు ఆధిక భారత పరిశ్రమల నిర్వహణ శిక్షణ సంస్థలను నెలకొల్పనున్నట్టు తెలియజేశారని లాఫియానా వార్త.

కామన్వెల్త్ ప్రధానుల సభ

ప్రారంభ సమావేశం విశేషాలు

లండన్, సెప్టెంబర్, 10— కామన్వెల్త్ ప్రధానుల సభ ఇండియా కాలమానం ప్రకారం నేటి మధ్యాహ్నం 3-30 గంటలకు ఇక్కడ ప్రారంభమైనది.

బ్రిటిష్ ప్రధాని మాక్మిలన్ అధ్యక్షత వహించారు.

ఆయన స్వాగతోపన్యాసం పిమ్మట ప్రధానులు మినహా మిగిలిన ప్రతినిధులలో చాలా మంది సభాస్థలి నుంచి వెళ్ళిపోయారు.

బ్రిటిష్ మంత్రులు శ్రీ బట్లర్, శ్రీ హీత్ తమ ఆఫీసులకు వెళ్ళిపోయారు. ఆ తరువాత సమావేశానికి వచ్చిన హైకమిషనర్లు, ఆర్థిక మంత్రులు కూడా వెళ్ళిపోయారు.

టాంగనీకా, ఉగాండాల సభ్యత్వానికి ఆమోదం

అక్టోబర్ తొమ్మిదవ తేదీన స్వతంత్రం కానున్న ఉగాండాను, డిసెంబర్‌లో రిపబ్లిక్ కానున్న టాంగనీకాను కామన్‌వెల్త్‌లో సభ్య రాజ్యాలుగా చేర్చుకొనడానికి ప్రధానులు నేటి ఉదయం ఆమోదించారు.

ప్రధానుల ఆగమనం

నైజీరియా ప్రధాని సర్ అబూ బాకర్ బకీనా అందరికంటె ముందు సమావేశం జరుగుతున్న మారల్ బరో హౌస్‌కువచ్చారు.

సమావేశం జరిగే హాలులో ప్రధానులు, రిపబ్లిక్‌ల అధ్యక్షులు పెద్ద గుండ్రని బల్లి చుట్టూ కూర్చున్నారు. బల్లకు ఒక వైపున మధ్యగా అధ్యక్ష స్థానంలో శ్రీ మాక్మిలన్ కూర్చున్నారు.

ఈ సమావేశం జరుగుతున్న బల్లచుట్టూ 95 మంది కూర్చొనవచ్చు.

నైజీరియా ప్రధాని తరువాత సమావేశానికి రొడీషియా సమాఖ్య ప్రధాని సర్ రాయ్ వెలెన్‌స్కీ వచ్చారు. ఈ సమాఖ్యకు కామన్‌వెల్త్‌లో సభ్యత్వం లేదుగాని ప్రత్యేక ఆహ్వానంపై దీని ప్రధాని సమావేశంలో పాల్గొంటారు.

సమావేశానికి అందరికంటె ఆఖరున వచ్చినవారు ఆస్ట్రేలియా ప్రధాని శ్రీ రాబర్ట్ మెంజిస్.

మూడు గంటలకు కొంచెం ముందుగా ప్రధాని మాక్మిలన్ చిరునవ్వుతో, ఫొటోగ్రాఫర్లవైపు చేతులు ఆడిస్తూ వచ్చాడు.

మన, నైజీరియా ప్రతినిధులు సంప్రదాయ సిద్ధమైన తమ రంగు రంగుల దుస్తులతోవచ్చి సమావేశానికి శోభ కల్పించారు.

ప్రధాని నెహ్రూ చిన్నటురంగు అర్కమును, గాంధీటోపీనిధరించి వచ్చారు.

నల్లటి దుస్తులుధరించి ప్రెసిడెంట్ అర్చిబిషప్ మెకారియోస్ వచ్చారు.

ఈ సమావేశంలో మొత్తం 14 స్వతంత్ర దేశాలు, తొమ్మిది అస్వతంత్ర దేశాలు పాల్గొంటున్నవి.

సెప్టెంబర్ 19 వ తేదీన సమావేశం ముగియాలన్న లక్ష్యంతోనే ప్రధానులు కృషి చేయాలని నేటి సమావేశంలో అంగీకరించబడింది. ఆ రోజున ఒక సంయుక్త ప్రకటన వెలువడుతుంది.

మద్యనిషేధం అమలు

రాష్ట్రాలకు రాగల నష్టంలో కేంద్రం సగం భరిస్తుందట

పాట్నా, సెప్టెంబర్ 11— ఎక్సయిజ్ శాఖ ఉప మంత్రి శ్రీ మంగారిలాల్ నిన్న బీహార్ అసెంబ్లీలో ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ, రాష్ట్రంలో మద్య నిషేధాన్ని పూర్తిగా అమలు పరచిన పక్షంలో రాష్ట్ర ప్రభుత్వానికి రాగల నష్టంలో సగం భాగాన్ని కేంద్ర ప్రభుత్వం భరించగలదని స్థానింగ్ కమిషన్‌నుంచి తనకు ఇటీవల వర్తమానం చేరిందని తెలియజేశారు.

బీహారు రాష్ట్ర మంతట మద్యనిషేధాన్ని ప్రవేశపెట్టే స్కీము ప్రభుత్వ పరిశీలనలో వున్నదని ఆయన అన్నారు.

కృష్ణాజిల్లా జనసంఘ సమితి

బందరు, సెప్టెంబరు 11 — కృష్ణాజిల్లా జనసంఘ సమితి ఎన్నికల కార్యక్రమం వచ్చే ఆదివారం విజయవాడలో శ్రీ గోపాలరావు ఠాకూర్‌గారి అధ్యక్షతను వచ్చిగొన్న వారి సమక్షం (బ్రాహ్మణ వీధి, కొత్తగుర్రపు వద్ద) లో జరుగునని ఎన్నికల అధికారి శ్రీ కె. కృష్ణమోహనరావు తెలియజేస్తున్నారు.

'వంశధార ప్రాజెక్టుపై చీఫ్ ఇంజనీర్ల నిర్ణయాలు అత్యంత సంతృప్తికరం'

—ఒరిస్సా అసెంబ్లీలో ముఖ్యమంత్రి ప్రకటన

భువనేశ్వర్, సెప్టెంబర్ 10 —

వంశధార ప్రాజెక్టు విషయమై సెప్టెంబర్ నాలుగవ తేదీన హైదరాబాద్‌లో జరిగిన సమావేశంలో ఆంధ్ర, ఒరిస్సా రాష్ట్రాల చీఫ్ ఇంజనీర్లు కొన్ని "తాత్కాలిక నిర్ణయాల"కు వచ్చారని ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ బిజయానంద పట్నాయక్ నేడు రాష్ట్ర అసెంబ్లీలో చెప్పారు.

ప్రతిపక్ష నాయకుడు శ్రీ ఆర్. ఎన్. సింగ్‌దేవ్ ప్రతిపాదించిన కాల్ అటెన్షన్ తీర్మానానికి శ్రీ పట్నాయక్ సమాధానమిస్తూ, ఈ నిర్ణయాలు చాలా సంతృప్తికరంగా వున్నవని, వంశధార ప్రాజెక్టు విషయంలో ఆంధ్ర చీఫ్ ఇంజనీర్లు మరికొన్ని వివరాలను తయారు జేసిన తర్వాత, వాటిని ఒరిస్సా ఇంజనీర్లు పరిశీలన జరిపిన తర్వాత ప్రాజెక్టు అమలుకు ఒరిస్సా ప్రభుత్వం లాంఛన ప్రాయంగా తన ఆమోదాన్ని తెలుపగలదని అన్నారు.

వంశధార ప్రాజెక్టు విషయంలో చీఫ్ ఇంజనీర్ల మధ్య నిర్ణయాలు 1951 ఒప్పందాన్ని పురస్కరించుకొని జరిగినవని ఆయన చెప్పారు.

ఈ ఒప్పందంవల్ల ఆంధ్రప్రదేశ్ గొట్టా అనే ప్రాంతంలో వంశధారనదిపై రిజర్వాయరును కట్టడానికి వీలు వున్నదని, దానివల్ల ఒరిస్సా భూభాగంలో 330 ఎకరాలు జలమయమవుతుందని ఆయన వివరించారు.

వంతెనతో కలసిన రిజర్వాయర్ నిర్మాణ విషయంలో సంయుక్త పరిశీలన జరపడానికి కూడా ఒప్పందరీత్యా అవకాశం కలిగినదని, ఈ దర్యాప్తువల్ల రిజర్వాయర్ నిర్మాణం ఆర్థికంగా ప్రయోజనకారి కాదని తేలినదని, అందువల్ల ఆ ప్రతిపాదనను విరమించుకొనడం జరిగిందని ఆయన అన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గొట్టవద్ద రిజర్వాయర్‌ను నిర్మించక, కేంద్ర జల విద్యుత్ కమిషన్ సూచనను పురస్కరించుకొని ఒరిస్సాలోని గుడారిపద్దర తమ పరిశీలన జరిపిందని, అయితే ఇక్కడ రిజర్వాయర్ నిర్మాణం వల్ల తమకు ఏమీ లాభం ఒనగూరబోనందున ఒరిస్సా దీనికి అంగీకరించలేదని ఆయన తెలియజేశారు.

ఆ తర్వాత సీరదివద్ద రిజర్వాయర్ నిర్మాణానికి ఆంధ్ర సంకల్పించినదని 1961 జులైలో జరిగిన సమావేశంలో ఒరిస్సా ప్రాంతంలో నీరు నిలువకుండా తగు చర్యలను చేసుకొనగలమన్న హామీపై నారాయణపద్దర రిజర్వాయర్ నిర్మాణానికి ఒరిస్సా అంగీకరించినదని ఆయన చెప్పారు.

జాతీయ సమైక్య సాధనకు కాశ్మీర్ ప్రజల శపథం

బక్షీ ఘులామ్ మహమ్మద్ ఉద్ఘాటన

శ్రీనగర్, సెప్టెంబర్ 10— జాతీయ సమైక్య లక్ష్యాన్ని పూర్తిగా విజయవంతం చేయడానికి కృషి చేయాలని కాశ్మీర్ ప్రజలు శపథం చేశారని ప్రధాని బక్షీఘులాం మహమ్మద్ నిన్న పహల్‌గామ్‌లో జరిగిన బహిరంగసభలో ఉపన్యసిస్తూ చెప్పారు.

సభలో ఆయనింకా ఇలా అన్నారు: "పాకిస్తాన్ దురాక్రమణదారులు కాశ్మీర్‌పై దాడి జరిపినప్పుడు, రాష్ట్ర, ప్రజలు తమ మాతృదేశ స్వాతంత్ర్య, గౌరవాలను పరిరక్షించుకొనే నిమిత్తం అయిష్టంతో పోరాడారు.

"నేటి యువతరం స్వీయ రక్తంతో "సమైక్య సాధన" అనే అజరామరమైన పురాణగ్రంథాన్ని రచించవలసి వున్నది. ఇది దేశ సరిహద్దులను కాపాడుకొనవలసిన పూర్తి బాధ్యత వహించడానికి ప్రజలను ఉత్తేజితం చేయగలదు.

"దేశంలో ఇతర ప్రాంతాలతోపాటుగా కాశ్మీర్ కూడ సత్వర పురోభివృద్ధి చెందుతున్నది. మహాత్మాగాంధి కలగన్న నవభారత నిర్మాణానికి జాతి సమైక్య కృషిలో భాగస్వాములు కావాలని కాశ్మీర్ ప్రజలు శపథం వహించారు."

బొకారో ఉక్కు ఫ్యాక్టరీ

బీహార్‌లో 46 వేల ఎకరాల భూమి సేకరణ

పాట్నా, సెప్టెంబర్ 10 — బీహార్ ముఖ్యమంత్రి పండిట్ వినోదానంద ఝా నేడు అసెంబ్లీలో ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ, బీహార్‌లోని బొకారో వద్ద నాలుగవ ఉక్కు కర్మాగారాన్ని స్థాపించే నిమిత్తం 46 వేల ఎకరాల భూమిని సేకరించడానికి రాష్ట్ర ప్రభుత్వం తగు చర్యలను తీసుకొన్నదని తెలియజేశారు.

నాలుగవ ఉక్కు కర్మాగారానికి కావలసిన భూమిని నిర్దిష్టమైన కాలం లోపలనే సేకరించడం సాధ్యంకాగలదని ఆయన అన్నారు.

డాక్టర్ గూడూరి వెంకటచలం

ప్లానింగ్ కమిషన్ ఉపసంఘంలో సభ్యుడుగా నియామకం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 10—ప్లానింగ్ కమిషన్‌లోని ప్రణాళిక, ప్రాజెక్టుల సంఘం ఒక వ్యవసాయ పరిశీలక బృందాన్ని నియమించింది.

ఎన్నికచేసిన వ్యవసాయ పథకాలపై ఈ బృందం ప్రాథమిక పరిశీలన జరుపుతుంది, మొదట ఆధునాతన వ్యవసాయ పరికరాలను ప్రవేశపెట్టడానికి సంబంధించిన సమస్యలను వీరు పరిశీలిస్తారు.

ఈ బృందంలో పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎ. పి. జైన్, డాక్టర్ అజ్జన్ సింగ్, ఆహార వ్యవసాయ మంత్రిత్వ శాఖలో డిప్యూటీ ఎగ్రికల్చరల్ ఎక్స్‌పాన్షన్ కమిషనర్ డాక్టర్ గూడూరి వెంకటచలం, శ్రీ బి. ఎం. లక్ష్మీపతి గార్లు సభ్యులుగా వున్నారు.

జానపద సాహిత్యం లిఖితప్రతుల సేకరణ

రేడియో సలహా సంఘం సిఫారసు

విజయవాడ, సెప్టెంబర్ 10—ఆకాశవాణిలో ప్రసారంచేసే నిమిత్తం జానపద గేయాలకు, నాటకాలకు, బృందగానాలకు సంబంధించిన పురాతన లిఖిత ప్రతులను సేకరించడాన్ని విస్తృతం చేయాలని విజయవాడ-హైదరాబాద్ ఆకాశవాణి కేంద్రాల సంయుక్త కార్యక్రమ సలహా సంఘం నేడిక్కడ సిఫారసు చేసింది.

జాతీయ సమైక్యం కార్యక్రమాల విషయంలో గ్రామాల అభిరుచిని దృష్టిలో నిడుకొని కార్యక్రమాలను ప్రసారం చేయడంలో తాజా పద్ధతులను అవలంబించాలని సంఘం సూచించింది.

జాతీయ సమైక్యానికి సంబంధించిన కార్యక

ధరలు

బులియన్ మార్కెట్

విజయవాడ, సెప్టెంబరు 11—

విజయవాడలో :

బంగారం పాట్లా (10 గ్రాములు)	125.50
.. మూసా	125.15
సవరన్	100.50
వెండి 1 కిలో గ్రాము	215.25
.. 10 గ్రాము	2.19
మద్రాసులో : బంగారం రెడీ	125.70
పార్వర్డ్	123.70
సవరన్	99.00
వెండి 1 కి 11 గ్రా	222.00
వెండి 10 గ్రా	2.25
కలకత్తాలో : వెండి రెడీ	217.31
వెండి పార్వర్డ్	217.00
సవరన్	99.75
బొంబాయిలో : బంగారం రెడీ	124.00
పార్వర్డ్	123.45
సవరన్	96.25
వెండి రెడీ	218.70
పార్వర్డ్	219.20

బొంబాయి మార్కెట్

ఆముదం	164.25
వేరుశనగ	244.50
ఆవిసెగింజలు	89.50
వత్తిగింజలు	104.00

కొబ్బరికాయలు (1000)

విజయవాడలో కొత్తవి	170.00
పాతవి	204.00
రాజమండ్రిలో కొత్తవి	150.00
పాతవి	176.00
అమలాపురంలో : కొత్తవి వెయ్యి	155.00
పండువి ..	178.00
పాలకొల్లులో	180.00

అంబాజీపేట కురిడీకాయ ధరలు

గండేరా (1000 కి)	273.00
గండేరా చిన్నకాయ	227.00
కటగటా ..	265.00

గోతామల ధరలు

గోతాములు 100 కి : డి.డబ్ల్యు.	133.50
ఫార్వర్డ్ సెప్టెంబర్	114.50
బారదపుములు 100 కి :	112.00

పశ్చిమ గోదావరిలో సమాచార కార్యక్రమాలు

నిర్వహణకై ప్రభుత్వంచే పథకం తయారీ

హైదరాబాద్, సెప్టెంబర్ 11—సాంద్ర వ్యవసాయ పథకం (ప్యాకేజి) అమలు జరుగుతున్న పశ్చిమ గోదావరి జిల్లాలో కమ్యూనికేషన్లు, సమాచార కార్యక్రమాలకై లక్ష రూపాయల ఖర్చుతో మూడు సంవత్సరాలపాటు నిర్వహించే ఒక పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టింది.

ఈ పథకానికి అయ్యే ఖర్చంతా "ఫోర్డు ఫౌండేషన్" సంస్థ భరిస్తుంది. ఈ నెలాఖరులోగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు.

వ్యవసాయశాఖ జాయింట్ డైరక్టర్ శ్రీ టి. వి. రెడ్డి "ఆంధ్రజ్యోతి" ప్రతినిధికి ఈ విషయాన్ని వెల్లడిస్తూ, ఈ కమ్యూనికేషన్లు, సమాచార కార్యక్రమాలు నిర్వహించే యంత్రాంగం, వ్యవసాయంలో ఆధునిక పద్ధతుల ననుసరించడంలో రైతులకు తగు విధంగా తోడ్పడుతుందని చెప్పారు. ప్యాకేజి పథకంవల్ల సాధించిన ఫలితాలను గురించి ఇతర ప్రాంతాలలో ప్రచారంచేసే కార్యక్రమాన్ని కూడా ఈ యంత్రాంగం నిర్వహిస్తుంది.

వ్యవసాయ శాఖలో సీనియర్ అధికారి ఈ యంత్రాంగం ముఖ్యాధికారిగా వుంటారు, ఆయన కార్యాలయం జిల్లా కేంద్రంలో వుంటుంది

"ఫోర్డు ఫౌండేషన్" సంస్థ నిపుణుడు శ్రీ జాన్సన్ ప్రస్తుతం ఏలూరులో వున్నారని, ఈ కమ్యూనికేషన్లు సమాచార కేంద్రానికి సంబంధించిన కార్యక్రమాన్ని ఆయన రూపొందిస్తున్నారని శ్రీ రెడ్డి వివరించారు.

నిర్మల్ వద్ద పారిశ్రామిక వాటిక

త్వరలో స్థాపించగలరట

హైదరాబాద్, సెప్టెంబర్ 11—ఆదిలాబాద్ జిల్లాలో నిర్మల్ వద్ద ఒక పారిశ్రామిక వాటిక, మహోల్ తాలూకాలోని దేహగాన్ వద్ద ఒక గ్రామీణ పారిశ్రామిక వాటికను నిర్మించనున్నట్లు తెలుస్తున్నది.

ఈ జిల్లాలో 69 చిన్న పారిశ్రామిక సహకార సంఘాలు నిర్వహించబడుతున్నవి. ఇవి పట్టు, కిమ్మరిచుట్టు, చెడురు పని, కుట్టుపని, కుండలు చేయడం, నేయడం, అట్టపెట్టెలు తయారుచేయడం, త్రాళ్లు పేనడం, అంబర్ చరఖా మున్నగు వృత్తులను నిర్వహిస్తాయి.

నిర్మల్ ఆకర్షవంతమైన అట్టపెట్టెలు తయారికి ప్రసిద్ధికెక్కిన కేంద్రం. ఇక్కడి కర్రబొమ్మల తయారీలో శిక్షణ ఇవ్వడానికై ఒక శిక్షణ కేంద్రం స్థాపించడానికి ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది.

అక్టోబర్ 22 వ తేదీన జె. గూడూరులో జరుగనున్నట్లు ప్రజాసోషలిస్టుపార్టీ జనరల్ కౌన్సిల్ సమావేశం నిమిత్తం అయిదవ తేదీకి వాయిదా పడింది.

ఉపాధ్యాయ దినోత్సవం-మరికొన్ని చోట్ల సభలు

కొత్తగూడెం, సెప్టెంబర్ 11—రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ జన్మదినోత్సవం సందర్భంలో స్థానిక పాఠశాలల సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక మైనింగ్ ఇన్‌స్టిట్యూట్ ప్రిన్సిపాల్ శ్రీ జి. ఆర్. కుంచాల్ అధ్యక్షతను సెయింట్ మేరీస్ బాలిక పాఠశాలలో ఈనెల 5 వ తేదీన ఉపాధ్యాయ సంక్షేమ దినోత్సవం జరిగింది.

పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ పానుగంటి పిచ్చయ్య సభను ప్రారంభించారు. శ్రీ సి. హెచ్. కాళయ్య వందన సమర్పణ చేశారు. ఆర్. డి. వో. శ్రీ ఎం. ఎల్. నరహరి రాష్ట్రపతి చిత్రపటాన్ని ఆవిష్కరించారు. శ్రీయుతులు క్యాంమోహన్, పి. పిచ్చయ్య, వి. రామచంద్రచౌదరి గారలు ప్రసంగించారు.

ఈ సందర్భంలో శ్రీ ఎల్. ఆర్. శర్మ అధ్యక్షతను జరిగిన గోష్ఠికి శ్రీ శ్యాంతంద్ర ప్రారంభోత్సవం చేశారు. శ్రీయుతులు ఎన్. ధాన్యరాచారి, ఎస్. సోమరాజు, జి. ఆర్. కుంచాల్, వి. బి. విఠల్‌రావు, ఎస్. రామిరెడ్డి, సి హెచ్. కాళయ్య ప్రభృతులు మాట్లాడారు.

సెయింట్ మేరీస్ ఉపాధ్యాయినులు నృత్యనాటికను ప్రదర్శించారు. బాలికల ప్రాథమిక పాఠశాల బాలికల నృత్యం, శ్రీరామచంద్రా హైస్కూల్ ఉపాధ్యాయ బృందంవారి సంగీత కచేరి కూడా ఏర్పాటు చేయబడ్డాయి.

సమావేశం జయప్రదం కావాలని శ్రీ నిర్గోండ్కర్ సందేశం పంపారు. శ్రీ ఎల్. ఆర్. శర్మ బహుమతులు పంచారు, శ్రీ కె. శ్రీహరిరావు వందన సమర్పణ చేశారు.

తుని : తుని శ్రీ రాజావారి ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుల శ్రీ వెంకటరత్నం అధ్యక్షతను ఉపాధ్యాయ దినోత్సవం జరిగింది. సభలో అనేక మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సంగారెడ్డి : సంగారెడ్డిలో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జరిగిన సభకు కలెక్టరు శ్రీ సి.ఎన్. శాస్త్రి అధ్యక్షత వహించారు. జిల్లా పరిషత్తు చైర్మన్ శ్రీ ఎం, బాగారెడ్డి, శ్రీ కృష్ణమాచారి (మాజీ ఎం. ఎల్. ఎ.), శ్రీ గోపాలకృష్ణారావు (జిల్లా విద్యాశాఖాధికారి) ప్రభృతులు సభలో ప్రసంగించారు.

గుడివాడ : నూజెళ్ళలో జరిగిన ఉపాధ్యాయ దినోత్సవం సభకు శ్రీ వి.ఎన్.కె. కుటుంబరావు అధ్యక్షత వహించారు. శ్రీయుతులు పొట్లూరి వీరరాఘవయ్య, పిన్నమనేని సుబ్బారావు, సూరపనేని శేషగిరిరావు ప్రభృతులు దినోత్సవం ప్రాముఖ్యాన్ని వివరించారు.

పలాస : స్థానిక హైస్కూల్‌లో జరిగిన సభకు డాక్టర్ కె. విశ్వనాథం అధ్యక్షత వహించారు. ప్రధానోపాధ్యాయులు శ్రీ ఎం. సుబ్బారావు పిల్లలకు మిఠాయిలు పంచిపెట్టారు.

శంకరంపేట : స్థానిక పరిషత్తు ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంలో శ్రీ డి. రాధాకృష్ణ పతాకావిష్కరణ కావించారు. శ్రీ వి. ఆర్. జోషి అధ్యక్షతను జరిగిన సభలో శ్రీయుతులు డి. రాధాకృష్ణ, కృష్ణస్వామి, శివలింగం, శ్రీరాములు తదితరులు ఉపాధ్యాయుల కర్తవ్యంపై ప్రసంగించారు.

కనగాల : ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా వివిధ విద్యాసంస్థల విద్యార్థులు, ఆధ్యాపకులు ఉపాధ్యాయ జాతీయ సంక్షేమ నిధికి పసూలు చేశారు. సాయంత్రం శ్రీ ఈదుమూడి రాధాకృష్ణ అధ్యక్షతను జగన్నాథ ఎయిడెడ్ సీనియర్ బేసిక్ పాఠశాలలో సభ జరిగింది. శ్రీ కృష్ణయ్య ప్రార్థన చేశారు. శ్రీయుతులు ఎన్. ఎస్. ప్రసాదరావు, ఎ. చలపతిరావు ఎం. ఎన్. రంగయ్య, జె. కోటేశ్వరరావు, టి. సత్యనారాయణమూర్తి గారలు సభలో మాట్లాడారు.

తొర్రూరు : స్థానిక హైస్కూల్‌లో ప్రధానాధ్యాపకులు శ్రీ టి. వెంకట్రామయ్యగారి అధ్యక్షతను సభజరిగింది, సభలో ఉపాధ్యాయ దిన ప్రాముఖ్యాన్ని గురించి పలువురు ప్రసంగించారు. శ్రీ రాజారావు వందన సమర్పణ చేశారు.

సోంపేట : స్థానిక హైస్కూల్‌లో రాష్ట్రపతి జన్మదినోత్సవం వైభవంగా జరుపబడింది. ఈ సందర్భంలో వివిధ విషయాలలో పోటీలు జరిగాయి. శ్రీ జి. నరసింహం సభకు అధ్యక్షత వహించారు. సమితి అధ్యక్షులు శ్రీ జి. పద్మనాభం బహుమతు లందజేశారు. ఆరవ ఫారంలో అధిక మార్కులు సాధించిన విద్యార్థికి బంగారు పతకాన్ని ఇవ్వనున్నట్లు శ్రీ కె. చిన్న సోమేశ్వరరావు ప్రకటించారు. శ్రీయుతులు రమణ, తులసీదాసంగారలు ప్రసంగించారు. శ్రీ డి. వి. ఎస్. నారాయణమూర్తి వందనాలు సమర్పించారు.

అంగలూరు : రాష్ట్రపతి జన్మదినోత్సవం, ఉపాధ్యాయ దినోత్సవాల సందర్భంగా స్థానిక బాలికోన్నత పాఠశాలలో ఆస్తి ప్రదర్శనం ఏర్పాటుచేశారు. సాయంత్రం శ్రీ వై. గోపాలకృష్ణయ్య అధ్యక్షతను హైస్కూలులో సభ జరిగింది. ఈ ఉత్సవాలకు స్థానిక ఉపాధ్యాయ సమితి అధ్యక్షత వహించింది.

ముమ్మడివరం : ఇక్కడ జరిగిన ఉపాధ్యాయ దినోత్సవాలకు శ్రీ ఎ. కనకారావు అధ్యక్షత వహించారు. స్థానిక ఉన్నత పాఠశాలలో శ్రీ చింతలపాటి బుచ్చికృష్ణరాజు (సమితి అధ్యక్షులు, అధ్యక్షతను జరిగిన సభను పి. డి. వో. శ్రీ కె. ఎస్.



మొన్న విజయవాడలో సాయం కళాశాల విద్యార్థి యూనియన్‌కు శ్రీ మల్లెల శ్రీరామమూర్తి ప్రారంభోత్సవం జరిపినప్పటి ఫొటో

వీరవాసరం ఇండస్ట్రియల్ స్కూలు

ప్రభుత్వంచే గుర్తింపు

వీరవాసరం, సెప్టెంబర్ 11—వీరవాసరంలో ప్రారంభించిన రవీంద్రనాథ టాగోర్ పారిశ్రామిక శిక్షణ పాఠశాలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇటీవల "రికగ్నిషన్" ఇచ్చింది. ఈ పాఠశాలలో పెక్కుమంది విద్యార్థులు, విద్యార్థినులు వడ్రంగం, నేత, దర్జీపని, అల్లిక, కమ్మరం మున్నగు వృత్తులలో శిక్షణపొందుతున్నారు. శ్రీ కె. హేమకుమార్ పర్యవేక్షణకింద ఈపాఠశాల నిర్వహింపబడుతున్నది.

మండవల్లి సమితిలో అభివృద్ధి కృషి

మండవల్లి, సెప్టెంబర్ 11—పచ్చి ఎరువు తయారుచేయడానికి 70,650 గైరిసిడియం మొక్కలు చేలగట్లపై నాటబడినవి, సమితి ప్రాంతంలోని రైతులకు, పంచాయతీలకు 340 కొబ్బరి మొక్కలు నాలుగవ పంట సబ్సిడీ పద్ధతిపై సరఫరాచేయడం జరిగింది. 2,05,000 ఎకరాలలో తెగుళ్ళ నివారణకు ఎండ్రిన్ చల్లబడింది. గొంతువాపు వ్యాధి నివారణకు 1,023 పశువులకు ఇంజెక్షన్‌లు చేశారు.

64 మంది సభ్యులు 230 రూపాయల మూలధనంతో సహకార సంఘాలలో సభ్యులుగాచేరారు వ్యవసాయోత్పత్తికి సహకార సంఘాల ద్వారా 1,68,590 రూపాయలు సహకారసంఘ సభ్యులకు అప్పుల రూపేణ ఇవ్వడం జరిగింది.

మల్లవరాజుగూడెం మహిళా మండలిలోని 15 మంది సభ్యురాండ్రు ప్రతిరోజు అల్లిక, కుట్టుపనులు ఉత్సాహంతో నేర్చుకొంటున్నారు.

చింతపల్లి సమితిలో నిర్బంధ ప్రాథమిక విద్య

హైదరాబాద్, సెప్టెంబర్ 11— చింతపల్లి పంచాయతీ సమితి శ్రీ డబ్ల్యు. వట్టాల్ రామారావు అధ్యక్షతన ఇటీవల సమావేశమై, 12 గ్రామాలలో నిర్బంధ ప్రాథమిక విద్యను ప్రవేశపెట్టాలని నిర్ణయించింది.

కామేశ్వరరావు ప్రారంభించారు ప్రధాని నెహ్రూ సందేశాన్ని. శ్రీ పళ్ళం వెంకట్రావు (ఎం: ఎల్. ఎ) ఉపకారాంశలను శ్రీ కనకారావు చదివి వినిపించారు. శ్రీయుతులు వి. సూర్యనారాయణ శాస్త్రి, ఎస్. సూర్యనారాయణమూర్తి, వి. సూర్యనారాయణమూర్తి సభలో మాట్లాడారు. విద్యార్థులు బుర్రకథ చెప్పారు.

దూసపర్రు : స్థానిక హైస్కూల్ ఆవరణలో శ్రీ ఎస్. జగన్నాథం అధ్యక్షతను సభ జరిగింది. శ్రీయుతులు బుచ్చిరాజు, మాణిక్యాలరావు, దీక్షితులు. ఇతర అధికారులు సభలో మాట్లాడారు. శ్రీ బుచ్చిరాజు వందన సమర్పణ కావించారు. ఉపాధ్యాయ సంక్షేమనిధికి శ్రీఎస్. జగన్నాథం 116రూ. శ్రీ సి. హెచ్. వెంకట్రామయ్య 20 రూ. పి. డి. వో 20 రూ. ఫారెస్టర్ రేంజ్ ఆఫీసర్ 20 రూ. శ్రీ పి సీతారామయ్య 15 రూ. శ్రీ సి. హెచ్. కృష్ణారావు 5 రూ. విరాళం ఇవ్వడానికి వాగ్దానం చేశారు.

ధర్వల్లి : ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంలో శ్రీ కాంతారావు అధ్యక్షతను సభ జరిగింది. శ్రీ యుతులు టి. ప్రసాదం, డి. నర్సింగరావు, శంకర్‌గౌడ్, సభలో ప్రసంగించారు. ఉపాధ్యాయ నిధికి దాదాపు 300 రూపాయలు విరాళం వాగ్దానాలు వచ్చాయి. ఈసందర్భంలో శ్రీ ఆనందరావు మధ్యాహ్న భోజన పథకానికి ప్రారంభోత్సవం చేశారు.

ఈ క్రింది గ్రామాలలో కూడా ఉపాధ్యాయ దినోత్సవాలు ఘనంగా జరపబడ్డాయి.

నిరుట్రోలు, క్రొత్త చెరువు, కాకినాడ, తాపేశ్వరం, గంట్యాడ, పెనుగొండ, నిడుమోలు, దుంచిర్యాల, శ్రీరాంనగర్.

ఉత్తర అమెరికాలో కోళ్ళ పెంపకం నిపుణుడు

నూజివీడు రాక

నూజివీడు, సెప్టెంబర్ 11—ఉత్తర అమెరికాకు చెందిన కోళ్ళ పెంపకం నిపుణుడు హోబర్టు క్రైటన్ సతీ సమేతంగా ఆస్ట్రేలియాలో ఈ మధ్య జరిగిన కోళ్ళ పెంపక ప్రదర్శనానికి హాజరైన అనంతరం సిలోన్ మీదుగా ఇండియా వచ్చాడు. ఈ సందర్భంలో పశ్చిమ గోదావరి జిల్లా కొవ్వలి వాస్తవ్యులు, కోళ్ళ పెంపక నిపుణులు శ్రీ చెలమాటి సూర్యనారాయణ క్రైటన్ దంపతులను తమ గ్రామానికి ఆహ్వానించి ఈ నెల 1, 2, 3 తేదీలలో వారికి ఆతిథ్యం ఇచ్చారు. క్రైటన్ దంపతులు ఈ నెల రెండవ తేదీన నూజివీడు వచ్చి స్థానిక 'గివర్డ మెమోరియల్ హాస్పిటల్'ను దర్శించారు.

క్రైటన్ దంపతులకు నూజివీడులో స్థానిక అడ్వకేటు శ్రీ దేవినేని రాజారావు ఆతిథ్య మిచ్చారు. క్రైటన్ దంపతులు మూడవ తేదీ హైదరాబాదు వెళ్ళారు.

తాడేపల్లిగూడెంలో ఉత్తరాల బట్వాడా

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తాడేపల్లిగూడెం, సెప్టెంబర్ 11—ప్రజల సౌకర్యార్థం స్థానిక పోస్టర్ ఆఫీసులో గత నెలనుంచి ఉదయంకూడా "లెటర్ బాక్సెస్" నుంచి ఉత్తరాలను తీసేపద్ధతిని ప్రవేశపెట్టారు.

పట్టణాని కంతటకు కేవలం అయిదుగురు మాత్రమే ఉత్తరాలను బట్వాడాచేయడం వల్ల బట్వాడాలో జాప్యం జరుగుతున్నది.

ఇక్కడ అమలులోవున్న రెండుబట్వాడాలలో కొన్ని వార్డులలో బట్వాడా క్రమరహితంగా కూడా వుంటున్నది. ప్రస్తుతమున్న అయిదుగురికి బదులు ఏడుగురు బట్వాడా జవానులుండడం ఇక్కడ ఎంతేని అవసరం.

ప్రస్తుతమున్న అయిదుగురిలో ఒకరు 14 వ వార్డులో బ్యాంకులకు వెళ్ళారావడంతో పోస్టుఆఫీసు వున్న 13వ వార్డులో బట్వాడా ఆలస్యంగా జరుగుతున్నది. బ్యాంకులకు, సమీపంలోనివారికి రెండవ బట్వాడా ఉదయం 11-30 గంటలలోపు జరుగుతుండగా, దానికి దగ్గరలోవున్న 13వ వార్డులో వారికి సాయంత్రం నాలుగుగంటలకుగాని బట్వాడా అందడం లేదు.

భీమవరంలో అధిక వర్షాలు

భీమవరం, సెప్టెంబర్ 11— భీమవరంలో కురిసిన అధికవర్షాలవల్ల యనమదుర్రు ముసుగుకాల్వ పొంగులువారుతున్నది.

ఈ నెల 8 వ తేదీన రైల్వేవంతెన వద్దనున్న ఈ కాల్వరేవుకు ఒకరు గేదెను నీరుత్రాగడానికి లోలుకువెళ్ళగా అది నీరు త్రాగుతూ కాల్వలోకి దిగి తిరిగి కన్పించకుండా మునిగిపోయిందట. ఆంజట కొందరు కాలవనంతా వెదుకగా ప్రభుత్వం అనుపత్రిపద్ద గేదె మృతకళేబరం కనబడింది.

దీనిమృతికి కారణం కాల్వలో 'అవుడు' పుంటి పుండుపడ్డానని దానిమ్మన్నారు. దానితో ప్రజలు కాల్వలో స్నానాలు కూడా దిగడానికి భయపడుతున్నారు.

వెంకటగిరిలో ఒకవ్యక్తిపై దౌర్జన్యం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నెల్లూరు, సెప్టెంబర్ 11— కొందరు హరిజనులు మొన్న వెంకటగిరి గ్రామంలోని యూనస్‌ఖాన్ అనేవ్యక్తిని తీవ్రంగా కొట్టి గాయపరచారని, అతనికి కాళ్ళు, చేతి వెదుకలు విరిగినవని తెలుస్తున్నది. లోగడ వారి మధ్య వున్న విరోధం కారణంగా, ఈ సంఘటన జరిగినట్టు తెలుస్తున్నది గాయపడిన వ్యక్తిని ఇక్కడకు తీసికొని వచ్చి, ప్రభుత్వం ఆసుపత్రిలో చేర్చారు.

చీరాల మునిసిపాలిటీ పరిపాలనా నివేదిక

చీరాల, సెప్టెంబర్ 11— చీరాల మునిసిపాలిటీ 1961-62 సంవత్సరం పరిపాలన నివేదికను ప్రకటించింది. మునిసిపాలిటీ కమిషనర్ శ్రీ టి. ఎ. గురుమూర్తి, మేనేజరు శ్రీ ఎం. పి. సత్యనారాయణ,

రెండవ తరగతికి చెంది చీరాల-పేరాల రెవిన్యూ గ్రామాలు కలసి ఏర్పడిన ఈ పట్టణంలో మొత్తం 22 వార్డులు వున్నాయి. జనాభా 45 వేల. కౌన్సిల్ సభ్యులు 24 మంది, మునిసిపాలిటీకి శ్రీ వెడ్డె నాగేశ్వరరావు అధ్యక్షులు, శ్రీ పాలెపు భిక్షులు ఉపాధ్యక్షులు.

ఈ పట్టణం ఆంధ్రప్రదేశ్‌లో చేనేతపారిశ్రామికులకు ప్రధాన కేంద్ర స్థానం ఈ ప్రాంతంలో 10 వేల చేనేతమగ్గాలు పనిచేస్తున్నవి. అయిదు వేలకుపైగా ఐ. ఎల్. టి. డి. కంపెనీకి చెందిన కార్మికులున్నారు.

ఈ మునిసిపాలిటీ మంచినీటి సరఫరా స్కీముకు 14 వ స్థానం, మురుగు పారుదల పథకానికి 26 వ స్థానమును ప్రభుత్వం ఇచ్చివున్నది. మునిసిపాలిటీ ఆదాయం మూడు లక్షల 91 వేల రూపాయలు. ఇందులో విద్యకు 70 వేలు, నిబ్బంది, నిర్వహణకు 68 వేలు రహదారులకు, విద్యుచ్ఛక్తికి, ప్రజారోగ్యమునకు తగు మొత్తములు ఖర్చుచేయబడుతున్నవి. మొత్తంమీద పరిపాలన సమర్థవంతంగాను, అభివృద్ధికరంగాను ఉన్నట్టు తన నివేదికలో కమిషనర్ శ్రీ గురుమూర్తి వివరించారు.

పండిత విద్యాలంకార్ మరణం

నరసంపేటలో సంతాప సభ

నరసంపేట, సెప్టెంబర్ 11—ఈనెల 7వ తేదీ సాయంత్రం 6 గంటలకు శ్రీ హెచ్. వీరాస్వామిగారి భవనమున స్థానిక ఆర్యసమాజీయులు, వైదిక ధర్మప్రేమియులు సమావేశమై కీర్తిశేషులు పండిత వినాయకరావు విద్యాలంకార్(మధ్యదక్షిణ ఆర్యప్రతినిధి సభ ప్రధాన్) అకస్మిక మరణమునకు తమ తీవ్ర సంతాపాన్ని ప్రకటిస్తూ వారికుటుంబమునకు సానుభూతిని అందజేస్తు తీర్మానించారు. ఈ సందర్భమున శ్రీ కే. కొమరయ్య (జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి) శ్రీ యం. నరసింహారెడ్డి, శ్రీ మంత్రిప్రగడ వెంకటేశ్వరరావు ప్రభృతులు ఆయన జీవితాదర్శ ఘట్టాలగురించి వుపన్యసించారు.

విజయవాడ మునిసిపల్ ఉద్యోగుల సంఘం

విజయవాడ, సెప్టెంబర్ 10—విజయవాడ మునిసిపల్ సిబ్బంది సంఘం సర్వసభ్య సమావేశం ఇటీవల స్థానిక పురపాలకసంఘ కార్యాలయంలో జరిగింది. ఈ క్రిందివారిని నూతన కార్యవర్గానికి ఎన్నుకొన్నారు.

శ్రీయుతులు ఎస్. సర్వేశ్వర లింగయ్య (అధ్యక్షుడు). ఆర్. శామ్యూల్ (ఉపాధ్యక్షుడు.) టి. ఎల్. ఎస్. శర్మ (కార్యదర్శి) యన్. రాములింగ శర్మ (సంయుక్త కార్యదర్శి) కుంపట్ల వెంకటరమణ (కోశాధికారి)టి. సీతారాములు. వి. ఉచ్చయ్యరావు, వి. సత్యనారాయణ, ఎస్. ఎ. కరీం, ఆర్. ఫణేశ్వరరావు, ఆర్. వెంకటపతిరాజు (కార్యవర్గ సభ్యులు).

ఈ నెల 11,12 తేదీలలో తెనాలిలో మునిసిపల్ పరిపాలన శాఖమంత్రి అధ్యక్షతను జరుగనున్న మునిసిపల్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర మహాసభకు 12 మంది ప్రతినిధులను, నలుగురు ప్రత్యేక ఆహ్వానితులను పంపాలని తీర్మానించబడింది.

మైసూరు రాష్ట్రం కొషధల పరిపాలనాధికారి శ్రీ కె. షాన్‌బాగ్ సెప్టెంబర్ 9 వ తేదీన మాట్లాడుతూ, సంఘ విద్రోహకార్యలను అరికట్టడానికి ప్రభుత్వం తగు చర్యలను అవలంబిస్తుందని తెమిస్తులను, కొషధ పారిశ్రామికులను హెచ్చరించినట్టు మైసూరు వార్త.

ఒంగోలులో మద్యనిషేధం నేరాలు

నలుగురు ముద్దాయిలకు కఠినశిక్ష

ఒంగోలు, సెప్టెంబర్ 11— ఒంగోలు అడిషనల్ మునిసిఫ్ మేజిస్ట్రేట్ శ్రీ పి. బ్రహ్మరాజు మద్యనిషేధ చట్టం ఉల్లంఘన నేరం కింద షేక్ నివారు సాహెబు, ఎం. కోటయ్య పి. బావయ్యలకు నాలుగు మాసములు కఠిన శిక్ష, కరిచేటి వెంకటసుబ్బయ్య అనే మరొక వ్యక్తికి ఆరు మాసములు కఠినశిక్ష విధించారు.

ఒంగోలు ప్రొహిబిషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ డి. వెంకటేశ్వర్లు మైనంపాడులో మాదాల శ్రీరాములుగారి బొగాకు బ్యారన్ తనిఖీచేయగా ఆసమయంలో పైనలుగురు ముద్దాయిలు నాలుగుబట్టీలు పెట్టి కాపుకాయిని కాస్తుండగా, వారిని పట్టుకొని బట్టీ సామానులను, సారాకుండలను స్వాధీనపరచుకొన్నారు.

కొత్తపాలెంలో మధ్యాహ్న భోజన పథకం

కొత్తపాలెం సెప్టెంబర్ 11—మధిర సమితి కొత్తపాలెం ప్రాథమిక పాఠశాలలో గత నెల 22 వ తేదీన మధిర సమితి విద్యావిస్తరణ శాఖాధికారి శ్రీ పి. వి. సుబ్రహ్మణ్యంగారిచే మధ్యాహ్న భోజన పథకం ప్రారంభింపబడినది.

ఈ పథకానికి కేర్ సంస్థవారు మొక్కజొన్నరవ్వ, పాలపొడి, నూనె, సరపరా చేస్తారు వీటితో ఉప్మా, పాలు, తయారుచేసి విద్యార్థులకు మధ్యాహ్నంపూట వంచుతారు.

ఈ పథకం ప్రారంభోత్సవానంతరం, విద్యాశాఖాధికారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ పి. కమలాకరరావు, పేరెంట్సు కమిటీ అధ్యక్షులు శ్రీ కోటపాటి రామకృష్ణయ్య యితర గ్రామ పెద్దలను, కలుసుకొని పాఠశాల సమస్యలను గురించి చర్చించారు.

భారీవర్షాలవల్ల రొంపేరు భూముల ముంపు

మురుగునీటి పారుదల సౌకర్యాలకై ప్రభుత్వానికి విజ్ఞప్తి

చీరాల, సెప్టెంబర్ 11— రొంపేరు నీటి పారుదల అభివృద్ధిసంఘం కార్యదర్శి శ్రీ వేమవరపు వెంకటేశ్వర్లు ఈ క్రింది ప్రకటన చేస్తున్నారు.

"గత రెండురోజులలోకురిసిన భారీవర్షాలవల్ల రొంపేరు బంజరు భూములకు ముంపు ప్రమాదం ఏర్పడింది. చీరాల, పేరాల, కారంచేడు, కొడవలివారిపాలెం, వేటపాలెం గ్రామాలకుచెందిన దాదాపు అయిదు వేల మాగాణిభూములు నీటమునిగిపోయి ఉన్నవి. పర్చూరువాగు విపరీతంగావచ్చి వరదనీరు రొంపేరుభూములపై ప్రవహిస్తున్నది. ఈ నీటిని వెంటనే ఎప్పటికప్పుడు విడువలేకుండా చేయుటకు అవసరమైన సౌకర్యాలు సమకూర్చని కారణంగా నీరంతా భూములలో నిల్వవున్నది. ఈవిధంగా మరికొన్ని రోజులుంటే పైర్లన్నీసర్వనాశనమైరైతులుఅంతులేని నష్టానికి గురికావలసి వస్తుంది. గత సంవత్సరంకూడా ఈ విధంగానే వరదలు వచ్చి పంటలు చెడిపోయి రైతులుచాల నష్టపడడం జరిగింది. కాని, ప్రభుత్వం యిచ్చిన శిస్తు రెమిషన్ అందులో పదోవంతు కూడా ఉండదు.

నీటి పారుదల అధికారులు వెంటనే రొంపేరు భూములు దెబ్బతినకుండా మురుగు పారుదల సౌకర్యాలు కల్పించవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను."

కృష్ణానది నీటిమట్టం

విజయవాడ, సెప్టెంబరు 11—

నేడు విజయవాడ ఆనకట్ట వద్ద కృష్ణానది నీటిమట్టం 8.3 అడుగులున్నది.

ఆకాశవాణి

గురువారం, సెప్టెంబర్ 13

(శక 1884 భాద్రపద 22)

విజయవాడ

[illegible]1 మీ. (840 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతం, 6-35 భక్తి రంజని: తూము నరసింహదాసు కృతులు: రంగనాథ స్తవం: మలుకుట్ల సదాశివశాస్త్రి: ఎన్. సి. వి. జగన్నాథాచార్యులు, 7-00 తెలుగులో వార్తలు, 7-15 సంగీత శిక్షణ. 7-30 ఎమ్. చిన్నబాలయ్య నాదస్వరం, 8-00 ఆంగ్లమున వార్తలు, మ॥ 11-30 రాష్ట్రిగానం.11-40 మాధ్యమిక పాఠశాలలకు సాహిత్య పరిచయం: సాక్షి - ప్రసంగం సంగీత పాఠం; కావ్యపఠనం: గణేంద్ర స్తుతి, 12-10 లలిత సంగీతం: పి. సూర్యారావు. 12-30 కార్మికుల కార్యక్రమం (హైదరాబాద్ నుంచి రిలే), 1-00 ఎమ్. చిన్నబాలయ్య: నాదస్వరం, 1-30 గానసుధ. 1-50 తెలుగులో వార్తలు. సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమం, సర్వోదయగానం పద్యపఠనం తుమ్మల సీతారామమూర్తిచౌదరిగారి కావ్యంనుంచి 7-00 తెలుగులో వార్తలు, 7-15 గ్రామస్థుల కార్యక్రమం. 7-30 ప్రసంగం (హైదరాబాద్ నుంచి రిలే). 7-45 రాగం, తానం, పల్లవి (మద్రాసునుంచి రిలే) 8-30 ఆకాశవాణి వార్తా వాహిని 8-40 గీతమంజరి, 9-00 ఆంగ్లమున వార్తలు, 9-15 ఫిల్మ్ సంగీతం, 9-30 అఖిలభారత సంగీత రూపక కార్యక్రమం, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ - బి

వివిధభారతి

(200 మీ॥ 1,500 కి॥ సై॥)

ఉ॥ 7-00 నుంచి 9-00 గం.
మ॥ 11-00 నుంచి 12-08 గం.
సా॥ 2-00 నుంచి 3-00 గం.

పండగలకు, ఆదివారాలలో

ఉ॥ 7-00 నుంచి 9-00 గం.
మ॥ 10-15 నుంచి 12-00 గం.
సా॥ 2-00 నుంచి 3-30 గం.

హైదరాబాద్ - ఎ

405 . 4 మీ. (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాత్, 6-35 భక్తి రంజని (విజయవాడ నుంచి రిలే). 7-00 తెలుగులో వార్తలు, 7-15 సంగీత శిక్షణ (విజయవాడ నుంచి రిలే), 7-30 విజయవాడ వలె. 8-00 ఆంగ్లమున వార్తలు. 8-30 సంగీత పరిచయ కార్యక్రమం, మ॥ 11-40 మాధ్యమిక పాఠశాలలకు. (విజయవాడ నుంచి రిలే) 12-30 కార్మికుల కార్యక్రమం,

రవాణా సహకార సంస్థల ఏర్పాటుకు సంబంధించిన ప్రశ్నలు

—పరిశీలక సంఘ నియామకం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 11—

దేశంలో రవాణా సహకార సంస్థలను ఏర్పాటుచేయడానికి సంబంధించిన సమస్యలను పరిశీలించే నిమిత్తం కేంద్రప్రభుత్వం ఒక సంఘాన్ని నియమించింది.

ఆ సంఘం ఈ క్రింది సమస్యలను పరిశీలించవలసి వుంటుందని ఒక అధికార ప్రకటన తెలియజేసింది.

"రవాణా రంగంలో సహకార సంస్థలను ఏర్పాటు చేయడానికి గల అవకాశాలను, రవాణా సహకార సంస్థలను ఒక పథకాన్ని క్రమపరుచుచేయడం. రవాణా సహకారసంస్థలకు అవసరమైన ఆర్థిక వనరులను అందనా చేయడం. వాటిని సమకూర్చు కొనడానికి మార్గాలను సూచించడం. తృతీయ ప్రణాళికా కాలంలో రవాణా సహకార సంఘాల కార్యక్రమాలను గురించి. వాటి భౌతిక లక్ష్యాలను గుర్తించి సిఫారసులు చేయడం. చతుర్థ ప్రణాళికలో రవాణా సహకార సంస్థల అభివృద్ధికి తీసుకొనవలసిన పద్ధతులను సూచించడం."

ఈపరిశీలనా సంఘానికి అంతర్‌రాష్ట్రీయ రవాణాకమిషన్ చైర్మన్ శ్రీ ఎస్. ఎస్. విల్గ్రామి అధ్యక్షుడుగా వుంటాడు. ఈ సంఘంలో రవాణాశాఖ ఉపకార్యదర్శి శ్రీ కె. శ్రీనివాసన్, లోకసభ సభ్యురాలు శ్రీమతి సుభద్రాజోషి, పశ్చిమ బెంగాల్‌లోని మిద్నాపూర్ సహకార రవాణాసంఘం కార్యదర్శి, పంజాబ్ సహకార సంఘాల రిజిస్ట్రార్, స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా, గ్రామీణ ఋణ వ్యవహారాలు నిర్వహించే ప్రధానాధికారి శ్రీ ఎం ఎల్ బాత్రా, శ్రీ డి. పి సింగ్, ప్లానింగ్ కమిషన్ (రవాణా) చైర్మన్ శ్రీ కె ఎల్ లూత్రా. కేంద్ర సహకార, సమాజాభివృద్ధి శాఖ డిప్యూటీ డైరెక్టర్ శ్రీ ఎ సర్కార్‌లు సభ్యులుగా వుంటారు.

ఈ సంఘం తన నివేదికను మూడు మాసాలలో కేంద్ర ప్రభుత్వానికి సమర్పించాలి.

నౌకాశ్రయాల రవాణా సంస్థ

త్వరలో విశాఖపట్నంలో సమావేశం

బొంబాయి, సెప్టెంబర్ 10— జాతీయ నౌకాశ్రయాల పరిశీలన సంస్థ సెప్టెంబర్ 18 వ తేదీనుంచి 15 వ తేదీ వరకు విశాఖపట్నంలో సమావేశమౌతుంది.

నౌకా వాణిజ్యాన్ని అభివృద్ధి పరచడానికి కోస్తా రాష్ట్రాలకు ప్రత్యేక సంస్థను ఏర్పాటు చేసే సమస్యను ఈ సమావేశంలో పరిశీలిస్తారు.

ఆంధ్రప్రదేశ్ నుంచి పశ్చిమ కోస్తా రేవులకు లియ్యం. బొగ్గు రవాణాకు యంత్ర సహాయంతో నడిచే పడవలను వినియోగించే ప్రతిపాదన గురించి కూడా చర్చిస్తారని తెలుస్తున్నది.

బందరునుంచి బస్సుల రాకపోకలు

పునరుద్ధరింపబడినట్టు ప్రకటన

విజయవాడ, సెప్టెంబరు 11 — భారీ వర్షాలు కురణంగా, బందరులోని రోడ్డురవాణా సంస్థ డిపో మునిగిపోయి, నిన్న ప్రధాన మార్గాలలో తప్ప మిగిలినప్రాంతాలకు బస్సుల రాకపోకలు రద్దుచేయబడినవి. నేడు నీరుతగ్గినందువల్ల తిరిగి బస్సుల రాకపోకలు పునరుద్ధరింపబడినవని కృష్ణాజిల్లా డివిజనల్ కంట్రోలర్ నే డొక ప్రకటన చేశారు.

వర్గీకృత ప్రకటన

సర్టిఫికెట్ పోయినది

9-9-1962 తేదీ సాయంత్రం, విజయవాడ. బీసెంటు రోడ్డులో నా S.S.L.C. రిజిస్టరు నెం. 31222 B. గల కవరు పోయినది. దొరికినవారు నాకువప్పగించగలరు. 5/- బహుమతిఇవ్వగలను. అడ్రసు: టి. సీతారామారావు, C/o జాగృతి, విజయవాడ-2.

ప్రకటన

తూర్పు గోదావరి జిల్లా శీతానగరంలో మా "ఆంధ్రజ్యోతి" దిన పత్రికను తమ స్వంత బాధ్యతపై విక్రయించుటకు ఏజెంటు కావలెను.

సర్క్యులేషన్ మేనేజరు,
"ఆంధ్రజ్యోతి"

Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-2, Editor: Narla Venkateswararao

"ఉక్కు పరిశ్రమ ఒక ప్రాంతానికే పరిమితం కారాదు"

పూనా సభలో శ్రీ సుబ్రహ్మణ్యం ఉద్ఘాటన

పూనా, సెప్టెంబర్ 11—ఉక్కు పరిశ్రమను ప్రత్యేకంగా ఒక ప్రాంతానికి మాత్రమే పరిమితం చేయడంవల్ల రవాణా సమస్యలను ఎదుర్కొనవలసి వుంటుందని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నిన్న ఇక్కడ చెప్పారు.

ఈ ఉద్దేశంతోనే గోవాలోను, తూర్పు తీరంలో ఒరిస్సా సమీపంలోను ఉక్కు కర్మాగారాలను స్థాపించే ప్రతిపాదనలను గురించి తాను పరిశీలిస్తున్నానని ఆయన తెలియజేశారు.

మహారాష్ట్ర వాణిజ్య మండలి సమావేశంలో ప్రసంగిస్తూ అయితే ఇది సుదీర్ఘమైన ప్రణాళిక అని, ప్రస్తుతం వున్న వనరులను పూర్తిగా వినియోగించుకోవలసి వున్నదని ఆయన అన్నారు.

కేవలం ఉత్పత్తుల నాణ్యతనేగాక ఉత్పత్తి వ్యయాన్ని కూడా పరిశీలించాలని మంత్రి అన్నారు.

ఎన్ని చిక్కులేర్పడి నప్పటికీ రూర్కెలా ఉక్కుఫ్యాక్టరీ గతకొద్ది మాసాలుగా బాగానే ఉత్పత్తి చేస్తున్నదని శ్రీ సుబ్రహ్మణ్యం తెలియజేశారు.

తృతీయ ప్రణాళికా కాలంలో కోటి టన్నుల ఉక్కును ఉత్పత్తి చేయవలెనన్న లక్ష్యం నెరవేరగలదని ఆయన అన్నారు.

కొత్త పరిశ్రమల స్థాపనకు, వాటి అభివృద్ధికి ప్రభుత్వం సహకరిస్తుందని ఆయన పారిశ్రామికులకు హామీ ఇచ్చారు. తద్వారా దేశంలో పారిశ్రామిక వాతావరణాన్ని సృష్టించడం సాధ్యంకాగలదని శ్రీ సుబ్రహ్మణ్యం ఉద్ఘాటించారు.

"పరిశ్రమలో ఉత్పత్తి వ్యయాన్ని అదుపుచేయాలి"

కేంద్రమంత్రి శ్రీమతి సిన్హా ఉద్బోధ

కాన్పూర్, సెప్టెంబర్ 10—పరిశ్రమలో ఉత్పత్తిఖర్చును అదుపుచేయడం, వ్యయాన్ని లెక్కగట్టడంపై పూర్తి శ్రద్ధ చూపాలని కేంద్ర ఆర్థికశాఖ ఉపమంత్రి శ్రీమతి తారకేశ్వరీ సిన్హా నిన్న ఇక్కడ చెప్పారు.

కాన్పూర్ అభివృద్ధి మండలి ఆధ్వర్యాన ఏర్పాటైన "ఉత్పత్తి ఖర్చు అదుపు అధ్యయనతరగతులకు" (క్రంట్రోల్ కోర్సు) శ్రీమతి సిన్హా ప్రారంభోత్సవం చేస్తూ, మన దేశంలోని పారిశ్రామికవేత్తల వలె గాక భారతీయ సంస్థలలో సహకరించి స్థాపించిన విదేశ సంస్థలు. ఉత్పత్తి వ్యయం అంతనా, పొదుపుల విషయంలో తగు నిర్ణయాలు చేసినవని, ఒక్క మన దేశానికి సంబంధించి వస్తూత్పత్తుల వ్యయం అంతనా వేయడమే గాక. ప్రపంచ మార్కెట్‌లో ధరల ప్రభావాన్ని కూడ పరిశీలిస్తున్నారని. ఈ విషయాలకు సంబంధించిన వివరాలను భారత పారిశ్రామికవేత్తలు కూడా పరిశీలించడం అవసరమని చెప్పారు.

ధరల తగ్గింపు అవసరం

మనదేశంలో వినిమయం నిమిత్తమేగాక, విదేశాలకు ఎగుమతి చేయాలనే దృష్టితో కూడ ధరలను తగ్గించడం అవసరమని శ్రీమతి సిన్హా చెప్పారు.

ఆమె ఇంకా ఇలా అన్నారు:

"రవాణా, విద్యుశ్శక్తి, బొగ్గు పరిమితంగానే సరఫరా అవుతున్నాయి. ఈ సమయంలో కొన్ని పరిశ్రమలు తమ ఉత్పత్తి లక్ష్యాన్ని మించి ఉత్పత్తి చేసిన పక్షంలో ఇతర పరిశ్రమలు దెబ్బతింటాయి.

"ఈ పద్ధతివల్ల అనుకొన్న దానికంటె ఎక్కువగా విదేశీమారక ద్రవ్యాన్ని వినియోగించడం జరుగుతుంది. తత్ఫలితంగా దిగుమతులకు గడ్డుపరిస్థితి ఏర్పడుతుంది.

"అందుచేత ప్రతిపరిశ్రమను నిర్ణీత కార్యక్రమం ప్రకారం అభివృద్ధి చేయాలి. అదే సమయంలో ఉత్పత్తి నిర్వహణ వ్యయాన్ని తగ్గించాలి".

నైరోబికి సుమారు 150 మైళ్ళలో వున్న లంబ్వా అనేచోట 40 మంది కికూయూలను ప్రత్యర్థి తెగవారు తంబడానికి ప్రయత్నిస్తూ వుండగా పోలీసులు వారిని రక్షించినట్టు తెలుస్తున్నది.

మాజీ గవర్నర్ శ్రీ భీమసేన్ సచార్ సతీమణికి శ్రీ సంజీవరెడ్డిగారి భార్య వీడ్కోలు కానుకగా కొబ్బరికాయ సమర్పిస్తున్న దృశ్యం

"పండిట్ పంత్ స్మారక సంఘం"

ప్రధాని నెహ్రూ అధ్యక్షతను త్వరలో ఏర్పడుతుందని శ్రీ శాస్త్రి వెల్లడి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 11 — పండిట్ పంత్ మెమోరియల్ కమిటీని త్వరలో ఏర్పాటు చేస్తారని, దానికి తొలిఅధ్యక్షులుగా ప్రధాని నెహ్రూ వుండవచ్చునని కేంద్ర హోంమంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి నిన్న ఇక్కడ చెప్పారు.

రాజధానిలో స్వర్గీయ పండిట్ పంత్ పేరిట నిర్మిస్తున్న మార్కెట్‌కు శంకుస్థాపన జరుపుతూ ఆయన పై విషయాన్ని తెలియజేశారు.

కన్నాట్ ప్లేస్‌లో నిర్మిస్తున్న ఈ మార్కెట్ నిర్మాణానికి 30 లక్షల రూపాయలు ఖర్చుకాగలదు.

'మెమోరియల్ కమిటీ' ఏర్పాటుకు వద కొండుమంది సభ్యులతో ఒక స్థాయీ సంఘం ఏర్పడినదని శ్రీ శాస్త్రి చెప్పారు.

స్వర్గీయ పండిట్ పంత్ భారత దేశానికి గొప్ప నాయకుడని శ్రీ శాస్త్రి వర్ణించారు. ఆయన జీవితం నుంచి కొన్ని విషయాలను నేర్చుకొనడానికి ప్రజలు ప్రయత్నించాలని ఆయన ఉద్బోధించారు.

స్వర్గీయ పండిట్ పంత్ జన్మదినోత్సవ సందర్భంలో "గోవింద వల్లభ్ పంత్ సూపర్ మార్కెట్" శంకుస్థాపనోత్సవాన్ని ఏర్పాటు చేశారు.

పండిట్ పంత్ ఆధునిక ఉత్తర ప్రదేశ్ నిర్మాత అని, దేశాభివృద్ధికే ఆయన మహత్తర కృషి జరిపారని శ్రీ శాస్త్రి కొనియాడారు.

ఢిల్లీ అభివృద్ధికి పండిట్‌పంత్ ఎప్పుడూ ప్రత్యేక శ్రద్ధాశక్తులు కనబరచినారని ప్రసంగంలో మిగిలిన దేశాల రాజధానీ నగరాల వలె ఢిల్లీ కూడా అభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్ష అని హోంమంత్రి వివరించారు.

కేంద్ర పర్క్సు, హౌసింగ్, సప్లయిశాఖ మంత్రి శ్రీ మెహర్ చంద్ ఖన్నా కూడా స్వర్గీయపంత్‌కు జోహార్లు అర్పించారు.

రైలు ప్రమాదాల విచారణ సంఘం

వచ్చే నెలలో నివేదిక సమర్పణ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 11— డాక్టర్ హెచ్. ఎన్. కుంజ్రూ నాయకత్వానగల రైలు ప్రమాదాల విచారణ సంఘం, రైలు ప్రమాదాల సంఖ్యను తగ్గించడానికి వెన్వెంటనే తీసుకోదగు చర్యలను సూచించగల తన ప్రాథమిక నివేదికను భారత ప్రభుత్వానికి వచ్చే నెలలో సమర్పించగలదని ఇక్కడ భావిస్తున్నారు.

పన్నెండు రోజులపాటు జరిగే కమిటీ సమావేశం నిన్న ఇక్కడ ప్రారంభమైనది. సమావేశంలో కలకత్తా, లక్నో నగరాలలోని రైల్వేల భద్రతా శాఖల అడిషనల్ కమిషనర్‌లు శ్రీ ఎ. కె గుప్తా, శ్రీ ఆర్య భూషణ్‌లు కూడా పాల్గొన్నారు.

ఈ వేళ జరిగే సమావేశంలో శ్రీ జి డి. ఖండేల్వాల్, మరికొందరు అగ్రేయ రైల్వే అధికారులు ప్రకటించే భావాలను కమిటీ వింటుందని తెలియవచ్చింది.

బీహారు భూమిశిస్తు బిల్లు

అసెంబ్లీలో పరిశీలన వాయిదా

పాట్నా, సెప్టెంబర్ 10—బీహారు రాష్ట్రంలో ఈ ఏడాది విపరీతంగా వరదలు వచ్చిన కారణంగా 1962 వ సంవత్సరపు బీహారు భూమిశిస్తు (సర్‌ఛార్జి) బిల్లుపై పరిశీలనను అసెంబ్లీ వచ్చేసమావేశానికి వాయిదా వేసినట్టు రాష్ట్ర ముఖ్యమంత్రి పి ండిట్ వినోదానంద ఝా నేడు ప్రకటించారు.

భూమిశిస్తుపై ప్రతిరూపాయకు 25 నయా పైసలు సర్‌ఛార్జి విధించాలని ఈ బిల్లు ఉద్దేశం.

"మానవ జీవితమే ఒక పెద్ద పరీక్ష"

దానిలో అడ్డదారులు లేవని విద్యార్థులకు శ్రీ హుమయూన్ కబీర్ ఉద్బోధ

కాలికట్, సెప్టెంబర్ 11—

దేశంలో జనాభా ఒత్తిడి, విద్యావంతుల నిరుద్యోగ సమస్యలను పరిష్కరించడానికి దేశాన్ని పారిశ్రామికవంతం చేయడ మొక్కటే మార్గమని, అందుకు శాస్త్ర, సాంకేతికవిద్యను విస్తరింపజేయడం అవసరమని కేంద్ర శాస్త్రీయ పరిశోధన, సాంస్కృతిక వ్యవహారాలమంత్రి ప్రొఫెసర్ హుమయూన్ కబీర్ నే డిక్కడ చెప్పారు.

ఆధునిక ప్రపంచంలో ప్రతివానికి ఇటువంటి విద్యావిధానం అత్యవసరమని కూడ ఆయ నన్నారు.

ఇక్కడకు సుమారు 14 మైళ్ళ దూరంలో గల చాతమంగళంలో కొత్తగా నిర్మింపబడనున్న ప్రాంతీయ ఇంజనీరింగ్ కళాశాలకు ప్రొఫెసర్ కబీర్ శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంలో ఆయన ప్రసంగిస్తూ ఇంకా ఇలా అన్నారు. "చాల విషయాలలో కేరళ, పశ్చిమబెంగాల్ రాష్ట్రాలకు సామ్యం వున్నది. రెండు ఫలవంతమైన ప్రదేశాలే ఆపారమైన సహజసంపదలనుకలిగివున్నవే. కాని రెండురాష్ట్రాలు జనాభా ఒత్తిడి, విద్యావంతుల నిరుద్యోగ సమస్యలను ఎదుర్కొనవలసి వస్తున్నది. ఇందుకు నా సమాధానం పరిశ్రమలను పెంపొందింపడమని.

"కేరళ రాష్ట్రం పారిశ్రామికంగా అభివృద్ధి చెందినపక్షంలో "వెనుకబాటు" తొలగిపోతుందని. ఈ లక్ష్య సాధనలో కొత్తగా నిర్మించుతున్న ఈ ఇంజనీరింగ్ కళాశాల మరొక అడుగు ముందుకు వేయగలదని నేను ఆశిస్తున్నాను."

అన్నిప్రాంతాల అభివృద్ధి అవసరం

దేశంలోని ప్రతిప్రాంతం అభివృద్ధి చెందనిదే ఇండియా అభ్యున్నతిని సాధించడాలు అందుచేత ఏ ప్రాంతంగాని, భాగంగాని, సాంకేతికంగా వెనుకబడకుండా చూడడం నేటి జాతీయ సమస్యగా భావించాలి."

జీవితమనేది ఒక పెద్ద పరీక్ష వంటిదని, ఈ పరీక్షలో తట్టుకొనడానికి సిద్ధపడేందుకే విద్యా సంస్థలలో పరీక్షలు నిర్వహించబడుతున్న వన్న విషయాన్ని కాలేజి విద్యార్థులు గుర్తించాలని శ్రీ కబీర్ ఉద్బోధించారు.

యూనివర్శిటీ విద్యలో "షార్ట్‌కట్"లు (అడ్డదారులు) వున్నప్పటికి. జీవితంలో మాత్రం అటువంటివేవీ లేవని గమనించాలన్నారు.

లేబరేటరీ సామగ్రిని విదేశాలనుంచి దిగుమతి చేసుకోడానికి విదేశీమారక ద్రవ్యాన్ని కేటాయించవలసిందని ఒకరు కోరగా, శ్రీ కబీర్ సమాధానమిస్తూ, స్వల్పంగా అధికవ్యయమైన నప్పటికి స్వదేశంలో ఉత్పత్తిచేయబడే పరికరాలు మన ప్రయోజనాలను తీర్చగలవని చెప్పారు. దేశంలో సాంకేతిక సంస్థలు కొంతవరకైనా స్వయం పోషకత్వాన్ని సాధించాలన్నారు.

తృతీయ ప్రణాళిక విజయానికి కృషి

కోయంబత్తూరు, సెప్టెంబర్ 10—తృతీయ ప్రణాళికను జయప్రదంగా అమలుజరపడంలో తోడ్పడే నిమిత్తం దేశంలోని ప్రతి కాలేజి క్రమశిక్షణతో కూడిన స్వార్థ పరులైన కొందరు కార్యకర్తలను తయారుచేయాలని కేంద్ర ప్రణాళికాశాఖ ఉపమంత్రి శ్రీ పి. ఆర్. పట్టాభిరామన్ నేడు సూచించారు.

ఇక్కడ జాతీయ ప్రణాళికా వారోత్సవాలను ఆయన ప్రారంభిస్తూ నేడు కావలసినది మన ప్రణాళికను జయప్రదం చేయడానికి అవసరమైన ఉత్సాహం, పౌరవ, ధైర్యం యువకులలో పెంపొందడమే నన్నారు.

జాతీయ గ్రంథ ప్రచురణ సంస్థ

సలహాసంఘం త్వరలో ఏర్పడగలదని శ్రీ బి. వి. కేస్కర్ ప్రకటన

ఇండోర్, సెప్టెంబర్ 10—జాతీయమైన విలువగల గ్రంథాలను ప్రచురించడంలో నేషనల్ బుక్‌ట్రస్ట్‌తో సహకరించి, తగు సలహాలు నిచ్చే నిమిత్తం, వివిధ భాషలలో పండితులు, నిపుణులుగల సుమారు పన్నెండు మంది సభ్యులతో ఒక సలహా సంఘాన్ని త్వరలో ఏర్పాటు చేయనున్నామని బుక్‌ట్రస్ట్ అధ్యక్షుడు డాక్టరు బి. వి. కేస్కర్ నిన్న ఇక్కడ చెప్పారు

ఈ జాతీయ గ్రంథ ప్రచురణ సంస్థ తన పంచవర్ష ప్రణాళికను తయారు చేస్తున్నదని ఈ మాసాంతానికి అది సిద్ధం కాగలదని భావిస్తున్నామని చెప్పారు.

డాక్టర్ కేస్కర్ నిన్న ఇక్కడ ఏర్పాటైన ఇండోర్ ప్రెస్‌క్లబ్ సమావేశంలో మాట్లాడుతూ, గత ఆరేళ్ళుగా జాతీయ గ్రంథ ప్రచురణ సంస్థ ఉపయోగకరమైన పని ఏదీ చేయలేదన్న విమర్శను ఖండించారు.

గత ఆగస్టు 29 వ తేదీన ఈ సంస్థ పూర్తిగా పునర్వ్యవస్థీకరింపబడినదని, సంస్థ కార్యక్రమాన్ని కూడా కొత్తగా రూపొందింపడం జరుగుతున్నదని చెప్పారు.

త్వరలో నియమింపబడనున్న సలహా సంఘం వివిధ విదేశ భాషలలోనున్న ఉత్తమ గ్రంథాల పట్టికను తయారుచేసి వానిని భారతీయ భాషలలో అనువదించే నిమిత్తం తగు సలహాలు నివ్వగలదని ఆయన తెలిపారు.

"దార్శనిక గ్రంథాలయం" పద్ధతిలో ఒక గ్రంథ సంతయ ప్రచురణను ప్రారంభించే ప్రతిపాదన కలదని పాశ్చాత్య ప్రపంచంతో, గత పెయ్యి, రెండుసేల సంవత్సరాలుగా విప్లవాత్మకమైన మార్పులు రావడానికి బాధ్యతవహించి పాశ్చాత్యుల చింతన, తాత్విక భావాలు, ఆదర్శాలను తెలియజేసే గ్రంథాలను సులభగ్రాహ్యంగా మన భాషలలో అనువదించి ప్రచురించడం దీని ఉద్దేశమని చెప్పారు.

అవిధంగానే. జాతీయగ్రంథ సంతయాన్ని కూడ ప్రచురించే ప్రతిపాదన కలదని. పాశ్చాత్య దేశాలలో మనపైగల పొరపాటు అభిప్రాయాలను తొలగించే నిమిత్తం, భారతీయ ప్రజలు, వారి సాంఘికాచారాలు, తదితర జాతీయ జీవన సమస్యలను ప్రతిబింబించే విధంగా గ్రంథాలను ప్రచురించడం దీని లక్ష్యమని తెలిపారు.

జౌళి యంత్ర పరికరాల ఫ్యాక్టరీ

ఇండోర్ సెప్టెంబర్ 11—జాతీయ సంస్థవారు, రక్షణ సహకారంతో జౌళి యంత్ర పరికరాల ఫ్యాక్టరీని మధ్య ప్రదేశ్‌లో పార్యమైనంతవరకు ఇండోర్‌లోనే త్వరలో స్థాపించగలరని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల ఉపమంత్రి శ్రీ పి సి. సేఠీ నేడిక్కడ అన్నారు.

ఒంగోలు కళాశాల నూతన భవనాలకు ప్రారంభోత్సవం

కేంద్రమంత్రి డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డిచే

ఒంగోలు, సెప్టెంబర్ 11— స్వామి వివేకానంద, డాక్టర్ రవీంద్రనాథ్ టాగోర్, మహాత్మాగాంధి, పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ, రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్‌వంటి బహుకొద్ది మంది ప్రముఖుల వల్లనే భారతదేశానికి పేరువచ్చినదని వ్రతిపక్తి గుర్తుంచుకోవాలని కేంద్ర రేడియో, సమాచార శాఖా మంత్రి డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి ఇక్కడ ఉద్ఘాటించారు.

డాక్టర్ గోపాలరెడ్డి మొన్న ఇక్కడ సి.ఎస్. ఆర్. శర్మ కళాశాల నూతన భవనాలకు ప్రారంభోత్సవం చేశారు. ఈ సభకు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ ఏం. శేషాచలపతి అధ్యక్షత వహించారు.

శ్రీ కల్లూరి చంద్రమౌళి ఈ సందర్భంలో కళాశాలలో స్వామి వివేకానందుని విగ్రహాన్ని ఆవిష్కరించారు. మానవుడు, భోగలాలసలోనే మునిగి పోరాదని, భగవంతుని సాన్నిధ్యం చేరడానికి కూడా ప్రయత్నించాలని వివేకానందస్వామి ప్రజలకు బోధించారని శ్రీ చంద్రమౌళి ఈ సందర్భంలో ప్రసంగిస్తూ చెప్పారు.

హైకోర్టు న్యాయమూర్తి శ్రీ ఎం. శేషాచలపతి నాటి ఉదయం పతాకావిష్కరణ చేశారు.

సాయంకాలం ప్రార్థనతో సభ ప్రారంభమైంది. కళాశాల నిర్వాహక సంఘం అధ్యక్షుడు శ్రీ దారా గోపాలశాస్త్రి అతిథులకు స్వాగతం చెబుతూ ఈ కళాశాలకు డాక్టర్ గోపాలరెడ్డి చేసిన సహాయాన్ని అభినందించారు.

ఈ సంవత్సరం స్వామి వివేకానందుని జయంత్యుత్సవాల స్మృతిచిహ్నంగా కళాశాలలో వివేకానందస్వామి విగ్రహాన్ని స్థాపించినట్టు ఆయన వివరించారు

వివేకానందస్వామి తోడిచిన విధంగా మనలో సహనశక్తిని పెంపొందించుకోవాలని ఈ సభకు అధ్యక్షత వహించిన న్యాయమూర్తి శ్రీ శేషాచలపతి ఉద్బోధించారు.

డాక్టర్ జి. రాఘవాచారి కార్యదర్శి వార్షిక నివేదిక సమర్పిస్తూ, ఈ కళాశాల 1952 వ సంవత్సరంలో శ్రీ చివుకుల శ్రీరామశర్మ గారి విరాళంతో స్థాపించబడిందని డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డిగారే దానికి ప్రారంభోత్సవం చేశారని వివరించారు.

డాక్టర్ గోపాలరెడ్డి తమ ఉపన్యాసాన్ని కొనసాగిస్తూ, భారతీయ సంస్కృతి గురించి పాశ్చాత్య దేశాలు తక్కువగా అంచనా వేసినప్పుడు, వారికి మన సంస్కృతిని గురించి వివరించి, మననుంచి కూడా నేర్చుకొనవలసినది చాల వున్నదని వారిని అంగీకరింపచేసి, దేశానికి పేరు తెచ్చిన ప్రముఖుడు శ్రీ వివేకానందస్వామి అని అన్నారు.

శ్రీ సి. సుబ్రహ్మణ్యం వందనసమర్పణ చేశారు. సభానంతరం శ్రీ ధారా రామనాథ శాస్త్రి నాట్యావధానం చేశారు.

ఆనంతరం అతిథులకు విందు చేయబడింది.

శ్రీమతి రాజభన్సీదేవి కాలధర్మం

నెహ్రూ సంతాపం

లండన్, సెప్టెంబర్ 11—శ్రీమతి రాజభన్సీదేవి మరణానికి సంతాపం తెలియజేస్తూ, ప్రధాని నెహ్రూ మాజీ రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్‌కు నిన్న ఒక సందేశం పంపారు.

"శ్రీమతి రాజభన్సీదేవి మరణ వార్త విని నేను చాలా విచారించాను. నాగాధ సంతాపాన్ని, సానుభూతిని అంగీకరించండి" అని శ్రీనెహ్రూ తమసందేశంలో పేర్కొన్నారు.

* * *

కోయంబత్తూరు, సెప్టెంబరు 10—డాక్టర్ రాజేంద్రప్రసాద్ సతీమణి శ్రీమతి రాజభన్సీదేవి కాలధర్మం చెందినందుకు మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్ నాడార్; డాక్టర్ ప్రసాద్‌కు సంతాప సందేశం పంపారు. అందులో ఇలా తెలియజేశారు, "ఈ విషాదకరమైనవార్త విని నేను దిగ్భ్రమచెంది, చాల విచారించాను. మీ ప్రజాసేవలో మిమ్ములను దృఢచిత్తులను చేయడానికి ఆమెయే ఆలంబన మన్న విషయం నాకు తెలుసును. మీకు, మీ కుటుంబ సభ్యులకు తెలుపుతున్న నా గౌరవ పూర్వకమైన సానుతాపాన్ని అంగీకరించవలసిందిగా కోరుతున్నాను.

"భాగ్యశాలిగాంచిన పవిత్ర శ్రీ మూర్తి మరణ వార్త విని నేను చాల విచారించాను" అని కేంద్ర ప్రణాళికా శాఖ ఉపమంత్రి శ్రీ సి. ఆర్. పట్టాభిరామన్ శ్రీమతి రాజభన్సీదేవి మరణానికి తన సానుతాపం వెల్లడిస్తూ డాక్టర్ ప్రసాద్‌కు సందేశం పంపారు.

* * *

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 10—రాజెన్‌బాబు సతీమణి శ్రీమతి రాజభన్సీదేవి పరమపదించినందుకు పంజాబ్ గవర్నరు శ్రీ ఎన్. వి. గాడ్గిల్ పాట్నాలో డాక్టర్ ప్రసాద్‌కు తన సంతాప సందేశం పంపించారు.

పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ పి.సి. సేన్ సెప్టెంబర్ 10 వ తేదీన మాట్లాడుతూ, పోలీసుల సమేతంగా ప్రభుత్వోద్యోగులందరు ప్రజలతో మరింత సన్నిహితంగా మెలగుతూ, వారి ఆదరాభిమానాలను విశేషంగా పొందాలని చెప్పినట్టు కలకత్తా వార్త.

క్రీడాభిరామం:

అమెరికా టెన్నిస్ చాంపియన్ పోటీలు

రాడ్‌లావర్, ఎమర్సన్‌లు ఫైనల్సుకు రాక

పారెస్టు హిల్స్ (న్యూయార్కు), సెప్టెంబర్ 10—ఆస్ట్రేలియా టెన్నిస్ చాంపియన్‌లు రాడ్‌లావర్, రాయ్ ఎమర్సన్‌లు నిన్నఇక్కడ మెక్సికన్, అమెరికన్ ప్రత్యర్థులను ఓడించి అమెరికా టెన్నిస్ చాంపియన్‌షిప్ పోటీలలో ఫైనల్సుకు వచ్చారు.

ఎమర్సన్, అమెరికా చాంపియన్ చుక్ మెకెన్లని 4-6, 6-4, 6-3, 6-2, పాయింట్లతేడాతో ఓడించగా, రాడ్‌లావర్, మెక్సికో చాంపియన్‌ను 6-1, 6-3, 6-4 పాయింట్ల తేడాతో ఓడించారు.

శ్రీల సింగిల్స్ పోటీలో ఆస్ట్రేలియాకు చెందిన మార్గరెట్‌స్మిత్, బ్రజిల్‌కు చెందిన మారియా బ్యూనోను 6-3, 6-3, 6-4 పాయింట్లలో ఓడించింది.

భిలాయి ఉక్కు ఫ్యాక్టరీ విస్తరణ

ఇండోర్‌లో ఉపమంత్రి వివరణ

ఇండోర్, సెప్టెంబర్ 10—తృతీయ, చతుర్థ ప్రణాళికలలో అదనంగా ఉక్కు-ఫ్యాక్టరీలను స్థాపించడానికి బదులుగా ప్రస్తుతం ప్రభుత్వ, ప్రయివేట్ రంగాలలోవున్న ఉక్కుఫ్యాక్టరీలను విస్తృత పరచడం వాంఛనీయమని ప్రభుత్వం భావిస్తున్నదని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమలశాఖ ఉపమంత్రి శ్రీ పి. సి. సీతి నే డిక్కడ చెప్పారు.

అయితే కొత్త ఉక్కు కర్మాగారాలను స్థాపించడానికి అవకాశం వున్న ప్రాంతాలను గురించి ప్రభుత్వం పరిశీలిస్తున్నదని ఆయన తెలియజేశారు.

కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ భిలాయి ఉక్కు కర్మాగారాన్ని విస్తరింపచేయడం తప్ప దేశంలో అర్జంటుగా ఇనుప ఖనిజం ఆధారితమైన కొత్త ఉక్కుఫ్యాక్టరీలను స్థాపించే ఉద్దేశం ప్రభుత్వానికిలేదని ఉపమంత్రి చెప్పారు.

ప్రస్తుతం భిలాయి కర్మాగారం ఏడాదికి 25 లక్షల టన్నుల ఉత్పత్తి చేస్తున్నదని, దానిని కోటి టన్నులకు పెంచడానికి అవకాశం వున్నదని కూడా ఆయన చెల్లడించారు.

ప్రథమ శ్రేణివి - ప్యారీస్ ఎరువులు
అధికోత్పత్తికి, అధిక లాభమునకు
ప్యారీస్ ఎరువులనే వాడండి!

Parry's

రాణిపేట, తాడేపల్లి (గుంటూరు జిల్లా) లలో నున్న మా ఫ్యాక్టరీలలో 60 సంవత్సరాలనుండి సంపాదించిన అనుభవమును ఆధారముగా అన్నిరకముల భూములలో వివిధ పంటలు పండించుటకై మొక్కయొక్క పోషక పదార్థములపై విస్తృత పరిశోధనలు జరిపియున్న మా నిపుణులచే ఈ క్రింది ఎరువులు తయారుచేయబడుచున్నవి.

గుణము నిచ్చుటకు,
గ్యారంటీ కొరకు
మా డైమండ్ ఎరువులు
ఆంధ్రప్రదేశమంతటా నున్న
మా డీలర్లవద్ద లభ్యమగును.

అన్ని రకాల పంటలకు:
సూపర్ ఫాస్ఫేట్ 16 / 18%
బోన్ సూపర్ N. 2% మరియు P. 18% ఎరువుల మిశ్రమము
మరియు
అమోనియం ఫాస్ఫేట్.

భారత దేశంలో మొట్ట మొదటగా సూపర్ ఫాస్ఫేట్ ఎరువును ప్రవేశపెట్టింది మేమే. తత్ఫలితంగా అధికోత్పత్తిని సాధించుటలో భాగస్వాములయ్యాం. కోస్తా ఆంధ్రలో మొదటగా తాడేపల్లిపద్ద సూపర్ ఫాస్ఫేట్ ఫ్యాక్టరీని నిర్మించినదికూడా మేమే.

ఎన్నూరువద్ద మాచే నిర్మింపబడుచున్న నూతన ఎరువుల ఫ్యాక్టరీ అందరు అత్యంత అవసరమని వాంఛించుచున్న అమోనియం ఫాస్ఫేటు కొరకే. త్వరలోనే యీ ఎరువును సప్లయి చేయనున్నాము.

మా ఉద్యోగులు వ్యవసాయంలో తమకున్న అన